# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

జులై - 2017

సంపుటి- 43 సంచిక : 07



## సంపాదక వర్గం

**ఎన్.కుమార్ రాజా**

ప్రధాన సంపాదకులు

**ఐ.వెంకటేశ్వరరావు**

**పి.బాబురెడ్డి**

**టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు**

**సిహెచ్.శ్రీహరి**


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| ఏకీకృతానికి రాజముద్ర | -05 |
| ఎయిడెడ్ విద్యా సంస్థలకు .... | -06 |
| స్ఫూర్తినిచ్చిన డిఇఓ కార్యాలయాల... | -07 |
| ఆశాజనకంగా లేని విద్యారంగం... | -09 |
| అక్షర యోధునికి అక్షరాంజలి | -10 |
| సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ | -11 |
| ఆదర్శ పాఠశాలల సిబ్బంది... | -12 |
| పిల్లలు నేర్చుకుంటారు ... | -13 |
| కొలిక్కివచ్చిన కామన్ సర్వీస్... | -15 |
| జిఎస్టి ఆమోదయోగ్యమేనా? | -17 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -19 |
| ఫ్యాప్టో-జాక్టో నిరసనలు | -21 |
| ఇన్-కం-టాక్స్ ఈ-ఫైలింగ్ | -22 |
| ప్రశ్నోత్తరాలు | -23 |
| డిఇఓ కార్యాలయాల ముట్టడి | -27 |
| ప్రభుత్వఉత్తర్వులు | -42 |



| | | | |
|---|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ | 650-00 |
| సం॥ చందా | : | ₹ | 150-00 |
| విడిప్రతి | : | ₹ | 15-00 |

Union Bank Online

A/c No. 346402010025027

IFSC Code : UBINO534641



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,

గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No.: 0866-2573763

Website: www.aputf.org

E-mail: ikyopadhyaya1975@gmail.com


# ఇచ్చిన హామీలు అమలు చేయరా?

**రా**ష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 3 సం॥లు పూర్తి అయినది. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రభుత్వం తామిచ్చిన మానిఫెస్టోలోని హామీలు అమలు చేయడం కనీస బాధ్యత.

"ప్రాథమిక హక్కుగా విద్యను అమలు చేస్తాం" అని చెప్పారు. కాని ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో వేలాది పాఠశాలలు మూసివేస్తోంది. ప్రాథమిక పాఠశాలల్లో 6వేల పాఠశాలల్ని ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చేసింది. వాటిలో 20మంది విద్యార్థులు లేకుంటే రాబోయే విద్యా సంవత్సరం తప్పనిసరిగా మూసివేస్తాం అని ఆదేశాలిచ్చారు. విలీనం పేరుతో ఏర్పాటుచేసిన పాఠశాలలో కనీస సౌకర్యాలు ఇవ్వక పోవడంతో అవి కూడా నడవడం లేదు.

యు.పి వ్యవస్థ మూసేసి రెండంచెల వ్యవస్థ తేవాలంటున్నారు. 30లోపు విద్యార్థులుంటే విలీనం లేదా ఉన్న స్కూలు అసిస్టెంట్స్, పండిట్ పోస్టులు తొలగించారు. అంటే రాబోయే సంవత్సరంలో అవి మూసివేతకు సిద్ధం చేస్తున్నట్లే.

"అన్ని పాఠశాలల్లో కంప్యూటర్ లాబ్, లాంగ్వేజ్ లాబ్ ఏర్పాటు చేస్తాం." కంప్యూటర్ ఫ్యాకల్టీ లేక ఉన్న కంప్యూటర్స్ చెదలు పట్టాయి. కంప్యూటర్ సబ్జెక్టు బోధనలేదు.

అన్ని విద్యాలయాల్లో తరగతి గదులు, లైట్లు, ఫ్యాన్‌లు, ప్రహరీ, టాయిలెట్స్, మంచినీరు, మౌలిక వసతులు 2 సం॥లలో ఏర్పాటు. ఇప్పటికీ కనీస సౌకర్యాలు లేని, వాచ్‌మెన్ లేని పాఠశాలలు వేల సంఖ్యలో ఉన్నాయి.

"మీడియంతో సంబంధం లేకుండా అన్ని పాఠశాలల్లో 1 నుండి 10 వరకు తెలుగు / ఉర్దూ భాషలు సబ్జెక్టుగా ఉంటాయి" ప్రాథమిక పాఠశాలల్లో మాతృభాషలో విద్య బోధన మా విధానం. ఇంగ్లీషు సబ్జెక్టులుగా నేర్పుతాం.

మున్సిపల్ స్కూల్సులో 1-9వరకు తెలుగు మీడియం రద్దు చేస్తున్నారు. బలవంతంగా ఇంగ్లీషు మీడియంలోకి నెడుతున్నారు. తెలుగు మీడియం చేరుతామనే వారిని తిరస్కరిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వమే తెలుగు భాషకు మంగళం పాడుతోంది.

**1 నుంచి 10 తరగతులు వరకు మధ్యాహ్న భోజన పథకం అమలు, ప్రతిరోజు ఒక కోడిగుడ్డు.**

ఆచరణలో వారంలో 2 గ్రుడ్లు వేయడమే కష్టంగా ఉంది. భోజన నిర్వహణ స్థానికుల నుండి తొలగించి కేంద్రీకృతం చేసి స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలకి అప్ప జెప్పుతున్నారు.

గత విద్యా సంవత్సరంలో 10వేలకోట్లు ఖర్చు చేస్తాం అన్నారు. ఈ విద్యా సంవత్సరం 4.5 కోట్లు ఇన్‌ఫ్రాస్టెక్చర్ కోసం అని ప్రకటించారు. ఈ నిధులు ఎక్కడున్నాయి?

ఇవ్వన్నీ ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలే. ఎందుకు అమలు చేయరు? ఎవరు అడగరనా?

బదిలీల సమస్యలపై అనేక పోరాటాలు చేసి సమస్యలు పరిష్కరించుకున్నాం. దశాబ్దాల నుండి ఎదురు చూస్తున్న ఏకీకృత సర్వీసు రూల్స్ వచ్చాయి. ఆర్థికపరమైన అంశాలపై పోరాటాలు, ప్రాతినిథ్యాలు కొనసాగుతున్నాయి.

కాని కునారిల్లిపోతున్న పాఠశాల వ్యవస్థ గురించి ఏం చేయాలి? ఇది ప్రతి ఒక్కరం ఆలోచించాల్సిన సందర్భం. ప్రాథమిక, ప్రాథమికోన్నత వ్యవస్థ నిర్వీర్యం అయితే ఉన్నత పాఠశాలలు కూడా దెబ్బతింటాయి.

మరోవైపు కార్పొరేట్, ప్రైవేట్ రంగాలు పాఠశాల విద్యలో మండల స్థాయి వరకు వచ్చేశాయి. ఏడాదికి కనీసం 1.5 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోతున్నారు. అయిన ప్రభుత్వ రంగంలో 52శాతం వరకు విద్యార్థులున్నారు. కార్పొరేట్ సంస్థల్లో ఫీజులు చెల్లించలేక తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూతవేసిన కొన్ని చోట్ల ప్రజలు నిలదీస్తున్నారు. గ్రామ బడి బాగుంది అని విశ్వాసం కల్పించిన ప్రతిచోట ప్రజలు అండగా నిలబడి, బడిని నిలబెడుతున్నారు.

ప్రభుత్వ స్కూళ్ళను కాపాడుకోవాలి అనేది మన కర్తవ్యంగా తీసుకోవాలి. ప్రజలకు ఒక నమ్మకం కల్గించాలి. కార్పొరేట్ విద్యావ్యాపారంలోని డొల్లతనం ప్రజలకు చెప్పాలి. ప్రజల సహకారంతో మన పాఠశాల వ్యవస్థను నిలబెట్టుకునేందుకు అంకితం కావాలి.

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేసేలా ప్రజలతో కలిసి ఉద్యమించాలి. పోరాడితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో చూశాం మరి మన బడి, మన వ్యవస్థ మూతపడుతుంటే, చూస్తూ ఊరుకొందామా? నిలబెడదామా ఆలోచించండి.! కదలండి!

సంఘాలు, ఉపాధ్యాయులు, ప్రజలతో కలిసి మన వ్యవస్థను కాపాడుకుందాం.!

# జాతీయం అంతర్జాతీయం

### వస్తు సేవల పన్ను చట్టం రాజ్యాంగ ఉల్లంఘనే!

వస్తుసేవల పన్ను చట్టం అమలు రాజ్యాంగ ఉల్లంఘనేనని ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ అన్నారు. ఈ చట్టంతో అధికార కేంద్రీకరణ జరుగుతోందని, పన్ను విధానం ప్రతి చిన్న మార్పు చేసేందుకు రాష్ట్రాలు ఇక జిఎస్‌టి మండలికి పరుగులెత్తాల్సి వుంటుందని అన్నారు. దీని అమలుపై సర్వత్రా వ్యతిరేకత ఉందని, ఇది ఫెడరల్ వ్యవస్థకు విఘాతమని తెలిపారు.

1950 నాటికి 15 సరుకులపై మాత్రమే పన్నులుండేవి. నేడు 1250 సరుకులపై పన్ను విధిస్తున్నారు. ఈ వస్తుసేవల పన్ను అనేక దేశాలతో పోలిస్తే మన దేశంలో చాలా ఎక్కువగా ఉంది. మలేషియాలో 6%, జపాన్‌లో 8%, కొరియాలో 10% వుండగా మన దేశంలో 28%గా వుంది. జిఎస్‌టితో సామాన్యులపై మరింత భారం పడనుండగా, సంపన్నులకు మాత్రం పన్ను రాయితీలతో, బ్యాంకు అప్పులలో మినహాయింపుల రూపంలో వరం కానుంది. "జిఎస్‌టి సమర్థించే ప్రతి వ్యాఖ్యా ఆర్థిక దోపిడిని సమర్థిస్తుంద"ని పట్నాయక్ విమర్శించారు. కార్పొరేట్ శక్తుల డిమాండ్ మేరకు ప్రభుత్వం ఆదరాబాదరాగా జిఎస్‌టిని తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు.

### ఎక్కడ చూచినా నిరుద్యోగం

దేశం మొత్తం ఎక్కడ చూచినా నిరుద్యోగం తాండవిస్తున్నది. ఏటా లక్షలమంది మన దేశంలో జాబ్ మార్కెట్‌లోకి వస్తున్నారు. వీళ్ళ మరో 10కోట్లమంది 2025 నాటికి జతకానున్నారు. ఈ సంఖ్య ఎంతంటే, ప్రపంచ నిరుద్యోగ జనాభాలో 5వ వంతు. పోనీ ఉద్యోగం వచ్చిన వాళ్ళను చూసినా పరిస్థితి ఏమైనా బాగుందా అంటే అదీలేదు. వీళ్ళలో 85% మంది రూ.10,000/-కంటే తక్కువ నెలసరి జీతంతో కనీస అవసరాల అంచుల్లో జీవిస్తున్నారు. 0.5%మందికి మాత్రమే రూ.50,000/-లు పైన జీతం వస్తున్నది.

ఐఎల్‌ఓ రిపోర్టు ప్రకారం నయాఉదారవాద విధానాలు అమలు చేస్తున్న మన దేశంలాంటి 63 దేశాలలో ఉద్యోగ కల్పనలో వెనుకబాటు కన్పిస్తున్నది. "ఉపాధి రహిత అభివృద్ధి" సర్వత్రా కన్పిస్తున్న బీభత్సకర దృశ్యం. పర్యవసానంగా ఆఫ్రికా, యూరప్ నుండి లాటిన్ అమెరికా వరకు తీవ్ర అశాంతి నెలకొని వుంది. అనేకానేక ప్రతిఘటనలద్వారా, ట్రేడ్ యూనియన్ సమ్మెల ద్వారా, రాజకీయ సంక్షోభాల ద్వారా ఇది వ్యక్తం అవుతున్నది. 1991 తర్వాత మన దేశంలో 17 సమ్మెలు జరిగాయి. 57మంది చేతుల్లో 70% ప్రజల దగ్గర ఉన్నంత సంపద కేంద్రీకరింపబడడంతో ఇటు చేతిలో డబ్బు అటు ఉపాధిలేక ప్రజలు అశాంతిగా, దేశం సంక్షుభితంగా వుంది.

### ట్రంప్‌ను అభిశంసించండి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను అభిశంసించాలని కోరుతూ 46 అమెరికన్ నగరాల్లో వేలాదిమంది ప్రదర్శనలు చేశారు. అబద్ధాలకోరు, దొంగ, కుట్రదారుడు, అధ్వాన్నమైన అధ్యక్షుడు, డౌన్‌డౌన్ ట్రంప్ అని నినాదాలు రాసివున్న పల్లకార్డులు ప్రదర్శించారు. ట్రంప్ ఇమ్మిగ్రేషన్ విధానాల పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఈ నిరసనలకు తోడైంది. అధ్యక్షుడుగా కొనసాగుతూ విదేశాలలో తన వ్యక్తిగత వాణిజ్య సంబంధాలు నెరపడాన్ని ప్రదర్శనకారులు వ్యతిరేకిస్తున్నారు. న్యాయ క్రమాన్ని అడ్డుకో వచ్చన్న అనుమానాలు, విదేశీ విరాళాల నిబంధన లు ఉల్లంఘించడం వంటివి ట్రంప్‌ను అభిశంసించడానికి, దర్యాప్తు జరపడానికి రాజ్యాంగ బద్ధమైన కారణాలుగా సరిపోతాయని ఆందోళన ప్రధాన నిర్వాహసంస్థ ప్రతినిధి తెలిపారు. ట్రంప్ పదేపదే రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతు న్నాడని, అసత్యాలు ప్రచారం చేస్తున్నాడని, దేశాన్ని ఫణంగా పెట్టి తనకు, తన కోటీశ్వరులైన స్నేహితులకు లబ్ది చేకూర్చే విధానాలు అమలు చేస్తు న్నాడని నిరసనకారులు నినాదాలు చేస్తున్నారు. లాస్ ఏంజెల్స్‌లో జరిగిన ప్రదర్శనలో 10వేలమంది పాల్గొన్నారు. ఫ్లోరిడా, అట్లాంటా, ఆస్టిన్, చికాగో, న్యూ ఆర్లియన్ తదితర నగరాల్లో ప్రదర్శనలు, ఆందోళనలు జరిగాయి.



### కోస్టారికాలో ఉపాధ్యాయుల సమ్మె

కోస్టారికాలో హైస్కూలు ఉపాధ్యాయులు జూన్ 27న జాతీయ సమ్మె చేశారు. రాజధానిలోని ప్రధాన విద్యాశాఖ కార్యాలయం ముందు వేలాది మంది ఉపాధ్యాయులు చేరి భారీ నిరసన తెలిపారు. సమ్మె కారణంగా 90% విద్యాసంస్థలు మూతపడ్డాయి. సమ్మెపై మీడియా విస్తృతంగా ప్రచారం చేయడంతో భారీ స్పందన లభించింది. ఉపాధ్యాయుల పనిభారం పెరగడం కీలక సమస్యగా ఈ సమ్మెలో ముందుకు వచ్చింది. మన హైస్కూళ్ళలో కూడా సిసిఇతో పనిభారం పెరిగి టీచ్లు నలిగిపోతున్నారు. వీటికి తోడు వారాంతపు టెస్టులు జరిపి మదింపు చేయడంతో టీచర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వానిస్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశాన్నైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి. అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచన అయి ఉండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచుర నార్హమైన రచనలను సమయాను కూలంగా "ఐక్యఉపాధ్యాయ" లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబరు పంపండి.

**- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**రచనలు పంపవలసిన చిరునామా :**
**చీఫ్ ఎడిటర్, ఐక్యఉపాధ్యాయ,** 27-31-11, గవర్నపేట, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002
మెయిల్ : *ikyopadhyaya1975@gmail.com*

## నాలుగు దశాబ్దాల ఉపాధ్యాయ ఉద్యమ పోరాట విజయం

# ఏకీకృతానికి రాజముద్ర - సర్వీసు రూల్స్‌కు పక్కా పరిష్కారం

ఏకీకృత రూల్స్ సాధనకు నాలుగు దశాబ్దాల ఉపాధ్యాయ ఉద్యమ పోరాటచరిత్ర ఉంది. తొలిసారిగా ఉమ్మడి సర్వీస్‌రూల్స్ ద్వారా ప్రమోషన్లు మే 2000సం॥లో అమలులోకి వచ్చి సెప్టెంబర్ 2003 సం॥ వరకు అమలు జరిగాయి. కోర్టు ఆంటంకాలతో నిలిచిపోయి మళ్లీ ఆర్డినెన్స్ ద్వారా 2005 సం॥లో అమలు జరిగాయి.

ఒకే నియామకం విధానం, ఒకే అర్హతలు, ఒకే శాఖ అధీనంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సమన్యాయం కావాలని, ఒకే సర్వీస్‌రూల్స్ రూపొందించాలని సుదీర్ఘకాలం చేసిన పోరాటాలకు ఫలితం లభించింది. ఒకవైపు ప్రభుత్వంతో పోరాటాలు, మధ్యలో హైకోర్టు, సుప్రీంకోర్టులలో పోరాటాలు చేయాల్సి వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడిగా జరిగిన న్యాయపోరాట ఖర్చులో యుటియఫ్ తనవాటా భరించింది. 2004 మార్చిలో సుప్రీంకోర్టులో ఉపాధ్యాయసంఘాల తరపున యుటియఫ్ స్పెషల్‌లీవ్ పిటిషన్ వేసింది. ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులలో ప్రత్యేకంగా సీనియర్ న్యాయవాదులను పెట్టి లక్షలాది రూపాయల ఖర్చు భరించింది. 2008 మే 13న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను, జూన్ 6న రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభాపాటిల్‌ను పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం కలిసి సర్వీస్‌రూల్స్‌ను ఆమోదించాలని విజ్ఞప్తి చేసింది. పలుమార్లు ఢిల్లీ ప్రాతినిధ్యాలు చేశాము. నూతన ఆంధ్రప్రదేశ్‌లో సర్వీస్‌రూల్స్ కమిటీ తరపున మంచి కృషి చేశాము.



ఐ.వెంకటేశ్వరరావు
UTF రాష్ట్ర అధ్యక్షులు

2007 నుండి సుప్రీంకోర్టులో సుదీర్ఘకాలం వాదోపవాదాలు తదుపరి తెలుగు రాష్ట్రాల ఏకీకృత సర్వీస్ రూల్స్ వివాదంపై 2015 సెప్టెంబర్ 30న సుప్రీంకోర్టు అటు కేంద్ర ప్రభుత్వానికి ఇటు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు ఇచ్చిన ఆదేశాలతో ఆనాడే సమస్య సగం పరిష్కారం లభించింది. ఈ ఆదేశాలనుకనుగుణంగా గత రెండు సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, అధికారులు, కేంద్ర న్యాయశాఖ, హోంశాఖలతో ఏకీకృత సర్వీస్‌రూల్స్ కోసం చేసిన కృషి ఫలితంగా ఎట్టకేలకు ఏకీకృతానికి రాష్ట్రపతి రాజముద్ర పడింది. తెలుగు రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు సంబరపడిన సందర్భమిది. విద్యాశాఖలో పైస్థాయి పోస్టులు అధ్యాపకుల పోస్టులు, భర్తీకి ఆటంకాలు తొలగినాయి. కావున దీనిపై వెంటనే ఉత్తర్వులు విడుదల కావలసి ఉన్నది.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గెజిట్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం సాధారణ పరిపాలనాశాఖ ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు కావలసిన సవరణ ఉత్తర్వులు నెం.81,82 జులై 4న విడుదల చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వులు 1975కు అనుగుణంగా ఇచ్చిన జిఓ ఎంఎస్ నం.674; తేది.20.10.1975కి సవరణగా 81,82 ఉత్తర్వులు ఇచ్చారు. జిఓ 81లో మండల పరిషత్, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న నాన్ గెజిటెడ్ టీచర్లను జిల్లా స్థాయిలో ఏకీకృత కేడర్‌గా నిర్ణయించారు. జిఓ 82లో గెజిటెడ్ హోదా కలిగిన మండల విద్యాశాఖాధికారులు, ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డైట్ కాలేజీల్లోని సీనియర్ లెక్చరర్లు, జూనియర్ లెక్చరర్ల కేడర్లను ఏకీకృత జోనల్ కేడర్‌గా నిర్ణయించారు. ఈ సవరణలతో కూడిన ఉత్తర్వులు నవంబర్ 1998 నుండి అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వుల వలన రాష్ట్ర ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల లోకల్ కేడర్ డిక్లరేషన్ జరిగింది. దీనికి సంబంధించి విద్యాశాఖ నూతన సర్వీస్‌రూల్స్ విడుదల చేయాల్సి ఉన్నది.

అయితే నూతనంగా రూపొందించే సర్వీసు రూల్స్ పాఠశాల ఉపాధ్యాయులకు సమన్యాయం చేకూర్చేదిగా ఉండాలి. పాఠశాల విద్యలో మున్సిపాలిటీ, గిరిజన సంక్షేమ విద్యా సంస్థల సిబ్బందికి డిపార్టుమెంటల్ సర్వీస్ నిబంధనలు ఉన్నాయి. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు లోకల్‌కేడర్ డిక్లరేషన్ జరిగింది. వీరిని ఉమ్మడి సర్వీస్‌రూల్స్ పరిధిలో తీసుకు రావాలని యుటియఫ్ చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నది. సుప్రీంకోర్టు డైరెక్షన్‌లో కేంద్రానికి ఏకీకృత ప్రతిపాదనలు పంపేటప్పుడే గిరిజన సంక్షేమ, మున్సిపల్ ఉపాధ్యాయులను నూతన సర్వీసు రూల్స్ పరిధిలోకి తీసుకొచ్చే విధంగా ప్రతిపాదనలు పంపాలని సర్వీస్ రూల్స్ కమిటీకి, విద్యాశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశాము. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మధ్య పంచాయితీ కనుక ఇది పరిష్కారమైన తదుపరి వీరిని ఏకీకృత సర్వీస్‌రూల్స్ పరిధిలోని తీసుకు వద్దామని ఆనాడు చెప్పారు. ఇప్పుడు రూపొందించే సర్వీస్‌రూల్స్‌లో వీరిని కూడా చేర్చాలని యుటియఫ్ విజ్ఞప్తి చేసింది.

**ప్రస్తుతం విద్యాశాఖలో ఖాళీగా ఉన్న గెజిటెడ్ పోస్టులు వివరాలు:**

ప్రస్తుతం విద్యాశాఖలో డిఇఓ 10(13), డిప్యూటీఇఓ 46(66), డిఇఓ ఐటిడిఏ (పాడేరు, రామచంద్రపురం), 2(2) డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్లు 2(3) గ్రేడ్-1 హెచ్ఎం 8(8), డైట్ సీనియర్ లెక్చరర్లు 83(91), ఎస్‌సిఇఆర్‌టి ప్రొఫెసర్లు 15(20) ఖాళీలు వున్నాయి. (బ్రాకెట్ ఉన్నవి మొత్తం పోస్టులు)

పాఠశాల విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్ కేడర్ నుండి అడిషనల్ డైరెక్టర్ వరకు మరియు డైట్, బిఇడి, ఎస్‌సిఇఆర్‌టి ప్రొఫెసర్ల వరకు ఉమ్మడి సీనియార్టీ ఆధారంగా ఈ గెజిటెడ్ కేడర్లకు ప్రమోషన్లు లభించనున్నాయి.

**జూనియర్ లెక్చరర్ల ప్రమోషన్లు :**


జూనియర్ లెక్చరర్ల పోస్టులలో 40% పోస్టులను పాఠశాల ఉపాధ్యాయుల నుండి ప్రమోషన్ల ద్వారా భర్తీచేసే సదుపాయం జిఓ నం.302 ద్వారా 1993 నుండి అమలులోకి వచ్చింది. ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలులో భాగంగా 2000-2003, 2005 సం॥లలో ఉమ్మడి సీనియార్టీ లిస్టు ఆధారంగా పెద్ద సంఖ్యలో లెక్చరర్ల ప్రమోషన్లు వచ్చాయి.

సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఇంటర్మీడియేట్ విద్యాశాఖలోని పోస్టులను క్రింది కేడర్ సిబ్బందితోనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, ఇతర శాఖల నుండి పదోన్నతుల ద్వారా ఆ పోస్టులను భర్తీ చేయరాదని (సేమ్ యూనిట్ ఆఫ్ అపాయింట్‌మెంట్) కావున పాఠశాల ఉపాధ్యాయులు జూనియర్ లెక్చరర్లుగా ప్రమోషన్ పొందే సౌకర్యాన్ని రద్దు చేస్తూ జిఓ 223; తేది.18.09.2008న ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులిచ్చింది. దీన్ని రద్దు చేయాలని ఆనాడు యుటియఫ్ తరపున పెద్దఎత్తున పోరాటం చేశాం. దరిమిలా ఈ జిఓ అప్పటినుండి అబియన్స్‌లో ఉంది.

ప్రస్తుతం జూనియర్ లెక్చరర్లు 4835 పోస్టులలో 45% టీచర్లకు ప్రమోషన్ల కోటా అమలు చేయాల్సివుంది. సుమారు 3200 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఉమ్మడి సర్వీస్‌రూల్స్ కోసం నియమించిన కమిటీకి ఈ ప్రమోషన్ల కోటా వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశాం. దీనిపై ప్రభుత్వ ఉత్తర్వులు రావాల్సివుంది.

# ఎయిడెడ్ విద్యా సంస్థలకు ఊపిరి పోయాలి

దశాబ్దకాలంగా ఎయిడెడ్ విద్యాసంస్థలలో నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వం, ఎయిడెడ్ మేనేజిమెంట్ల మధ్య జరిగిన ఆధిపత్య పోరుకు బ్రేక్ పడింది. అనుమతి పొందిన ఎయిడెడ్ పోస్టులలో పనిచేస్తున్న అర్హులైన అన్‌ఎయిడెడ్ ఉపాధ్యాయులను ప్రస్తుత ఖాళీలలో అబ్జార్బ్ చేయడానికి, ప్రమోషన్లకు అనుమతిస్తూ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్ జిఓ ఎంఎస్ నం.41; తేది.30.06.2017 జారీ చేయడంతో ఎయిడెడ్ విద్యాసంస్థలకు ఊపిరి పోసినట్లయింది. దీనికోసం ఎయిడెడ్ విద్యాసంస్థలలో నియామకాలు, ప్రమోషన్లు రద్దుచేస్తూ 2004లో రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన మెమో ఉత్తర్వులను ఉపసంహరిస్తూ జిఓ ఎంఎస్ నం.40; తేది.30.06.2017 జారీ చేశారు.



కెఎస్ఎస్ ప్రసాద్
**యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి**

స్వాతంత్ర్యానికి ముందు ప్రభుత్వాలు పాఠశాలలు నెలకొల్పనప్పుడు ప్రైవేట్ విద్యాసంస్థలే తమ స్వంత ఖర్చుతో పాఠశాలలు నెలకొల్పి ప్రజలను భావితరాలను విద్యావంతులను చేసే కార్యక్రమాలు చేపట్టాయి. అందుకు కృతజ్ఞతగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వాటికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ మంజూరు చేస్తూ ప్రభుత్వం వాటిని ప్రోత్సహించింది. దానితో ప్రైవేట్ విద్యాసంస్థలు ఎయిడెడ్ సంస్థలుగా మారి విద్యను మరింత అభివృద్ధి చేశాయి. కాలక్రమేణా ప్రభుత్వం కూడా పాఠశాలలు నెలకొల్పినా ఎయిడెడ్ విద్యా సంస్థలకు ప్రోత్సాహాన్ని కొనసాగిస్తూనే వచ్చింది. 1994లో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆర్థిక సంస్కరణలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవాలనే మిషతో అన్ని ప్రభుత్వశాఖలతోను ఖాళీలు భర్తీ చేయడానికి ముందస్తుగా ఆర్థికశాఖ అనుమతి పొందాలంటూ జిఓ ఎంఎస్ నం.275; తేది.14.12.1995 ద్వారా ఆంక్షలు విధించింది.

పై ఉత్తర్వులు ఎయిడెడ్ విద్యాసంస్థలకు కూడా వర్తిస్తాయంటూ మెమో నం.1491/1999 జారీ చేసింది. జిఓ 275 తమకు వర్తించదని, తమ స్వతంత్రతను దెబ్బతీస్తుందని మేనేజిమెంట్లు హైకోర్టును ఆశ్రయించడంతో "ఇచ్చిన జిఓలో మార్పులు చేయడం లేదా మరొక జిఓ విడుదల చేయడంద్వారానే ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయాలి తప్ప మెమోల ద్వారా వర్తింపజేయజాలరని' తీర్పు నిచ్చింది.

దీనితో ప్రభుత్వం ఎయిడెడ్ విద్యా సంస్థలలో నియామకాలను కట్టడి చేస్తూ జిఓ ఎంఎస్ నం.76; తేది.02.11.1999 విడుదల చేసింది. దీని ప్రకారం కలెక్టర్ ఆధ్వర్యాన "జిల్లాస్థాయి మానవ వనరుల విభాగం" (District Level Man power cell) ఏర్పాటు చేసి ఎయిడెడ్ విద్యా సంస్థలలో సర్‌ప్లస్‌గాయున్న టీచర్లను గుర్తిస్తారు. ఏదైనా పాఠశాలలో ఖాళీ ఏర్పడినప్పుడు సర్‌ప్లస్ టీచర్లతో ఆ ఖాళీలను భర్తీ చేస్తారు. లేకుంటే ఆర్థికశాఖ అనుమతితో పోస్టులు భర్తీకి అనుమతిస్తారు. తరువాత సక్రమంగా జీతభత్యాలు చెల్లించబడాలంటే ఎయిడెడ్ సంస్థలతోసహా అన్ని ప్రభుత్వ విభాగాలకు ఆర్థికశాఖ ముందస్తు అనుమతిని తప్పనిసరిచేస్తూ జీరో బడ్జెట్ ప్రాతిపదికన నియామకాలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. అంతేకాదు జిఓ ఎస్ నం.1; తేది.01.01.1994 రూల్-12 ఆధారంగానే ఎయిడెడ్ విద్యాసంస్థలలో ఖాళీలు భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నియామకాలు చేపట్టాలని, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి అనుగుణంగానే పోస్టుల శాఖను ఉండాలని ప్రభుత్వం ఆంక్షలు విధించింది. దీనిని ఎయిడెడ్ మేనేజిమెంట్ అంగీకరించకపోవడంతో కారుణ్య నియామకాలతో సహా ఎయిడెడ్ విద్యాసంస్థలలో ఎట్టి నియా మకాలు, ప్రమోషన్లు చేపట్టరాదని మెమో నం.12080; తేది.20.10.2004 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బ్యాన్ విధించింది.

దీనితో జిఓ 76కు విరుద్ధంగా ఎయిడెడ్ మేనేజిమెంట్లు, వ్యక్తులు W.P.No.950, 2005 ద్వారా హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వం బ్యాన్ విధించడం సరికాదని, రాజ్యాంగంలో ఆర్టికల్ 14,21-ఏ, 45లకు విరుద్ధమైనదని పాత పద్ధతిలోనే రిక్రూట్ చేసు కునేందుకు మేనేజిమెంట్లను అనుమతించాలని కోర్టు తీర్పునిచ్చింది. అయితే ఈ తీర్పులో కూడా కొన్ని లొసుగులు ఉండడంతో రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వం మరోసారి ఎయిడెడ్ విద్యాసంస్థలలో జోక్యం చేసుకొంది. అంతేకాక హైకోర్టు డివిజనల్ బెంచ్‌కు అప్పీలు చేయగా మేనేజిమెంట్ల స్వేచ్ఛకు భంగం కలిగించవద్దని, తుది తీర్పుకు లోబడి భర్తీ చేసేందుకు మేనేజిమెంట్లకు అనుమతి ఇవ్వాలని హైకోర్టు మరోసారి చెప్పింది. SLP ద్వారా APEX కోర్టునాశ్రయించినా హైకోర్టు తీర్పునే సమర్థించడంతో నియామకాలు, ప్రమోషన్లపై బ్యాన్ ఎత్తివేయాల్సిన పరిస్థితి తప్పనిసరయింది. ఎయిడెడ్ విద్యాసంస్థలు మరల ఉపాధ్యా యులతో కళకళలాడేందుకు మార్గం సుగమమైంది.

**జిఓ ఎంఎస్ నం.41 ముఖ్యాంశాలు :**

1. మంజూరైన పోస్టు ప్రస్తుత ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిమేరకు అవసరమైన పోస్టుగా గుర్తించబడియుండాలి.
2. అర్హతగల అభ్యర్థికి ప్రభుత్వ / పంచాయితీరాజ్‌లలో ఆయా కేటగిరీలకు కావలసిన అర్హతలు ఉండాలి.
3. ఒక కేడరులో మంజూరైన పోస్టులలో ఒకరికంటే ఎక్కువమంది అన్‌ఎయిడెడ్ టీచర్లు పనిచేస్తూ వుంటే వారి సీనియార్టీని పరిగణన లోకి తీసుకోవాలి.
4. పదోన్నతికి క్రింది కేటగిరి ఉంటే ఖాళీ పోస్టులకు 2:1 నిష్పత్తిలో అనగా మొదటి, రెండు పోస్టులు పదోన్నతిద్వారా, 3వ పోస్టును అన్‌ఎయిడెడ్ టీచర్ల అబ్జార్షన్ ద్వారా భర్తీ చేయాలి.
5. ఈ ఉత్తర్వులు 23.09.2002కు ముందు అనుమతిపొందిన అన్ ఎయిడెడ్ పోస్టులలో చేరి 30.06.2017 నాటికి సదరు పోస్టులలో కొనసాగుతున్న వారికే వర్తిస్తాయి.
6. ఈ పోస్టుల భర్తీ కేవలం "ఒకసారి నియామక పద్ధతి"లో జరుగుతుంది. భవిష్యత్‌లో ఇటువంటి భర్తీ చేపట్టడం జరగదు.

ప్రభుత్వ అనాలోచిత చర్యలవల్ల, నియామకాలపై తమకే ఆధిపత్యం ఉండాలనే ఇరువర్గాల తలంపువల్ల ఎయిడెడ్ విద్యాసంస్థలు అన్ని విధాలుగా బలహీనపడ్డాయి. మేనేజిమెంట్లు ఇష్టానుసారంగా నియామకం చేయడం, ప్రమోషన్ల ద్వారా ఖాళీలు భర్తీ చేయడం కూడా దీనికి దోహదపడింది. వీటివల్ల ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఇప్పటికీ జీతాల చెల్లింపు సక్రమంగా లేదు. పిఎఫ్, ఏపిటిఎల్ఐ వంటి సౌకర్యాలు లేవు. హెల్త్‌కార్డులకు నోచుకోలేదు. చెప్పాలంటే ప్రభుత్వం వారిని సవతితల్లి బిడ్డలుగానే చూస్తోంది. పలు సందర్భాలలో కోర్టు ఇచ్చిన తీర్పులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తన తీరు మార్చుకోవాలి. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపాధ్యాయులతో అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలి. పై ఉత్తర్వులను 2002 సెప్టెంబర్ 23 తదుపరి అనుమతిపొందిన అన్‌ఎయిడెడ్ పోస్టులలో పనిచేస్తున్న వారికి కూడా వర్తింపజేయాలి. భవిష్యత్‌లో ఎటువంటి ఆంక్షలు విధించకుండా ఎయిడెడ్ విద్యారంగానికి ఊపిరి పోయాలి.

# స్ఫూర్తినిచ్చిన డిఇఓ కార్యాలయాల ముట్టడి







**పి. బాబురెడ్డి**
**ఫ్యాప్టో చైర్మన్**

బదిలీలు, రేషనలైజేషన్ సమస్యలపై ఏప్రిల్ నుండి అనేక ప్రాతినిధ్యాలు, పోరాటాలు చేశాం. ప్రధానంగా వెబ్‌కౌన్సిలింగ్ రద్దు చేయాలి, ఫెర్ఫామెన్స్ పాయింట్లు తొలగించాలి, రేషనలైజేషన్‌లో పాఠశాలల మూసి వేతను నిలుపుదల చేయాలి అనే సమస్యలపై ఫ్యాప్టోగా ఉద్యమం ప్రారంభించింది. ఏప్రిల్ 7వ తేదీ ఫ్యాప్టోతో పాటు జాక్టో సంఘాలు కలిసి వచ్చాయి. అప్పటి నుండి ఫ్యాప్టో–జాక్టో ఉమ్మడిగా కార్యక్రమాలు చేపట్టాయి. ప్రధాన సమస్యలపై కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది. అనంతరం ఏప్రిల్ 11వ తేదీన ఎస్ఎస్‌సి స్పాట్ వాల్యుయేషన్ బహిష్కరణ చేశాం. అప్పటికి అధికారుల వైఖరిలో ఎలాంటి మార్పు లేనందున మే 3వ తేదీన కమీషనర్ కార్యాలయం ముట్టడికి ఫ్యాప్టో–జాక్టో ఉమ్మడిగా పిలుపునిచ్చాయి.

విద్యాశాఖ అధికారులు ఏప్రిల్ 27వ తేదీన సచివాలయం లో మంత్రి సమక్షంలో చర్చలకు ఆహ్వానించారు. కాని విద్యా శాఖమంత్రి సమావేశంలో పాల్గొనలేదు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్, కమీషనర్ కె.సంధ్యారాణి గార్లతో ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలు చర్చలు జరిపారు. ప్రధానంగా రేషనలైజేషన్‌పై చర్చ జరిగింది. ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చరాదని, యుపి పాఠశాలల మూసివేయరాదని చర్చ జరిగింది. అనంతరం ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. మే 3వ తేదీన డిఎస్‌సి కార్యాలయం ముట్టడి సిద్ధం కావడంతో మే 1వ తేదీన విద్యాశాఖ మంత్రి విశాఖపట్నంలో చర్చలకు ఉపాధ్యాయ సంఘాలను ఆహ్వానించారు. మే 1వ తేదీన విద్యాశాఖమంత్రితో జరిగిన చర్చల్లో వెబ్ కౌన్సిలింగ్ రద్దుకు, ఫెర్ఫామెన్స్ పాయింట్లు బదిలీలకు లింకు లేకుండా చేస్తామనే అంశాలు స్పష్టంగా హామీ ఇచ్చారు. మంత్రి విజ్ఞప్తి మేరకు 3వ తేదీ ముట్టడి తాత్కాలికంగా వాయిదాపడింది.

ఒకవైపు అధికారులు, మంత్రి చర్చలు జరుగుతున్నాయి. హామీలు ఇస్తున్నారు. మరోవైపు సెక్రటేరియేట్ బదిలీ చేయడం ప్రారంభించారు.

ఈ దశలో మే 30,31 తేదీల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, వై.శ్రీనివాసులురెడ్డి, రాము సూర్యారావు, బొడ్డు నాగేశ్వరరావు మరియు కత్తి నరసింహా రెడ్డి నిరవధిక నిరాహారదీక్షలకు కూర్చున్నారు. ఎమ్మెల్సీల దీక్షలకు మద్ధతుగా జిల్లాల్లో దీక్షలు నిర్వహించారు. రాష్ట్రమంతటా చర్చ ప్రారంభం కావడంతో మే 31వ తేదీన బదిలీల జిఓ విడుదలచేసి, ఇకపై గవర్నమెంట్ బదిలీలు జరపబోమని అధికారులు ప్రకటించారు.

బదిలీలు జిఓలు వచ్చినప్పటికీ సంఘాల డిమాండ్స్ ఒక్కటీ పరిష్కారం చేయలేదు.

ఈ దశలో అనివార్యంగా జూన్ 5వ తేదీన డిఎస్ఇ ముట్టడి చేపట్టాము. పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోలీసులతో డిఎస్ఇ కార్యాలయానికి బారికేడ్స్ ఏర్పాటు చేశారు. అయినా ఉపాధ్యాయులు బారికేడ్స్ దాటివెళ్ళే ప్రయత్నం చేయడంతో ఉపాధ్యాయులను, నాయకులను అరెస్టు చేసి విజయవాడ నగర పరిధిలోని 6 పోలీసు స్టేషన్లకు తరలించారు.

ఉపాధ్యాయుల అరెస్టులపై రాష్ట్రమంతటా నిరసనలు తెల్పినా ప్రభుత్వంలో కదలికరాలేదు.

వేసవి సెలవులు ముగుస్తుండగా బదిలీల షెడ్యూలు విడుదల చేశారు. సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా జిఓలు ఇచ్చారు. అందుకు నిరసనగా జూన్ 9వ తేదీన జిల్లా / డివిజన్ కేంద్రాల్లో, ట్రైనింగ్ సెంటర్స్‌లో షెడ్యూలు కాపీలు దగ్ధం చేసి ఉపాధ్యాయులు నిరసనలు తెలిపారు.

మే 1వ తేదీన మంత్రిగారు ఇచ్చిన హామీలు అమలుకాలేదు. అధికారుల మొండి వైఖరికి నిరసనగా జూన్ 10వ తేదీన విశాఖలోని విద్యాశాఖ మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి జరిగింది. అక్కడా పోలీసులు రంగంలోకి దిగి అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ముట్టడిలో పాల్గొన్న ఫ్యాప్టో–జాక్టో నాయకత్వాన్ని, ఉపాధ్యాయుల్ని పెద్ద సంఖ్యలో అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌లో పెట్టారు.

విశాఖలో నాయకుల అరెస్టులకు నిరసనగా రాష్ట్రమంతటా ట్రైనింగ్ సెంటర్స్‌లో కళ్ళకు, నోటికి నల్లగుడ్డలు కట్టుకొని ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనలు వెలువెత్తాయి. అయినా విద్యాశాఖ ముందుకెళ్ళింది.

ఆన్‌లైన్‌లో అప్లికేషన్ పెట్టింది. అప్లికేషన్ ఓపెన్ చేసిన ప్రతి ఒక్కరు ఒక్కో సమస్య ఎదుర్కొన్నారు. కొందరికి వందల పాయింట్లువస్తే కొందరి '0'లు వచ్చాయి. మండలాలకు మండలాలే సిసిఇ, 3Rs, SLAS గ్రేడ్‌లు ఆన్‌లైన్‌లో నమోదు లేవు. ఎస్ఎస్‌సి బోధించిన పండితులలో సెకండరీ గ్రేడ్‌కి పాయింట్లు లేవు. యుపి



పాఠశాలల సెకండరీ గ్రేడ్‌కి పాయింట్లు లేవు. తప్పుల తడకలతో ఉన్న అప్లికేషన్ ఉపాధ్యాయుల్ని తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ఫరఫార్మెన్స్ పాయింట్లలో అసంబద్ధాలు అందరు గుర్తించారు. ఉపాధ్యాయుల ఆందోళన, ఆగ్రహంగా మారింది. జూన్ 21వ తేదీన డిఇఓ కార్యాలయాల ముట్టడికి స్వచ్ఛందంగా వేలాదిమంది కదిలివచ్చారు. మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో కదిలారు. గత 10 సంווలలో ఎన్నడూ లేని విధంగా సుమారు 40వేలమందిపైగా పాల్గొన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వంపై నిరసనలు వెల్లువెత్తాయి. వేలాదిమంది ఉపా ధ్యాయుల్ని చూసి పోలీసులసైతం అరెస్టులకు వెనకాడారు.

కృష్ణా జిల్లా మచిలీపట్నంలో, విజయనగరంలో ఉద్రిక్తతలకు దారితీసింది. స్వల్పంగా లాఠీచార్జీలు జరిగాయి. విజయనగరంలో నాయకత్వంపై కేసులు పెట్టారు. ఉపాధ్యాయుల పోరాటపటిమ, పట్టుదల, ప్రభుత్వాన్ని కదిలించింది. ఉద్యమశక్తిని చూచి ఆలోచనలో పడ్డారు.

జూన్ 23న 'చలో అమరావతి'కి 50వేలమంది వచ్చేందుకు సిద్ధం అయిన వార్తలందుకున్న ప్రభుత్వం 22 రాత్రి చర్చలు జరిపింది. విద్యాశాఖ మంత్రి, కమీషనర్, జాయింట్ సెక్రటరీ సుబ్బారావు సమక్షంలో జరిగిన చర్చల్లో మంత్రి మే 1వ తేదీన ఇచ్చిన హామీలకు పట్టుబట్టాము. ఆ మేరకు వెబ్‌కౌన్సిలింగ్ రద్దుకు అంగీకరించారు. అందురు ఉపాధ్యాయులకు వర్తించే ఫరఫార్మెన్స్ పాయింట్లు 30%కు అంగీకారం కుదిరింది. చర్చల్లో జెఏసి నాయకులు ఛైర్మన్ పి.అశోక్‌బాబు, సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వర రావు, విద్యాసాగర్, ఫ్యాప్టో-జాక్టో నాయకులు పాల్గొన్నారు.

ఒకవైపు చర్చలు జరుపుతూనే జిల్లాలో నాయకులను అరెస్టు చేయమని ఆదేశాలు వెళ్ళాయి. తూర్పుగోదావరి జిల్లాలో 'చలో అమరావతి'కి బయలుదేరుతున్న 70మందివరకు యుటియఫ్ నాయకులు, కార్యకర్తల్ని ఆఫీసు వద్దనే అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. పశ్చిమగోదావరి జిల్లాలో యుటియఫ్ నాయకుల్ని అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌కి తీసుకెళ్ళారు. కడప నుండి బయలుదేరిన వారిని మార్గమధ్యలో కార్లు నుండి దింపేశారు. అరెస్టుచేసిన వారిని చర్చలు సఫలం అయిన తర్వాతనే విడుదల చేయడం జరిగింది.

22వ తేదీన చర్చలు అనంతరం 29వ తేదీన సచివాలయంలో విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు సమక్షంలో తుది చర్చలు జరిగాయి. విద్యాశాఖ కార్యదర్శి, డైరెక్టర్ పాల్గొన్నారు. వెబ్‌కౌన్సిలింగ్ రద్దు, 30% ఫెరఫార్మెన్స్ పాయింట్స్, 2015, 2017లో రేషనలైజేషన్ కాబడిన వారికి పండిట్స్ అప్‌గ్రేడేషన్ ద్వారా రేషనలైజేషన్ కాబడినవారికి జులై 31నాటి ఖాళీలు, పాయింట్స్, షెడ్యూల్ ఏరియాలో హిల్‌టాప్ గ్రామాలు కేటగిరి-4గా మార్పుపై ఉత్తర్వులు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.

గతంలో ఎన్నడూలేని విధంగా బదిలీల కోసం సుదీర్ఘ పోరాటం చేయాల్సి వచ్చింది. ఉపాధ్యాయుల్లో చైతన్యవంతమైన కదలికవచ్చింది.

ప్రభుత్వ వైఖరి, వివిధ రకాల ఉత్తర్వులు పదేపదే మారడం ద్వారా ఉపాధ్యాయుల మధ్య అనైక్యతకు దారితీసింది. కాని జూన్ 21వ తేదీ ముట్టడి ఉపాధ్యాయ ఉద్యమ శక్తిని, ఐక్యతను చాటింది. ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఉద్యమాల ద్వారానే ఏదైనా సాధించుకోగలం అనేది మరోమారు ఋజువు చేశారు. ఉద్యమాలలో పాల్గొన్నవారందరికి ఉద్యమ జేజేలు.

# రేషనలైజేషన్ మరియు బదిలీల రివైజ్డ్ షెడ్యూలు - జులై 2017

## పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.190/Esst.III/2017; తేది.03.07.2017

| | | |
|---|---|---|
| 1. | జిఓ ఎంఎస్ నం.42; తేది.30.06.2017 ప్రకారం రేషనలైజేషన్ | - 03.07.2017 నుండి 08.07.2017 |
| 2. | జిఓ ఎంఎస్ నం.43 ప్రకారం ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్ కేటాయింపు | - 03.07.2017 నుండి 06.07.2017 |
| 3. | ఎంఇఓ / డివైఇఓ లాగిన్‌లో సర్టిఫికెట్స్, ఎన్‌టైటిట్‌మెంట్ పాయింట్స్ పరిశీలన | - 07.07.2017 నుండి 10.07.2017 |
| 4. | డిఇఓ స్థాయి పరిశీలన | - 11.07.2017 నుండి 12.07.2017 |
| 5. | ప్రొవిజనల్ సీనియార్టీ జాబితా ప్రదర్శన | - 13.07.2017 నుండి 14.07.2017 |
| 6. | ఆన్‌లైన్‌లో అభ్యంతరాలు సమర్పణ | - 14.07.2017 నుండి 16.07.2017 |
| 7. | తుది సీనియార్టీ జాబితా ప్రదర్శన | - 17.07.2017 |
| 8. | ఖాళీల ప్రదర్శన | - 14.07.2017 లోపు |
| 9. | ప్రధానోపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ | - 18.07.2017 |
| 10. | స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజెస్) మరియు భాషా పండితుల కౌన్సిలింగ్ | - 19.07.2017 నుండి 20.07.2017 |
| 11. | స్కూల్ అసిస్టెంట్ (నాన్ లాంగ్వేజెస్) మరియు పిఎస్ హెచ్‌ఎం | - 21.07.2017 నుండి 22.07.2017 |
| 12. | సెకండరీగ్రేడ్ మరియు పిఇటిలు | - 22.07.2017 నుండి 26.07.2017 |
| 13. | నూతన పాఠశాలల్లో జాయినింగ్ | - 31.07.2017 |

# ఆశాజనకంగా లేని విద్యారంగ దృశ్యం!

డా॥ కృష్ణకుమార్, ప్రొఫెసర్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఢిల్లీ యూనివర్శిటీ

అనువాదం
కె.కేశవరెడ్డి
ఐక్యఉపాధ్యాయ
పూర్వ సంపాదకులు

'ఉదార' అనే మాటకు సరియైన అర్ధమేమిటని ఒక విద్యార్థి అడిగింది. ఉదారవాదం ఉదార విలువలను పెంచుతుందో లేదో తెలుసుకోవాలనుకుంది. ఉదార విలువలను పెంచుతాయని భావించబడే పై స్థాయి విద్యాసంస్థలు ఆర్థిక సరళీకరణ క్రమం తీసుకొని వచ్చిన సిద్ధాంత పరమైన వాణిజ్యపరమైన ఒత్తిడులను ప్రతిఘటించడంలో ఇబ్బందుల నెదుర్కొనడం ఆమె గమనించింది. ఆర్థిక ఉదారవాదం రాజకీయ ఉదార వాదానికి భిన్నమైనదా? ప్రజలు నయాఉదారవాద విధానాలను ప్రస్తావించి నప్పుడు వారినెలా అర్ధం చేసుకొంటున్నారు? గడచిన మూడు దశాబ్దాలలో ఆవిర్భవించిన రాజకీయ ఆర్థిక విధానాలను ప్రస్తావించకుండా ఆమె అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పడం సాధ్యంకాదు.

1980–90 దశాబ్ద మధ్యకాలంలో ఆర్థిక సరళీకరణ ప్రజల ఆమోదం పొందడం మొదలైనప్పుడు కొద్దిమంది మాత్రమే విద్యతో దానికిగల సంబంధాన్ని గురించి పరిశీలించాలని భావించారు. 1991లో నూతన ఆర్థిక విధానం ప్రకటన వెలువడింది. దానితోపాటు భారత ఆర్థిక విధానం యొక్క సంస్థాపరమైన సర్దుబాటుకి చేపట్టవలసిన చర్యల ప్రకటన వెలువడింది. సర్దుబాటు లక్ష్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత దేశాన్ని విలీనం చేయడం. అప్పుడు కూడా విద్య ప్రత్యేక దృష్టినాకర్షించలేదు. నూతన ఆర్థిక విధానం యొక్క విమర్శకులు కొందరు విద్య ఆరోగ్యం లాంటి రంగాల నుండి ప్రభుత్వం తన ప్రాత, బాధ్యతల నుండి వైదొలగడం వలన కలిగే దుష్ఫలితాలను గురించి ఆందోళన వ్యక్తం చేశారు. 1986లో రూపొందించబడిన జాతీయ విద్యా విధానం కూడా ప్రభుత్వ విద్యా బాధ్యతల దృక్పధానికి కట్టుబడివుంది. 1990 దశాబ్దం ప్రారంభం నాటి సమీక్ష సరళీకరణను గురించి అస్పష్టంగా ప్రతిధ్వనించింది; కాని మౌలిక దృక్పథంలో ఎలాంటి మార్పుని సూచించలేదు. 1992 నాటి కార్యాచరణ పథకంలో కూడా విద్యలో ప్రభుత్వ పాత్ర మారనున్నదని ప్రకటించలేదు. రానున్న దశాబ్దాలలో విద్యలో ప్రభుత్వ పాత్ర విపరీతంగా మారనున్నదని, రాజ్యాంగంలో చెప్పింది పొందికైన పదబలంగా మిగలనున్నదని ఆ దశలో ఎవరూ ఊహించలేదు.

### పాఠశాల విద్య

జరిగిన అంశాల్ని పరిశీలించేందుకు మనం పాఠశాల విద్యకి పైస్థాయి విద్యకి మధ్యగల వ్యత్యాసాన్ని గమనించాలి. ప్రధానమంత్రి పివి నరసింహారావు నూతన విద్యావిధానం యొక్క కీలకమైన అంశం సరళీకరణ గురించి చెప్పినప్పుడు ఆయన సంస్థాపరమైన సర్దుబాటుని గురించి ప్రస్తావించాడు. ఈ కార్యక్రమం క్రింద ప్రపంచబ్యాంకు ప్రాథమిక విద్య కోరిన రక్షణ వలన ప్రతిపాదించింది. అంటే బాలబాలికలనందరికి నమోదు చేసుకొని ప్రాథమిక విద్య విస్తరించేందుకు వీలుగా అదనపు వనరులకు, మార్గదర్శ కత్వాన్ని సమకూర్చడం. తరువాత సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ)గా మారిన ప్రాథమిక విద్యా పథకం (డిపిఇపి) రక్షణ వైఖరికి ప్రతీకగా నిలిచింది. ఇది బిడ్డల విద్య ఆరోగ్యం లాంటి సంక్షేమ రంగాలలో సరళీకరణ ఆధ్వర్యంలో సంస్థాపరమైన సర్దుబాటు తీసుకురానున్న ప్రతికూల ఫలితాలను మరుగుపరిచేందుకు రూపొందించబడింది. బిడ్డల విద్య ప్రభుత్వం యొక్క ప్రధానమైన ప్రాధాన్యంగా కనిపించే ఒక వాతావరణాన్ని సృష్టించడం ద్వారా జిల్లా ప్రాథమిక విద్యా పథకం, సర్వశిక్షా అభియాన్‌లు తమ పాత్ర సమర్ధవంతంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమాల విజయం ప్రభుత్వానికి విద్యాహక్కు చట్టాన్ని పార్లమెంట్‌లో పాస్ చేయించే ధైర్యాన్ని ఇచ్చింది. కేంద్రం సర్వశిక్షా అభియాన్ క్రింద నిధులు అందజేయడం ఆపివేసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాహక్కు చట్టం అమలుకు నిధులు సమకూర్చుకోవడంలో తమ అశక్తత పట్ల ఆందోళన వ్యక్తం చేశాయి.

ఆ ఆందోళన ఎంత వాస్తవమైనదో తరువాత స్పష్టమయింది. ఉత్తర భారతదేశమంతటా జిల్లా ప్రాథమిక విద్యా పథకం, సర్వశిక్షా అభియాన్‌లు ఎవ్వరూ స్వంతం చేసుకొనేందుకు సిద్ధపడని పెద్ద వ్యవస్థని తయారుచేసి వదలిపెట్టాయి. డిపెప్, యస్‌యస్ఏల దురాశాపూరిత లక్ష్యాల సాధనకొరకు పెద్దఎత్తున నియమించబడిన కాంట్రాక్టు ఉపాధ్యాయులు సామాజిక స్థాయి స్థిరత్వం కొరకు ఆందోళన చెందుతున్నాయి. విద్యాహక్కు తరువాత చాలా రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల సంరక్షణ కొరకు పెద్ద ప్రభుత్వేతర సంస్థల ప్రైవేట్ కంపెనీల సేవల్ని అర్థించాయి. అందరికీ తెలిసినట్లు ఈ పాఠశాలలకు హాజరయ్యేవాళ్లు పేదల బిడ్డలు. సరళీకరణ విధానం క్రింద ప్రభుత్వం ఈ బిడ్డల్ని ప్రభుత్వేతర సంస్థల దయాదాక్షిణ్యాలకు వదిలివేసింది. సమాజంలో సంపన్నుల ఒక మేరకు మధ్యతరగతులవారి పిల్లలు ప్రైవేట్ పాఠశాలలో చేరారు.

### పైస్థాయి విద్య

సరళీకరణ సూత్రాలపై రూపొందించబడిన నూతన ఆర్థిక విధానం పైస్థాయి విద్యలో ఎలాంటి రక్షణ వలనూ ప్రతిపాదించలేదు. పైస్థాయి విద్య తన వనరులను తానే సమకూర్చుకోవాలనే నిశ్చితాభిప్రాయంతో ప్రభుత్వం వుంది. విజ్ఞానం నిపుణతల విషయంలో మార్కెటు డిమాండ్లకు స్పందించేదిగా వుండాలి. గడచిన మూడు దశాబ్దాలుగా ఈ ఆలోచనలు దేశంలోని అన్ని ప్రాంతాలలో సుస్థాపితమైన పైస్థాయి విద్యా వ్యవస్థలలో చొచ్చుకుపోయాయి. కేంద్ర, రాష్ట్ర విశ్వ విద్యాలయాలు ఆర్థిక వనరుల కోతలతో కునారిల్లుతున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్ని అధిగమించేందుకు బోధన బోధనేతర సిబ్బందిని తగ్గించడం సరియైన గొప్ప వ్యూహంగా భావించబడింది. కొన్ని విశ్వవిద్యాలయాలలో ఆర్థిక వనరుల్ని సమకూర్చుకొనే వృత్తి విద్యా కోవులు ఆదాయ వనరులుగా పరిగణించబడ్డాయి. మరి కొన్నిటిలో అలాంటి కోర్సుల్ని అధ్యాపక సంఘాలు ప్రతిఘటించాయి. కాని ఈ సంఘాలు విచ్ఛిన్నం చేయబడడం వలన అవి క్రమంగా ప్రతిఘటించే శక్తి కోల్పోయాయి.

కుచించుకుపోతున్న అంటే సంఖ్యరీత్యా తగ్గిపోతున్న సీనియర్ అధ్యాపకులు నిరాశా నిస్పృహలకు గురవుతున్న సులభంగా దాడికి గురి కాదగిన తాత్కాలిక అధ్యాపకులకు ప్రాతినిధ్యం వహించి పోరాడుతున్నారు. విద్యారంగం ముఖ్యంగా బోధనావిభాగం ప్రతిభావంతులైన యువతని ఆకర్షించాలనేది ఒకప్పటి మాట. పెద్ద విద్యార్హతలుగల యువతీయువకులు పెరుగుతున్న నిరుద్యోగ సైన్యాన్ని కుషన్‌లాగా ఇముడ్చుకొనేందుకు పరిశోధనా విద్యార్థుల ఎంపిక జరుగుతున్నది. వారికి నిర్మాణబద్ధమైన అభిప్రాయం లేదు. దోపిడిని నిరసించేందుకు వ్యక్తులుగా వారు బలహీనులు.

ఇదీ ఈనాటి నిరాశాజనకమైన విద్యారంగ దృశ్యం. భారతదేశంలో 'ఉదార' అనే పదానికి అర్థం ధైర్యానికి విస్తృత చైతన్యానికి ప్రాతినిధ్యం వహించే అభిప్రాయం. అలాంటి అభిప్రాయం ఏర్పరచుకొనేందుకు శిక్షణ ఇవ్వడం కాలేజీల యూనివర్శిటీల కర్తవ్యం. ఇది వలసవాదుల కాలంలో తీవ్రమైన నిర్బంధాల మధ్య వృద్ధిచెందింది. నిర్బంధాలు సామాజికమైనవి; సాంస్కృతికమైనవి. కాని ఎన్నికల ప్రజాస్వామ్యం పురోగమించడంతో రాజకీయ నిర్బంధాలకు పట్టుదొరికింది.

యూనివర్శిటీలు విమర్శనాత్మక ఆలోచనల్ని సరఫరా చేయడం రాజకీయ వేత్తలు అవమానకరంగా భావించారు. యువతకు స్వేచ్ఛగా వారి అభిప్రాయాలను వ్యక్తీకరించేందుకు శిక్షణ ఇచ్చే వాటి పాత్ర నిర్వహించడంపై కాలేజీలు, యూనివర్శిటీలు రాజీపడేలా నిర్బంధించ బడ్డాయి. నిర్బంధంతో రాజీపడేలా లొంగదీసుకోవడానికి మూడు దశాబ్దాల కాలం పట్టింది. ఇప్పుడు 'సరళీకరణ ఉదార విలువల్ని పెంచుతుందా?' అని విద్యార్థి అడిగిన ప్రశ్న దగ్గరికి వస్తే జవాబు 'పెంచలేదు'. అంతేగాక అది ఉదారవిలువల పట్ల ఆసక్తికలిగి స్వంత గొంతును వినిపించాలని ఆకాంక్షించే యువతకు శిక్షణ యిచ్చే మన సమాజం యొక్క వ్యవస్థాపరమైన శక్తిని క్షీణింపజేసింది. ☯

# అక్షర యోధునికి అక్షరాంజలి

**ఐ.వెంకటేశ్వరరావు**
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

70యేండ్ల సుదీర్ఘ కవిత్వ జీవితానికి శాశ్వత విరామం ప్రకటించి 86వ యేట హైదరాబాద్‌లో జులై 7న సినారె మరణించారు. ఒక సాహితీ మహావృక్షం నేలకొరిగింది. విశ్వవిద్యాలయలం తెలుగు ఆచార్యునిగా, పరిపాలకుడిగా, ఉపన్యాసకులుగా సినీగేయ రచయితగా, తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షునిగా, కళాశాల ఉపాధ్యాయునిగా, విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షునిగా, ఆంధ్రసారస్వత పరిషత్‌కు రెండున్నర సంవత్సరాల సారధిగా, పార్లమెంట్ సభ్యునిగా అనేక రంగాలలో బహుముఖ ప్రజ్ఞశాలి. కన్నుమూసేదాకా పెన్ను మూయకూడదని అదే కర్తవ్యంగా రచనావ్యాసంగం కొనసాగించారు. పద్మశ్రీ పద్మభూషణ్ సత్కారాలు పొందారు. 'విశ్వంభర'కు జ్ఞానపీఠ సత్కారాన్ని అందు కున్నారు. వేలాది విద్యార్థులను తెలుగు భాషా సాహిత్యం పట్ల ఆసక్తిని కలిగించే బోధకునిగా పనిచేశారు. అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షునిగాను, అధ్యక్ష వర్గంలోనూ దశాబ్దంపైగా 1990 వరకు కొనసాగారు. ప్రజానాట్యమండలి కోసం **'వందేమాతరంగీతం వరస మారుతున్నది' 'కదిలిందీ అరుణసైన్యం - చెదిరిందీ చీకటి రథం'** వంటి గేయ కవిత్వం రాశారు. అభ్యుదయాన్నే కోరుకున్నారు. **'కాగితాలెన్నెన్ని పిితికితే' కవిత ఒలికెను చుక్కలా, అనుభవాలెన్నెన్ని అతికితే ఆత్మ మొలిచెను మొక్కలా"** అన్న సినారె కవితాత్మ ఆయన రచనలన్నింటా పరచుకొని ఉంటుంది. కవిత్వం రాయడంకోసమే తన జీవితం అన్న సినారె మూడున్నర వేలకుపైగా చలనచిత్ర గీతాలలో సినీ సాహిత్యాన్ని పరిపుష్టం చేశారు.



సినారె ఒక ఇంటర్వ్యూలో మార్కెట్‌తత్వం, మతతత్వాన్ని తీవ్రంగా ఖండించారు. మతోన్మాదాన్ని, బాబ్రీ విధ్వంసాన్ని పూర్తిగా ఖండించానని, **'కూల్చకండి నిర్మించండి'** అని వివేకానందుని చెప్పిన మాటని గుర్తు చేసానన్నారు. మార్కెట్‌తత్వం, ప్రపంచీకరణపై **'గ్లోబలైజేషన్ కాదు, దారలైజేషన్'** అన్నారు. **'థింక్ లోకల్ గో గ్లోబల్'** అనేది తన నినాదమన్నారు. సామ్రాజ్యవాదంపట్ల అప్రమత్తంగా ఉండాలని రాజీపడితే స్వాతంత్ర్యానికి ముప్పు అన్నారు.

సామ్యవాద భావాలు, మానవతా దృక్పథం తన కవిత్వానికి రెండు ప్రధాన లక్షణాలుగా స్వీకరించారన్నారు.

సామ్యవాదంపై మొగ్గుచూపుతూ **"ప్రళయానంతర సమయం - మొలకెత్తిన సృష్టివోలె, కొత్తదనం చిగుళ్ళుగా-మొత్తందనం గుబుళ్ళుగా రూపొందిన నవజగత్తూ-లోపొందిన సమతాసంగీతం, విని పరవశులై-ఏతెంచిరి, కర్షకులూ, కార్మికులూ-నిర్వాసితులు, నిర్విణ్ణులు, మానవత నిర్మాతలు - సౌజన్యప్రదాతలు అంటూ 'నా గీతం ప్రత్యణువున - నవభావం ముద్రించెను'** అన్నారు.

ఆయన తన ప్రాపంచిక దృక్పథానికి 'విశ్వంభర' అని పేరు పెట్టుకున్నారు. సోవియెట్ పరిణామాలపై దోపిడీవర్గాల కేరింతలు ఖండిస్తూ ...

**'ఎవడురా అన్నది / కమ్యూనిజం చచ్చిపోయిందని / ఎవడురా కూసింది ఎర్రజెండా నేలకొరిగిందని / తూర్పున సూర్యుడు పొడిచినంత కాలం / మనిషిలో రక్తం ఉన్నంతవరకు / అజేయం విప్లవం / దానినాపటం ఎవడబ్బతరం'** అని గర్జించారు.

సోవియెట్ రష్యాలో పదిరోజులు పర్యటించి యాత్రానుభవాల్ని అక్షరబద్ధం చేశారు.

**'బద్ధకం ఈ దేశానికి బద్ధ శత్రువు**
**అక్కడ అగుపించేది నడకకాదు**
**అభ్యుదయానికి లయలు నేర్పే పరుగు'** అని వ్రాశారు.

గజళ్ళను తెలుగిళ్ళకు పరిచయం చేశారు. ఆయన వ్రాసిన తెలుగుగజళ్ళలో లోతైన తాత్వికత, మానవీయ దృక్పథం, ప్రగతి శీలత దర్శనమిస్తాయి. **'పదంనాదంగా, భావం రాగంగా, అనుభూతి స్వరరీతిగా గుండెతో నేను పలికించినవి గజళ్ళ'లని సినారె తన కవిత్వం గురించి చెప్పుకున్నారు. పరులకోసం పాటుపడిని / నరుని బ్రతుకు దేనికని / పంట పొలానికి నీరందివ్వని / కాలువ పరుగుదేనికని...**

సమాజంవైపు ఉన్నాడు. మనిషివైపే ఉన్నాడు. కవిత్వంతో సుదీర్ఘప్రయాణం చేశారు. లెక్కల్లో చెప్పలేనన్ని కవితలు, కవితా సంపుటాలు, విభిన్న సాహితీప్రక్రియలు వెలువరించారు.

రాజ్యసభ సభ్యులుగా నిండైనపాత్ర పోషించారు. వివిధ అంశాలపై 620 ప్రశ్నలు కురిపించారు. పాఠశాల విద్య మాతృభాష ప్రాధాన్యత గురించి మాట్లాడారు. పార్లమెంట్‌లోను గజల్ గానం చేశారు. ఇదిగో **ఈ నీళ్ళు అంటూకోరాదు. అంటుకొంటే నేరం / అంది కఠోర వర్ణ దుశ్శాసనం / ఆ ఆంక్షను ప్రతిఘటించిన అస్పృశ్యుడు / అభినవ శాసనకర్త'** అయ్యాడని అంబేద్కర్‌ను కీర్తించారు. **"పూలువాడి పోయానని బాధపడను / ఫలాల కోసం ఎదురు చూస్తాను. ముళ్ళపై నడిచి భావిని ఆహ్వానిస్తా'నన్నారు.** ఎంపిలాడ్స్‌ను సాహిత్య, సంస్కృతులకే ఖర్చుచేశారు.

2003 డిసెంబరులో యుటియఫ్ 9వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల్లో 'విద్యాబోధన, భాష, సంస్కృతి' అనే అంశంపై అప్పటి అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పాల్గొని ప్రసంగించారు. ఏ భాషలో మాట్లాడేవారికి ఆ భాషలో బోధించే విధానమే సరియైనదని, నేడు పరభాషా వ్యామోహం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. **'ప్రతి నాగరికుడు తన మాతృభాషలోనే మాట్లాడుతారని'** ఉటంకించారు.

మాతృభాషను విస్మరించిన ఏ దేశం మనలేదని అన్నారు. బాషకు నుడిశ్వాసకు ముడిలాంటిది. మడికట్టుకొని కూర్చుంటే ఏ భాషా బతక లేదన్నాడు.

**'అందరిలా సామాన్యుణ్ణి - చిరంజీవి మానవుణ్ణి'** అని తానే అనట్లు సాహిత్యరంగంలో తరగని, చెరగని ముద్రవేసి వెళ్ళిపోయారు.

# సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ

దీర్ఘకాలంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దుకై జరుగు తున్న పోరాటాలు, ప్రాతినిధ్యాలు నేపథ్యంలో నూతన పెన్షన్ పథకం వర్తించే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ గ్రాట్యుటీ మరియు డెత్ గ్రాట్యుటీ వర్తింపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎంఎస్ నం.107 ఆర్థికశాఖ; తేది.29.06.2017 ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల పట్ల ఆంధ్ర ప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ హర్షం ప్రకటించింది.

ఈ ఉత్తర్వులు మేరకు ది.01.09.2004 మరియు ఆ తర్వాత ఉద్యోగులు చేరిన ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ వెనుకటి తేదీ అనగా ది.01.09.2004 నుండి రిటైర్మెంట్ గ్రాట్యుటీ మరియు డెత్ గ్రాట్యుటీ వర్తిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రివైజ్డ్ పెన్షన్ రూల్సు, 1980 పథకంలో పేర్కొన్న రివైర్మెంట్ గ్రాట్యుటీ మరియు డెత్ గ్రాట్యుటీ నిబంధనలు ప్రస్తుత కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం క్రింద పనిచేస్తున్న ఉద్యోగులకు యధావిధిగా వర్తిస్తాయని ఈ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రివైజ్డ్ పెన్షన్ రూల్సు, 1980 పథకంలో పేర్కొన్న రిటైర్మెంట్ గ్రాట్యుటీ మరియు డెత్ గ్రాట్యుటీ నిబంధనలు గురించి తెలుసుకుందాము.

**రిటైర్మెంట్ గ్రాట్యుటీ రూల్ 46 (i) :**

కనీసం 5 సం॥ సర్వీసు పూర్తి చేసిన రిటైరయ్యిన ఉద్యోగికి - ఎ) 1/4 × అర్ధ సంవత్సరం సర్వీస్ యూనిట్లు × చివరి నెల వేతనం (లేదా), బి) చివరి నెల వేతనం × 16 1/2 (లేదా) సి) రూ.12,00,000 లు. ఈ మూడింటిలో తక్కువగా ఉన్న మొత్తాన్ని రిటైర్మెంట్ గ్రాట్యుటీగా నిర్ణయిస్తారు.

**మరణించినప్పుడు గ్రాట్యుటీ :**

ఎ) ఒక సంవత్సరంలోపు సర్వీస్‌కు : 1/4 × చివరినెల వేతనం × 6 అర్ధ సం॥ సర్వీస్ యూనిట్లు. బి) 5 సం॥లోపు సర్వీస్‌కు : 1/4 × చివరి నెల వేతనం × 18 అర్ధ సంవత్సరం సర్వీస్ యూనిట్లు. సి) 5 సం॥లకు మించి 18 సం॥లోపు 1/4 × చివరి నెల వేతనం × 36 అర్ధ సం॥ సర్వీస్ యూనిట్లు (సబ్ రూల్-3 మరియు సబ్ రూల్ 1(బి)).

**గ్రాట్యుటీ కొరకు కుటుంబం రూల్ 46 (5) :**

ఉద్యోగి గ్రాట్యుటీ తీసుకొనకుండా మరణిస్తే అట్టి గ్రాట్యుటీ పొందుటకు అర్హులైన కుటుంబ సభ్యులు (1) భార్య (2) భర్త (3) కుమారులు (సవతి కుమారులు మరణించిన తరువాత పుట్టిన కుమారులు, చట్టబద్ధంగా దత్తత తీసుకున్న కుమారులతో సహా (4) పైన పేర్కొన్న అన్ని రకాల అవివాహిత కుమార్తెలు (5) వితంతువులైన పైన పేర్కొన్న అన్ని రకాల కుమార్తెలు (6) తండ్రి (7) తల్లి (దత్తత తల్లిదండ్రులతో సహా) (8) 18 సం॥లు వయస్సు నిండని సోదరులు (సవతి సోదరులతో సహా) (9) అవివాహిత మరియు వితంతువులైన అక్కా చెల్లెలు (సవితి అక్కా చెల్లలతో సహా) (10) వివాహిత కుమార్తెలు (11) చనిపోయిన కుమారుల సంతానం.

**గ్రాట్యుటీ కొరకు నామినేషన్ రూల్ 47 :**

ఉద్యోగి తనకు రావల్సిన రిటైర్మెంట్ గ్రాట్యుటీని తన మరణానంతరం ఎవరికి చెల్లించాలో నామినేట్ చేయించుకొనుటకు ఒక నామినేషన్ పత్రం సమర్పించవలసి ఉంటుంది. (ఎ) ఉద్యోగంలో చేరిన వెంటనే నామినేషన్ భర్తీ చేసి కార్యాలయాధిపతికి సమర్పించాలి. ఒకసారి ఇచ్చిన నామినేషన్‌ను మరణించేలోపు ఎప్పుడైనా, ఎన్నిసార్లైన తాజా నామినేషన్ ఇవ్వటం ద్వారా మార్చుకోవచ్చు. (సబ్ రూల్ 5,6,7). (బి) అర్హులైన జీవిత కుటుంబ సభ్యులు జీవించివుండగా బయట వ్యక్తులు లేదా సంస్థలను నామినీలుగా నామినేట్ చేస్తే అట్టి నామినేషన్‌ను చెల్లదు. (సబ్‌రూల్-1) (సి) ఒక్కరిని లేదా అంతకంటే ఎక్కువమందిని నామినేట్ చెయ్యవచ్చు. ఒకరికంటే ఎక్కువమందిని నామినేట్ చేస్తే ఎవర్వెరికి ఎంత వాటా చెల్లించాలో శాతాలలో స్పష్టీకరించాలి. (సబ్‌రూల్-3) (డి) నామినేషన్‌ను లేదా రివైజ్డ్ నామినేషన్‌ను కార్యాలయాధిపతికి అందిన తేదీ నుండి అమలులోకి వస్తుంది (సబ్‌రూల్-8).

**గ్రాట్యుటీ చెల్లింపు రూల్-49 :**

ఎ) ఉద్యోగి మరణించేనాటికి అమలులో వున్న మరియు చెల్లు బాటైన నామినేషన్‌లో పేర్కొనబడినట్లు ఆయా నామినీలకు చెల్లిస్తారు. నామినేషన్ లేకపోతే జీవించి వున్న (1) నుండి (4) వరకు గల కుటుంబ సభ్యులకు సమాన వాటాలలో చెల్లిస్తారు. అట్టి కుటుంబ సభ్యులు లేకపోతే (5) నుండి (11) వరకు గల కుటుంబ సభ్యులలో జీవించువున్న వారికి సమాన వాటాలలో చెల్లిస్తారు (సబ్‌రూల్-1).



ఎన్.కుమార్ రాజా
ఐక్యఉపాధ్యాయ
ప్రధాన సంపాదకులు

(బి) ఉద్యోగి చనిపోయిన తర్వాత మహిళా కుటుంబ సభ్యురాలు వివాహము చేసుకున్నా లేదా సోదరుడు 18 సం॥లు వయస్సు నిండినా గ్రాట్యుటీ వాటా పొందే హక్కు ఉంటుంది. (సబ్‌రూల్-1).

(సి) గ్రాట్యుటీ హక్కుదారుడైన కుటుంబ సభ్యుడు తన హక్కును వేరొక కుటుంబ సభ్యునికి లేదా బయట వ్యక్తికి అనుకూలంగా హక్కు వదులుకోవడాన్ని అనుమతించబడదు. ఈ గ్రాట్యుటీ నిబంధనలను నూతన పెన్షన్ పథకానికి చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల అవగాహన చేసుకోవాలి.

సిపిఎస్ ఉద్యోగులకు రిటైర్మెంట్ గ్రాట్యుటీ మరియు డెత్ గ్రాట్యుటీ వర్తింపు ఉత్తర్వుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1,78,000 మంది ఉద్యోగుల ప్రయోజనం పొందనున్నారు.

సెప్టెంబర్ 2004 నాటి రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ స్కీమ్‌ను అమలులోకి తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం ది.01.01. 2004 నుండే నూతన పెన్షన్ పథకాన్ని అమలు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ పథకంలో చనిపోయిన ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లిస్తున్నది. ఈ సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అమలు చేయాలని పెద్దఎత్తున పోరాటాలు, ప్రాతినిధ్యాలు జరిపిన మీదట ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. నూతన పెన్షన్ పథకంలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఫ్యామిలీ పెన్షన్ కూడా వర్తింప చేయాలని యుటియఫ్ డిమాండ్ చేస్తున్నది. కేరళ ప్రభుత్వం నూతన పెన్షన్ పథకంలోని ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా నూతన పెన్షన్ పథకం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలి.

నూతన పెన్షన్ విధానంలో పనిచేస్తున్న, పనిచేసి మరణించిన ఉద్యోగులకు ఈ గ్రాట్యుటీ ఉత్తర్వులు ఊరటకలిగించే అంశమే అయినప్పటికి దీర్ఘకాలంగా యుటియఫ్ సిపిఎస్ రద్దుకై చేస్తున్న పోరాటం కొనసాగిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా ఆలోచించి రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని కోరుతున్నది.

# ఆదర్శ పాఠశాలల సిబ్బందిపై ఎందుకు వివక్ష?




## ఆదర్శ ఉపాధ్యాయుల సమస్యలపై ఒక విశ్లేషణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2011న సంవత్సరంలో ఆదర్శ పాఠశాలల వ్యవస్థను ప్రారంభించాలనుకున్నా పాఠశాలల నిర్మాణం, స్థల సేకరణలో ఆలస్యం, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది నియామకాల పట్ల ఒక నిర్ణయం తీసుకోకపోవడం వలన అప్పుడు ప్రారంభానికి నోచుకోలేదు. ఎట్టకేలకు 2012లో కేంద్ర ప్రభుత్వం అందించిన మూల నిధితో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్ఎంఎస్ఏ ప్రాజెక్టులో భాగంగా ఈ ఆదర్శ పాఠశాలల నిర్మాణానికి పూనుకున్నాయి.

కేంద్రీయ విద్యాలయాలలో అనుసరిస్తున్న విద్యావిధానాన్ని మాదిరిగానే ఈ ఆదర్శ పాఠశాలలో అవలంభించాలనేది ప్రభుత్వ ఆలోచనకనుగుణంగా ఇందులో భర్తీ చేసే ఉపాధ్యాయ సిబ్బంది నియామకానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించింది. ఆంగ్ల మాధ్యమంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులను కావల్సిన అన్ని అర్హతలు ప్రకారం 2012 మేలో ప్రత్యేక రిక్రూట్‌మెంట్ ద్వారా రాష్ట్రస్థాయిలో ప్రిన్సిపాల్స్, జోనల్‌స్థాయిలో ఉపాధ్యాయులను ప్రత్యేకంగా రెగ్యులర్ ప్రాతిపదికన నియమించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఈ మోడల్ పాఠశాలలను జాతికి అంకితం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 355 పాఠశాలలకుగాను 355 ప్రిన్సిపాల్స్ పోస్టు 4260 పోస్ట్ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు, 2485 ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ల పోస్టులు భర్తీ చేయవలసి ఉన్నా రకరకాల కారణాలతో భర్తీ కాలేదు.



కె.సురేష్
ప్రధానకార్యదర్శి
APMSTF శ్రీకాకుళం

ప్రస్తుతం విభజన తరువాత 163 ఆదర్శపాఠశాలలో 79మంది రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ 2000 మంది టీచర్లు మాత్రమే పనిచేస్తున్నారు. అంటే సగానికి పైగా పోస్టులను భర్తీ చేయలేదు. అది కూడా వివిధ స్థాయిలో జరుగుతుంది అని ప్రభుత్వం ప్రకటించినా రూపుదాల్చ లేదు. వివిధ ప్రభుత్వ యాజమాన్యాల నుండి ఈ పాఠశాలలో డెప్యుటేషన్ వచ్చిన వాళ్ళు కూడా ఈ వ్యవస్థలో ఉద్యోగ భద్రతకు సంబంధించి అపోహలు ఉండటంతో తిరిగి మాతృ సంస్థలకు వెళ్ళిపోయారు.

కేంద్ర ప్రభుత్వం – రాష్ట్ర ప్రభుత్వ నిధులతో, ఆర్థిక శాఖ అనుమతులు, విద్యాశాఖ, ఆర్ఎంఎస్ఏ, వివిధ ప్రభుత్వ కమిటీ, ఉద్యోగ ఎంపిక కమిటీ ఆమోదంతోనే 9వ పిఆర్‌సి వేతన స్కేలుతో నియమింపబడిన ఉపాధ్యాయులకు జీతభత్యాల దగ్గరనుండి సర్వీస్ నిబంధనల వరకు ప్రభుత్వం ఈ ఉపాధ్యాయుల పట్ల ఉదాసీనతను చూపిస్తున్నాయి.

రెగ్యులర్‌గా నియమించిన ఉపాధ్యాయులకు ప్రస్తుతం నెల నెల వేతనాలు అందడం లేదంటే ఇక్కడ వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. 2015లో కేంద్ర ప్రభుత్వం నుండి వేరు చేయబడిన ఈ పథకాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధాన నిర్ణయం ప్రకటించకపోగా, కనీసం వేతనాలు కోసం నిధులుగాని, విద్యాశాఖకు అందించే బడ్జెట్‌లోనిగాని పొందుపరచలేదు. ఉపాధ్యాయులు పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ముందు భిక్షాటన చేసే పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పించిందంటే ఇక్కడ ఏమి జరుగుతుందో చెప్పనక్కరలేదు. అనేక ప్రాతినిధ్యాలు, పోరాటాల తరువాత మాత్రమే ఈ ఆదర్శ పాఠశాలలకు 3 నెలలకు సరిపడా నిధులు మంజూరు చేశారు. అంటే విద్యా సంవత్సరం ప్రారంభం జూన్ నెల నుండి ఈ ఉపాధ్యాయులకు జీతం అందుకొనే వరకు ఈ ప్రభుత్వం పస్తులుంచే పరిస్థితిని తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనకు ఆదర్శ పాఠశాలల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికి, నిర్వహణకు సంబంధించి నిధులపై స్పష్టత ఇచ్చినప్పటికి వీటి నిర్వహణపై నియంత్రుత్వ వైఖరిని ప్రభుత్వం అవలంభిస్తుంది.

ఏ రంగంలో ఉన్న కార్మికుడికి అయినా, ఉద్యోగ, ఉపాధ్యాయుడి కైనా సామాజిక భద్రతలో భాగంగా ఆ సంస్థని నడిపే ప్రభుత్వంగాని యాజమాన్యంగాని పించను పథకం క్రిందకు తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు తీసుకురావలనేది సర్వసాధారణ విషయం. అయితే ఈ ఆదర్శ ఉపాధ్యాయులు నియమింపబడి నాలుగు సంవత్సరాలైనను ఏ పించను పథకంలోనికి ఈ ఉపాధ్యాయులను చేర్చలేదు. ఇది రాజ్యాంగ విరుద్ధం.

కనీసం సంస్థలో పనిచేసే ఉపాధ్యాయులకు ఇచ్చే సెలవులు, ఇంక్రిమెంట్లు, ఆరోగ్యభీమా, నెలవారి వేతనాలపై, సర్వీసు నిబంధనలపై స్పష్టత లేదు. ఒకవేళ ఏదైనా నిర్ణయం అమలు చేయాలన్నా అది ఏ అధికారి చేయాలో స్పష్టత లేకపోవడం వలన ఈ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు వర్ణనాతీతం.

ఈ ఆదర్శ పాఠశాలలో మూల స్తంభాలైన ఉద్యోగులకు బాధ్యతలపై, నిర్వహణపై ప్రభుత్వంగాని, విద్యాశాఖ వారు గాని తగిన సమయంలో నిర్ణయం తీసుకోకపోతే ఈ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తూ, సర్వీసు విషయాల పట్ల సమస్యలు నిత్యం వెంటాడుతూఉంటే దీని ప్రభావం ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ విద్యార్థులపై, బోధనాభ్యసన ప్రక్రియపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

వివిక్ష ఏ స్థాయిలో ఉందంటే ఇక్కడ పనిచేసే ఒప్పంద ఉపాధ్యాయులకు నెలనెలా 1వ తారీఖున వేతనాలు అందుకునే పరిస్థితి ఉంది గాని రెగ్యులర్‌గా నియమింపబడిన ఈ ఆదర్శ పాఠశాలల సిబ్బందికి వేతనాలు ఎన్ని నెలలకు వస్తాయో తెలియని పరిస్థితి. బోధనేతర సిబ్బంది కూడా పెన్షన్ పథకం, ఆరోగ్య కార్డు సౌకర్యం సదరు పొరుగు సేవల ఏజెన్సీ సౌకర్యం కల్పిస్తుంది గాని ఇందులో పనిచేసే ఉపాధ్యాయులకు అటువంటి సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేనట్లు కన్పిస్తుంది.

ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి, ఆంగ్ల మాధ్యమంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చక్కని అవకాశంగా ఉన్న ఆదర్శ పాఠశాలల వ్యవస్థపై, ఆదర్శ పాఠశాలల సిబ్బందిపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం ప్రకటించాలని అందరూ కోరుకుంటున్నారు. ఈ వ్యవస్థ రక్షణకై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తమ పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలి.

# పిల్లలు నేర్చుకొంటారు - మరిచి పోతారు ఎందుకని?





పిల్లలు నేర్చుకొంటారు! మరిచిపోతారు. ఎందుకని? పిల్లలు అక్షరాలు నేర్చుకొంటారు. నాలుగు రోజులు బడికి రాకపోతే మరిచి పోతారు. ప్రశ్నలకు జవాబులు నేర్చుకొంటారు. మరిచిపోతుంటారు. 20 ఎక్కాలు నేర్చుకొంటారు. నాలుగు రోజులు ఆగి అడిగితే చాలా ఎక్కాలు మరిచిపోయి ఉంటారు. ఇలా అయితే ఎలా?

చదువు చెప్పిన టీచర్ చెప్పినట్టా? చెప్పనట్లా? కష్టపడి నేర్చుకొని మరిచిపోయిన పిల్లలకు తెలివి ఉన్నట్లా? పోయినట్లా? మరిచిపోకుండా మందులేమైనా ఉన్నాయా? పాపం టీచర్లు ఏమి చెయ్యాలి? పిల్లలు ఏమి చెయ్యాలి?

అసలెందుకు మర్చిపోతున్నారు? ఈ సంగతి తెలుసు కోవాలంటే ముందుగా నేర్చుకోవడం అంటే ఏమిటో తెలుసుకొందాం.

టీచర్ క్లాసు రూపంలో 'ఈత' అనే పాఠం చెబుతున్నాడు. 'పిల్లలూ ఈ రోజు ఈత ఎలా నేర్చు కోవాలో తెలుసు కొందాం. లోతు తక్కువగా ఉన్న నీళ్లలో దిగాలి. నీళ్లమీద బోర్లా పడుకొని కాళ్లూ చేతులూ ఆడించాలి. తల నీళ్లలో మునగకుండా నీళ్లు తాగకుండా, ముక్కుల్లోకి నీళ్ళు పోకుండా జాగ్రత్తపడాలి. ఇలా చేస్తే నీళ్లలో మునిగి పోకుండా నీళ్లపై తేలుతూ ముందుకు వెళ్తారు. ఇలా కొంతకాలం ప్రాక్టీస్ చేసి ఈత బాగావచ్చిన తర్వాత ఎంత లోతు నీళ్లలోనైనా ఈత ఈదవచ్చు. రేపు పాఠం నేర్చుకొని రండి. పరీక్ష పెడతాను. సరేనా?



సి.వి.కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

పాఠం అయిపోయింది. మరునాడు పిల్లలు పరీక్ష రాశారు. అందరికీ పదికి పది మార్కులు వచ్చాయి. పిల్లలకు ఈత వచ్చినట్లా? టీచర్ ఈత నేర్పినట్లేనా?

పరీక్ష నాళిక చూడకుండానే కెమిస్ట్రీలో మాస్టర్ డిగ్రీ సంపాదిస్తారు. పిడికెడు మట్టి పరిశీలించి చూడకుండానే వ్యవసాయ శాస్త్రంలో పట్టాపుచ్చుకొంటారు. జువాలజీ, బాటనీ వంటి శాస్త్రాల్లో సూక్ష్మదర్శిని ఎలా ఉంటుందో కూడా చూడకుండానే మన పిల్లలు పాసైపోతారు.

కొన్ని విద్యలు నేర్చుకోవాలి. సాధనచేసి వాటిలో నైపుణ్యం సంపాదించాలి. డ్రైవింగ్, టైలరింగ్, వైద్యం, ఇంజనీరింగ్, నేత నేయడం, బుట్టలు అల్లడం వంటివి విద్యలు, ఇవి నేర్చుకొంటే మర్చిపోరు.

పాఠాలు నేర్చుకోరు. అర్థం చేసుకొంటారు. జవాబులు బట్టీ పట్టరు. పాఠం అర్థమయితే జవాబు దానికదే తెలుస్తుంది. అలా జవాబు తెలిస్తే పాఠం అర్థమయినట్లు. అర్థం చేసుకొనేటప్పుడు మనకు అప్పటికే ఉన్న అభిప్రాయాలతో విభేదిస్తాం. ఘర్షణపడతాం. తర్కిస్తాం, ప్రశ్నిస్తాం, చర్చిస్తాం, హేతుబద్ధంగా ఉంటే అంగీకరిస్తాం. మనలో మార్పు జరుగుతుంది. ఇక మరిచిపోము.

ఇలా పుస్తకాల్లో ఉండే విషయం అర్థం చేసుకోవాలన్నా, అర్థం చేసుకొన్న విషయం రాయాలన్నా చదవడం, రాయడం అనే రెండు విద్యలు నేర్చుకొని ఉండాలి. ప్రాథమిక తరగతుల్లో ఈ రెండు విద్యలు నేర్చుకొంటే పై తరగతుల్లో చదువు సులభమవుతుంది. ఈ రెండు విద్యలూ విద్యార్థికి ఆయుధాల్లాంటివి. ఇవి సరిగా నేర్చుకోకపోతే యుద్ధరంగంలో ఆయుధం లేని సైనికుడిలా దిక్కులు చుస్తూ నిలబడి పోవాలి. లేదా యుద్ధరంగం నుండి పారిపోవాలి. కాబట్టి చదువులో అతి ప్రధానమైనది ప్రాథమిక విద్య.

ప్రశ్నలకు జవాబులు బట్టీపట్టి మరిచిపోకుండా గుర్తుంచుకున్న పిల్లలు పరీక్షలు రాసిన తరువాత అయినా మరిచిపోతారు. ఎల్లకాలం అవి గుర్తుండవు. కొందరు పరీక్షలముందు మరిచిపోతారు. కొందరు పరీక్షల తరువాత మరిచిపోతారు. రెండు ఒక్కటే.

గుర్తు పెట్టుకోవలసింది జవాబులున్న వాక్యాలు కాదు, ఆ వాక్యాల లోపల దాగివున్న భావాన్ని. ఆ భావన్ని అర్థం చేసుకొనే శక్తి ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కాని అది బడిలో నిరుపయోగం చేయబడుతుంది. అందుకనే వాక్యాలు పదేపదే చదివి గుర్తుపెట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. మెదడు తాత్కాలికంగా గుర్తు పెట్టుకోడానికి ప్రయత్నిస్తుంది. దానికి ఎలాంటి ప్రాధన్యతా ఉండదు. కాబట్టి మరిచిపోతారు.

నేర్చుకోవడంలో ప్రతి సబ్జెక్టుకు ఒక పద్ధతి ఉంటుంది. మాతృభాష, పరభాషలు, సైన్సు, గణితం దేని ప్రత్యేకతదానిదే. మాతృభాష ఎలాగూ వచ్చుకాబట్టి లిపి నేర్చుకొంటే సరిపోతుంది.

# 15వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి
# ఆహ్వాన సంఘం పిలుపు



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ **15వ రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలు 2017 డిసెంబర్ 9,10,11** తేదీలలో శ్రీకాకుళంలో జరపాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. జులై 2న శ్రీకాకుళంలో రెవెన్యూ సర్వీసు అసోసియేషన్ హాలులో జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన సమావేశమై, ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయడమైనది.

ప్రముఖ కథారచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కాళీపట్నం రామారావు (కారా మాస్టారు)ను ఆహ్వాన సంఘం అధ్యక్షునిగా, ప్రధానకార్యదర్శిగా చౌదరి రవీంద్ర, కోశాధికారిగా పి.అప్పారావు, గౌరవాధ్యక్షులుగా మిరియాల చంద్రయ్య అంబేద్కర్ యూనివర్శిటీ మాజీ వైస్‌చాన్సలర్ (శ్రీకాకుళం), చీఫ్ ప్యాట్రన్‌గా కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎంపి శ్రీకాకుళం, ప్యాట్రన్స్‌గా చౌదరి ధనలక్ష్మి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, కిల్లి కృపారాణి మాజీ కేంద్రమంత్రి, రెడ్డిశాంతి వైసిపి జిల్లా అధ్యక్షులు, గుంట తులసీరావు రిజిస్ట్రార్ అంబేద్కర్ యూనివర్శిటీ, చౌదరి పురుషోత్తమనాయుడు ఎన్‌జిఓ రాష్ట్ర సహాధ్యక్షులు, దుప్పల వెంకట్రావు డైరెక్టర్ శివాని ఇంజనీరింగ్ కాలేజీ, గుడిమూడి శ్రీరామమూర్తి ఛైర్మన్ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీ, వి.స్వామినాయుడు గురజాడ ఎడ్యుకేషన్ సొసైటీ మరియు అధ్యక్షవర్గం, కార్యదర్శివర్గం, ప్రజాసంఘాల నాయకులతో ఆహ్వాన సంఘం కమిటీ ఏర్పాటు చేయడమైనది.

శ్రీకాకుళం జిల్లాలో ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, రాజకీయ ప్రముఖులు, ప్రజా సంఘాలు ఆర్థిక, హార్థిక సహకారం అందించి ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది.

కాని పరభాషలు లిపి నేర్చుకొన్నందువల్ల ఎలాంటి ప్రయోజనం లేదు. మాట్లాడడం అర్థం చేసుకోవడం నేర్చుకోవాలి. ఇది అంత సులభంగాదు. సైన్సు ప్రయోగ పూర్వకంగా ఋజువులు చూస్తూ నేర్చుకోవాలి. గణితం తర్కబద్ధంగా నేర్చుకోవాలి. భూగోళం, సామాజిక శాస్త్రం, ఆర్థ శాస్త్రం వంటివి నేర్చుకొనే పద్ధతులు మరోరకంగా ఉంటాయి.

ఉదాహరణకు భూగోళ శాస్త్రంలో భూమి మీద ఒక ప్రదేశం ఎక్కడుందో (ఉనికి) గుర్తించడం ఎలా? ముందుగా తెలిసి ఉండాల్సిన అంశాలు చాలా ఉంటాయి. అక్షాంశాలు, రేఖాంశాలు, డిగ్రీలు, భూమధ్య గ్రీనిచ్ రేఖలు, ఉత్తర దక్షిణార్ధగోళాలు, పూర్వ పశ్చిమార్ధగోళాలు, దిక్కులు తెలిసుండాలి. వీటన్నటితో పాటు దిక్కులకు తాను నివసిస్తున్న చోటికి గల సంబంధం గురించి అనుభవ పూర్వ జ్ఞానం ఉండాలి. తన ఊళ్లో తాను నివాసముం టున్న ఇల్లు ఎక్కడ ఉందో ఊరికి ఏ దిక్కులో ఉందో, తన ఇంటినుండి ముఖ్య ప్రదేశాలు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలిసి ఉండాలి. దీని ఆధారంగానే భూగోళం మీద ఉన్న ప్రదేశాలను గుర్తుంచుకోవటానికి ఉదాహరణగా తీసుకొంటారు. పోల్చుకుం టారు. ఇది పూర్వజ్ఞానం. దీంతోపాటు ప్రాథమిక తరగతుల్లో, తన క్లాసు రూమ్, పాఠశాల చిత్రాలను, గ్రాఫు మీద గీచి ఏది ఎక్కడుందో గుర్తించే జ్ఞానం సంపాదించి ఉంటే ఉనికి గురించి తెలుసుకోవడం మరింత తేలిక అవుతుంది.

సైన్సులో గాలి గురించిన జ్ఞానం కావాలంటే గాలి ఒక సమ్మేళనం, అందులో నత్రజని, ఆక్సిజన్ వాటి వాయువులుం టాయని నేర్చుకొంటే ఎలాంటి ఉపయోగం లేదు. పాఠశాలల్లో ప్రాక్టికల్‌గా గాలిలో వాయువులు వేరుచేసి వాటి లక్షణాలను ప్రత్యక్షంగా కళ్లతో చూడడం మాత్రమేగాకుండా, ఆ ప్రయోగాలన్నీ తన చేతితో తానే చేసి చూసి నేర్చుకోవాలి. ఆ పాఠాలు రాసినవారి ఉద్దేశ్యం కూడా ఇదే. ఇలా తెలుసుకోకుండా వాక్యాలు నేర్చు కోవడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదు. మరిచిపోవడం చాలా సాధారణ విషయం.

ఇలా ప్రయోగ పూర్వకంగా అర్థం చేసుకొని నేర్చుకోవాలంటే ఎంతో సమయం కావాలి. ఎంతో ఓర్పుకావాలి. చాలా తక్కువగా సిలబస్ ఉండాలి. బోధనా పరికరాలకు, ప్రయోగాలు చెయ్యడానికి డబ్బు ఖర్చు అవుతుంది. ఇదంతా ఎలా సాధ్యమవుతుంది? నిజమే. సాధ్యంగాదు. కాని దీంతో పిల్లలకేమీ సంబంధం లేదు. ఇదంతా టీచర్లకు, పాఠశాలల యాజమాన్యాలకు, సిలబస్ రూపకర్తలకు, ప్రభుత్వానికి సంబంధించిన విషయం. కాని ఒక విషయం శాస్త్రీయంగా ఎలా నేర్పాలో అలా నేర్పకుండా పిల్లలు నేర్చుకోవడం లేదని ఎలా నిందలువేస్తాం?

ప్రభుత్వం, పౌర సమాజం తాను చేయాల్సిన పని తాను చేయకుండా పిల్లలపైన, టీచర్లపైన నిందలు వేసి తప్పించుకోవడం న్యాయంగాదు.

మన పిల్లలు కష్టపడుతున్నారు. అర్థంలేని చదువులు వాళ్ల బుర్రల్లోకి ఎక్కించి పిల్లలను కష్టపెడుతున్నది కన్నీరు పెట్టిస్తున్నది పెద్దవాళ్లు. శాస్త్రీయ బోధన పద్ధతిగురించి అవగాహన లేని అధికారులు, రాజకీయ నాయకులు, మేధావులు దీనికి బాధ్యత వహించాలి.

ఈ భూమ్మీద చదువుల పేరుతో పిల్లలపై జరుగుతున్న దుర్మార్గం మరొకటి లేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఇంత హింసను భరిస్తున్న పిల్లలు ఎలాంటి పౌరులుగా తయారవుతారో చూస్తూనే ఉన్నాం.

# కొలిక్కి వచ్చిన కామన్ సర్వీస్ రూల్స్

పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల దశాబ్దాల కల జూన్ 22వ తేదీన రాష్ట్రపతి ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కి సంబంధించిన దస్త్రంపై సంతకం చేయడంతో సాకారమైంది. యుటియఫ్ స్వతంత్ర కార్యాచరణ, ఐక్య కార్యాచరణ, ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి (యుఎస్‌పిఎస్) పేరుతో చేసిన న్యాయ పోరాటాల వల్లే ఇది సాధ్యమైంది. జూన్ 23వ తేదీన కేంద్ర హోంశాఖ గెజిట్ జిఎస్ఆర్ నం.637, 638, 639 (ఇ) విడుదల చేయడంతో ఇక రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ (జిఏడి) తదనుగుణమైన ఉత్తర్వులీయడం, పాఠశాల విద్యాశాఖ సర్వీస్‌రూల్స్ తయారుచేసి ఉత్తర్వులీయడం మిగిలాయి. రెండు రాష్ట్రాలలోని తెలుగు ప్రాంతాలు తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన తరువాత ఏర్పడిన సమస్య (ప్రాంతీయ అస్థిత్వ ఉద్యమాలు) రాష్ట్ర విభజన అనంతరం పరిష్కారం కావడం యాధృచ్ఛికమే, అయినా ఈ ఏకీకృత సర్వీస్‌రూల్స్ చరిత్ర తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

రాజ్యాంగ నిబంధన 16 ప్రకారం కొన్ని ప్రాంతాల ప్రత్యేక సమస్యల దృష్ట్యా పార్లమెంట్ కొన్ని ఉద్యోగాల్ని ప్రాంతీయులకు మాత్రమే పరిమితం చేసి, ఇతర ప్రాంతాల వారు ఆ ఉద్యోగాలకు అనర్హులని చట్టరీత్యా ప్రకటించ వచ్చును. ఈ అధికారాన్ని వినియోగించుకుని 1957లో భారత పార్లమెంట్ ప్రభుత్వోద్యోగాల నివాసార్హతల చట్టం (పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ యాక్ట్) రూపొందించింది. దీనిని ఆధారం చేసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ చట్టాన్ని ముల్కీ నిబంధనల పేరుతో తెలంగాణా జిల్లాల్లో అమలు చేసింది. కొంతమంది ఆంధ్రప్రాంత ఉద్యోగులు ముల్కీ నియమాలను సవాలు చేస్తూ హైకోర్టులో కేసు దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత ముల్కీ నియమాలు చెల్లవని తేది.28.03.1969న అయిదుగురు న్యాయమూర్తు లతో కూడిన న్యాయపీఠం 4-1 మెజార్టీతో తీర్పునివ్వడంతో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం మొదలైంది. ముల్కీ నిబంధనలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పివి నరసింహారావు వేసిన కేసుపై 03.10.1972న ముల్కీ నియమాలకు కాలం చెల్లలేదని అవి అమలులో ఉంటాయని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో పరిస్థితులు జై ఆంధ్ర ఉద్యమానికి దారితీశాయి. ఈ పరిణామాలతో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఇరుప్రాంత నాయకులను ఢిల్లీలో సమావేశపరచి షట్సూత్ర పథకం (సిక్స్ పాయింట్ ఫార్ములా) రూపొందించి 21.09.1973న ప్రకటించడం జరిగింది.



**టి.కామేశ్వరరావు**
**ప్రధానకార్యదర్శి**
**UTF తూ॥గో॥ జిల్లా**

ఈ ఆరు సూత్రాల పథకాన్ని చట్టబద్ధం చేస్తూ 1973 డిసెంబర్ 18న 32వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం ఆమోదించింది. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను 6 జోన్లుగా 70% స్థానికులతో, మిగిలిన 30% ఓపెన్ కాంపిటీషన్ ద్వారా, జోనల్ గెజిటెడ్ అయితే 60% స్థానికులతో, మిగిలిన 40% ఓపెన్ కాంపిటీషన్ ద్వారా భర్తీ చేయాలి. సచివాలయం, రాష్ట్రస్థాయి హెచ్ఓడిలు, గ్రూప్-1 ఉద్యోగాలలో స్థానిక రిజర్వేషన్లు నుండి మినహాంచారు. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియలన్నింటికీ రాజ్యాంగ బద్ధత కల్పించి ఆర్టికల్ 371-డిని 01.07.1974న ప్రత్యేకంగా రాష్ట్రానికి ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించి ఉద్యోగాలు, విద్యావకాశాలు, ఇతర సర్వీసు అవసరాలు జిఎస్ఆర్ 524(ఇ)ద్వారా 18.10.1975న భారత రాష్ట్రపతి ఆమోదం మేరకు కేంద్ర హోంశాఖ గెజిట్ ద్వారా ఉత్తర్వులను విడుదల చేసింది. దీనినే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్ (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్ మరియు రెగ్యులరైజేషన్ ఆఫ్ డైరెక్టర్ రిక్రూట్‌మెంట్) అంటారు.

దీనిననుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలనా శాఖ 674 ఉత్తర్వులను 14.05.1976న ఇచ్చింది. తదుపరి జిఓ ఎంఎస్ నం.529; తేది.14.05.1976ద్వారా విద్యాశాఖలోని వివిధ పోస్టులను లోకల్ క్యాడర్‌గా ఆర్గనైజ్ చేస్తూ భారత రాష్ట్రపతి ఆదేశాల మేరకు ఉత్తర్వులిచ్చింది. లోకల్ క్యాడర్ అనగా వివిధ ఉద్యోగాల యొక్క భౌగోళిక పరిధి అనగా ఉద్యోగాలను (1) రాష్ట్రస్థాయి (2) జోనల్ స్థాయి (3) జిల్లా స్థాయి పోస్టులుగా విభజించారు. నిబంధన 6(1) ప్రకారం ఎల్‌డిసి లేదా దానికి సమానము లేక తక్కువ స్కేలు ఉన్న ఉద్యోగాలు జిల్లా కేడర్ గాను, 6(2) ప్రకారం మిగిలిన నాన్ గెజిటెడ్ ఉద్యోగాలు జోనల్ క్యాడర్‌గాను పరిగణించబడ్డాయి. అయితే ఈ నిబంధనలు ప్రభుత్వ ఉద్యోగులకే గాని స్థానిక సంస్థలకు, అటానమస్ బాడీలకు వర్తించవు. అందుచేతనే ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలలో పోస్టులు జోనల్ పోస్టులుగా ఉన్నాయి. దీని ప్రకారం పంచాయితీరాజ్ సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయ పోస్టులను రాష్ట్రపతి ఉత్తర్వులలో లోకల్ క్యాడర్‌గా ఆర్గనైజ్ చేయలేదు. అసలు వీరి ఊసే ఆ ఉత్తర్వులలో లేదు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల కోరిక మేరకు పంచాయితీరాజ్ సంస్థలలో పనిచేయు సిబ్బందిని (18 కేటగిరీ వారిని) ప్రభుత్వ ఉద్యో గులుగా (సివిల్ ఉద్యోగులు) గుర్తిస్తూ జిఓ ఎంఎస్ నం.168; తేది.20.03. 1981 ద్వారా రాష్ట్రీయీకరణ (ప్రొవిన్షియలైజేషన్) చేశారు. సివిల్ పోస్టులను పొందడానికి ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా వీరికి హక్కు ఉన్నదని ఆర్డినెన్స్ 20, యాక్ట్ 34 ఆఫ్ 1982ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేయడం జరిగింది. అయితే ఈ ప్రొవిన్షియలైజేషన్ నందు పంచాయితీరాజ్ పాఠశాలల యాజమాన్యమును అలానే ఉంచి ఉపాధ్యాయ పోస్టుల సర్వీసులను మాత్రమే ప్రొవిన్షియలైజేషన్ చేశారు. దీనితో ఉపాధ్యాయ పోస్టులు విద్యాశాఖకు బదిలీ అయినట్లు భావించవలసియున్నది. దీనితో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ సబార్డినేట్ సర్వీసు రూల్స్, సివిల్ కాండక్ట్ రూల్స్ పంచాయితీరాజ్ ఉపాధ్యాయులకు వర్తించునని ప్రభుత్వ ఉత్తర్వులు 155,156లను తేది. 01.03.1983న ఇచ్చారు.

నియామక నిబంధనలు, అర్హతలు, వయస్సు, సీనియార్టీ, పదోన్నతులు, రెగ్యులరైజేషన్, ప్రొబేషన్ డిక్లరేషన్ తదితర అంశాలకు సంబంధించినవే సర్వీస్‌రూల్స్. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఏపి స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్-1996 (జిఓ ఎంఎస్ నం.436 జిఏడి; తేది.15.10.1996) వర్తిస్తాయి. వీటితోపాటుగా ప్రతి డిపార్టుమెంట్ వారికి ప్రత్యేకమైన సర్వీస్‌రూల్స్ ఉంటాయి. పాఠశాల విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలలు, మండల / జిల్లా పరిషత్ పాఠశాలలు, మున్సిపల్ పాఠశాలలు, రెసిడెన్షియల్ (సోషల్ వెల్ఫేర్, ఐటిడిఏ మొ॥), ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలలు మొ॥ ఉన్నాయి. ప్రభుత్వ, పంచాయితీరాజ్ పాఠశాలలలో పనిచేసే ఉపా

ధ్యాయులకు సంబంధించిన సర్వీస్‌రూల్స్ ఎవరికి వారికి వేరుగా ఉండేవి. ముఖ్యముగా ప్రభుత్వ పాఠశాలలు డిఇఓ ఆధ్వర్యంలోను, పంచాయితీరాజ్ పాఠశాలలు, జిల్లా ప్రజాపరిషత్ సిఇఓ ఆధ్వర్యంలోను నడిచేవి. ప్రభుత్వ ఉత్తర్వులు 78 పార్ట్-1గా ప్రభుత్వ ఉపాధ్యాయులకు, 278 పార్ట్-2గా పంచాయితీరాజ్ ఉపాధ్యాయులకు విడివిడిగా సర్వీస్‌రూల్స్ వర్తించేవి.

ఉపాధ్యాయ ఉద్యమం పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల సర్వీస్ ప్రొవిన్షిలైజ్ కాబడినందున, సివిల్ ఉద్యోగులుగా గుర్తించినందున మరియు సివిల్ పోస్టులు పొందడానికి హక్కు ఉన్నదని నినందించడంతో ఉమ్మడి సర్వీస్‌రూల్స్ ప్రస్తావన వచ్చింది. విద్యాశాఖలో కూడా కొత్త క్యాడరు పోస్టులు వచ్చిన తరుణంలో సమగ్రమైన సర్వీస్‌రూల్స్ మరల రూపొందించుటకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1986 డిసెంబర్‌లో ఏకసభ్య కమీషన్ (ఓఎంసి) సి.సుందరేశన్ నేతృత్వంలో నియమించింది. 1990లో ప్రభుత్వానికి ఓఎంసి సమర్పించిన నివేదిక ప్రకారం ప్రథమస్థాయి అకమడిక్ గెజిటెడ్ పోస్టులను ఉపాధ్యాయులకు, అడ్మినిస్ట్రేటివ్ పోస్టులను ఉపాధ్యాయేతరులకు కేటాయించాలని, ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్‌రూల్స్ ఉండాలని సిఫార్సు చేయడం జరిగింది.

ఓఎంసి సిఫార్సుల మేరకు విడివిడిగా వర్తించే సర్వీస్‌రూల్స్‌ను రద్దు చేసి ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయులకు వర్తించే విధంగా జిఓ నం.40; తేది.07.02.1992 ద్వారా ఉమ్మడి సర్వీస్ రూల్స్ ఇవ్వబడినాయి. అయితే ఈ ఉత్తర్వులలో అనేక అస్పష్టతలు, అసంబద్ధాలు ఉన్నాయి. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పోస్టులను రెంటినీ ఒకే ఉత్తర్వుల్లో ఉంచడం ఒక అసంబద్ధత. అయితే ప్రభుత్వ ఉపాధ్యాయులకు డిఇఓ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయులకు సిఇఓ నియామకాధికారులుగా ఉంచడం మరొక అసంబద్ధత. ఈ ఉత్తర్వు కోర్టుపాలైంది. లోపాలను సరిచేసి సమగ్రమైన రూల్స్‌ను ప్రభుత్వం విడుదల చేయనుందని ప్రభుత్వన్యాయవాది ట్రిబ్యునల్‌కి తెలుపగా ట్రిబ్యునల్ ఆమోదించింది.

17 సంఘాలతో కూడిన ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి సుదీర్ఘ ఉద్యమం నేపథ్యంలో ప్రభుత్వం 02.11.1998న సమగ్రమైన సర్వీస్ రూల్స్ విడుదల చేయడానికి ఒప్పందం చేసుకుంది. పాఠశాల విద్యలో ఉన్న గెజిటెడ్ పోస్టులకు జిఓ ఎంఎస్ నం.505; తేది.16.11.1998, నాన్ గెజిటెడ్ పోస్టులకు జిఓ ఎంఎస్ నం.538, తేది.20.11.1998 ద్వారా ఉమ్మడి సర్వీస్ రూల్స్ విడుదల చేయబడ్డాయి. వీటి అమలుపై ట్రిబ్యునల్ స్టే ఇవ్వకపోవడం జరిగింది. హైకోర్టు స్టే ఇచ్చి విచారాణాధికారాన్ని ట్రిబ్యునల్‌కే వదలివేసింది. ఈ సర్వీస్‌రూల్స్‌పై గౌరవ ట్రిబ్యునల్ ప్రధానో పాధ్యాయులకు 1996 నుండి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇవ్వడం మినహా ఉత్తర్వులు సమగ్రంగా, సక్రమంగా ఉన్నాయని తెలిపింది. ఈ సర్వీస్ రూల్స్ ననుసరించి 2003 సంవత్సరం వరకు నియామకాలు, బదిలీలు, పదోన్నతులు జరిగాయి. పంచాయితీరాజ్ ఉపాధ్యాయులు ఉప విద్యాశాఖాధికారి పోస్టు వరకు పదోన్నతి పొందగలిగారు. అయితే 18.09.2003వ తేదీన పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులు లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్ కాబడనందున వీరిని లోకల్ క్యాడర్ ఆర్గనైజ్ అయిన ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిపి రూల్స్ తయారు చేయడం సరైనది కాదని హైకోర్టు ఈ ఉత్తర్వులను 505ను పాక్షికంగాను, 538 పూర్తిగా కొట్టివేస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఉపాధ్యాయ సంఘాలన్నీ కలిసి న్యాయ పోరాట నిధితో స్ట్రగుల్ కమిటీని ఏర్పాటు చేసి సుప్రీంకోర్టుకు న్యాయపోరాటానికి వెళ్ళాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. సుప్రీంకోర్టు స్టే ఇవ్వకపోయినా, హైకోర్టు తీర్పును అమలు చేయనందున కోర్టు ధిక్కార విచారణను చేపట్టలేదు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీరాజ్ ఉపాధ్యాయ పోస్టులను లోకల్ క్యాడర్ ఆర్గనైజ్ చేసే దస్త్రం కేంద్రానికి పంపింది. అనేక కొర్రీలతో హెూంశాఖ, న్యాయశాఖల మధ్య ఫైల్ తిరిగింది. పరిష్కారం కాలేదు. దీనితో రాష్ట్ర ప్రభుత్వం 10.06.2005న ఆర్డినెన్స్ 12/2005 జారీచేసి 95,96 ఉత్తర్వులను 25.07.2005న ద్వారా ఏకీకృత సర్వీస్ రూల్స్ విడుదల చేసింది. ఎప్పటిలాగే ఈ ఆర్డినెన్స్ కూడా న్యాయస్థానాలలో సవాల్ చేయబడింది. దీనిపై హైకోర్టు 2007లో ఈ చట్టం ద్వారా తీసుకు వచ్చిన ఉత్తర్వులు చెల్లవని తీర్పునిచ్చింది.

2007 నుండి 2015వరకు సుప్రీంకోర్టులో సుదీర్ఘకాలం వాదోపవాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉమ్మడి సర్వీస్ రూల్స్ ప్రకారం నియామకాలకు అనుమతినివ్వమని కోరింది. తుది తీర్పుకు లోబడి యాజమాన్యాల వారీగా పాత నిబంధనలనుసరించి నియామకాలు చేపట్టమని సుప్రీంకోర్టు సూచించడంతో ప్రభుత్వ ఉపాధ్యాయులకు 9,11; పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులకు 10,12 ద్వారా అడ్‌హాక్ సర్వీస్‌రూల్స్‌ను 27.01. 2009న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఏకీకృత సర్వీస్‌రూల్స్ కమిటీ సూచనల మేరకు బైట్రాన్స్ ఫర్ పద్ధతిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల నుండి మండల విద్యాశాఖాధికారుల పోస్టుల భర్తీ 2017 ఫిబ్రవరి / ఏప్రిల్ నెలల్లో జరిగింది. 2015 సెప్టెంబర్ 30వ తేదీన సుప్రీంకోర్టు ధర్మాసనం కేసును డిస్మిస్ చేస్తూ సమస్యను పరిష్కరించి పదోన్నతులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, నిర్ణీత కాలపరిమితికి లోబడి లోకల్ క్యాడర్ ఆర్గనైజ్ చేయాలని కేంద్రప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తీర్పునివ్వడం చారిత్రకం. దీనితో అనివార్యంగా కేంద్రం ఇరు తెలుగు రాష్ట్రాల విద్యామంత్రులతోను, అధికారులతోను పలు దఫాలు సమావేశాలు నిర్వహించవలసి వచ్చింది. న్యాయస్థానాలలో ఇబ్బందులు లేకుండా ఉండటానికి 1998 నుండి అమలు జరిపేలా దస్త్రం తయారు చేయాలన్న తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ వాదనతో ఏకీభవించి ఆ రకముగా ఫైల్ సర్క్యులేషన్ చేశారు. సుమారు 20నెలల అనంతరం జూన్ 22వ తేదీన రాష్ట్రపతి ఆమోదముద్ర పడడంతో సమస్యకు తెరపడింది.

అధికారుల అవగాహనలేమి, పాలకుల చిత్తశుద్ధి లేకపోవడమే ఈ సమస్య తాత్సారానికి కారణం. ప్రెసెడెన్షియల్ ఆర్డర్‌కు దీనితో కలిపి ఇప్పటికి 18సార్లు సవరణలు జరిగాయి. గ్రేటర్ హైదరాబాద్ విషయంలో కేవలం రోజుల వ్యవధిలో ప్రెసెడెన్షియల్ ఆర్డర్ సవరణ తీసుకువచ్చిన పాలకులు దీనిపై దృష్టి పెట్టలేదు. కొంతకాలం 73,74 రాజ్యాంగ సవరణలు పేరుతో కాలయాపన చేశారు. కాని వాటిలో 11వ షెడ్యూల్‌లో ఉన్న 29 అంశాలలో వేటిపైనా నేటికీ స్థానిక సంస్థలకు అధికారాలనివ్వలేదు. ఇప్పటికైనా సర్వోచిత న్యాయస్థానం తీర్పువల్లే కదిలారనేది నిర్వివాదంశం. ఇదంతా తమ తమ ఖాతాలలో వేసుకుందామని చేస్తున్నవారి హంగామా చూస్తుంటే విజ్ఞత కలిగిన ఉపాధ్యాయులకు ఏవగింపు కలుగుతోంది. ఇది ఒక పోరాట విజయం, ఐక్యఉద్యమ ఫలితం, అందరికీ సమాన అవకాశాలు అన్న రాజ్యాంగ స్ఫూర్తి ఈ సాధనలో ఉన్నాయనేది చారిత్రక సత్యం.

ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధన ద్వారా 10 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న పర్యవేక్షణాధికారి పోస్టులు భర్తీకావడం ప్రభుత్వ విద్యారంగానికి దోహదం చేసేదే. ప్రభుత్వ ఉత్తర్వులు 223 అడ్డుపడకుండా ఉండాలంటే ఇంటర్మీడియట్ విద్యను ఉన్నత విద్యారంగం నుండి పాఠశాల విద్యకు మార్పు చేస్తేనే 40% జూనియర్ లెక్చరర్ పోస్టులు అర్హులైన స్కూల్ అసిస్టెంట్స్‌కు వస్తాయి.

ప్రభుత్వ విద్యారంగంలోని అన్ని పాఠశాలలు ఒకే గొడుగుకిందకు రావాలన్నది యుటియఫ్ ఆశయం. డిపార్ట్‌మెంట్ వారీగా సర్వీస్‌రూల్స్ ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయులను, ఐటిడిఏ ఉపాధ్యాయులను కూడా ఈ ఉమ్మడి సర్వీస్ రూల్స్ పరిధిలోకి తీసుకురావాలని యుటియఫ్ కోరుతున్నది.

# జిఎస్‌టి ఆమోదయోగ్యమేనా?



ప్రభాత్ పట్నాయక్

రాజకీయ సమాఖ్య నిర్మాణానికి అనుబంధంగా ఒక ద్రవ్య సంబంధిత సమాఖ్య నిర్మాణాన్ని భారత రాజ్యాంగం ప్రవేశ పెట్టింది. రాష్ట్రాలు యాచకులుగా మారి కేంద్రాన్ని వనరులకోసం దేబిరిస్తే అది సమాఖ్య పాలనకు విఘాతమౌతుందని రాజ్యాంగ నిర్మాతలకు తెలుసు. కాబట్టి కేంద్రం వేస్తున్న పన్నులకు భిన్నంగా రాష్ట్రాలు వేయాల్సిన పన్నుల్ని ప్రత్యేకంగా ప్రస్తావించటం జరిగింది. అంతేకాకుండా కేంద్రానికి జమ అవుతున్న పన్నులు దాని పాలనావసరాలను మించి ఉండటం, రాష్ట్రాల అవసరాలకు సరిపడు ఆదాయం లేకపోవటమనే సమస్యలను అధ్యయనం చేయటానికి ప్రతి ఐదేండ్లకొకసారి ఫైనాన్స్ కమీషన్‌ను నియమించే సంప్రదాయాన్ని మన రాజ్యాంగం నెలకొల్పింది. అయితే రాష్ట్రాలకు తగిన వనరులను అందకుండా చేయటానికి కేంద్రం అనేక సాధనాలను ఉపయోగిస్తున్నది. దానితో రాష్ట్రాలు కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తున్నది. ఆవిధంగా రాష్ట్రాలు యాచకులుగా మారాయి. ఉదాహరణకు ఫైనాన్స్ కమీషన్ పరిధిలోకి కేంద్రం ఆదాయ వనరులన్నింటినీ చేర్చటం లేదు. ఈ వనరులలో ప్రధాన భాగం కేంద్ర మంత్రుల ద్వారా కేంద్రానికి నచ్చి రాష్ట్రాలకు బదిలీ అవుతున్నాయి. ఫైనాన్స్ కమీషన్ ఉల్లేఖన నిబంధనలను (టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) కేంద్రమే ఏకపక్షంగా నిర్ణయిస్తున్నది. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. దీనికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తమౌతూనే ఉన్నాయి.

### రాష్ట్రాల హక్కులను హరించటం

వస్తువుల, సేవల పన్ను (గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్)ను జులై 1వ తేదీ నుంచి ప్రవేశపెట్టి గతంలో ఎన్నడూలేని స్థాయిలో ఈ దాడి తీసుకుపోవటం జరుగుతున్నది. ఇది రాష్ట్రాల హక్కులను చట్టబద్ధంగా కుదించటంతో సమానం. దీనిని ఎవరూ కాదనటం లేదు. దీనిని సమర్ధించేవారు కూడా 'అభివృద్ధి' పేరుతో సమర్ధిస్తున్నారు. రాష్ట్రాలకు ప్రధాన ఆర్థిక వనరుగా రాజ్యాంగం కేటాయించిన అమ్మకం పన్ను స్థానంలో జిఎస్‌టిని తీసుకురావటమంటే రాష్ట్రాల అధికారాలను చేజిక్కించుకోవటమే. ఈ జిఎస్‌టి రేట్లను జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయిస్తుంది. ఈ జిఎస్‌టి కౌన్సిల్‌లో కేంద్రంతోపాటు ఒక్కో రాష్ట్రం కేవలం ఒక సభ్యుడిగానే ఉంటుంది.

ఆదాయాలను కోల్పోయిన రాష్ట్రాలకు కేంద్రం ఎంతకాలం పరిహారం చెల్లిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు వేసే అధికారాన్ని ఎంతకాలం కేంద్రానికి కట్టబెట్టటానికి అంగీకరిస్తాయి అనే విషయాలు ఇక్కడ ముఖ్యంకాదు. ఇక్కడ ప్రశ్న రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి సంబంధిం చినది. ఒకవేళ కేంద్రం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ ఏదో ఒక సమయంలో ఏకగ్రీవంగా అంగీకరించినప్పటికీ ఈ దేశాన్ని 'హిందూదేశం' అని ప్రకటించటం (రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి వ్యతిరేకం గనుక) ఎలా సాధ్యపడదో అలానే కేంద్రం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలూ ఒక ప్రత్యేక కాలంలో ఏకగ్రీవంగా ఒక పన్నుల వ్యవస్థ ఏర్పాటు చేయటానికి అంగీకరించినప్పటికీ దానిని రాజ్యాంగ మౌలిక నిర్మాణం ఆమోదించదు. గనుక దానిని కొనసాగించటం సాధ్యపడదు.

పనికిమాలిన ఆర్థిక కొలమానాల గారడీ ఆధారంగా జిఎస్‌టి వల్ల స్థూల జాతీయోత్పత్తి పెరుగుతుందనే వాదన ముందుకు తెస్తున్నారు. స్థూల జాతీయోత్పత్తి 2లేక 3శాతం పెరుగుతుందనే వాదన సైద్ధాంతిక నమూనాల నుంచి తీసుకుంటున్నారు. వీటి ఊహనలకు ఎటువంటి వాస్తవిక ఆధారం లేదు. ఉదాహరణకు ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌కు సంబంధించి ప్రతిబంధకాలు ఏవీ లేవని, ఆశించిన విధంగా మార్కెట్ విస్తృతి పెరుగు తుంటనే ఆలోచన ఆధారంగా పెట్టుబడిదారులు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయిస్తారని ఈ ఊహనలు భావించవు. ఉదాహరణకు ప్రపంచ ఎట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న సంక్షోభం వల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు తగ్గుతుంది. దానితో పెట్టుబడిదారులు పెట్టే పెట్టుబడులు తగ్గుతాయి. పట్టుబడిదారుల 'పశోల్లాసాన్ని (యానిమల్ స్పిరిట్స్)' బలోపేతం చేసి, వారితో పెట్టుబడులు పెట్టించటానికి పన్నులకు సంబంధించిన సంస్కరణలు ఎంత తెచ్చినా ఉపయోగం ఉండదు. తమకు ఉపయోగపడే జిఎస్‌టి వంటి పన్నుల సంస్కరణలు కావాలని పెట్టుబడిదారులు వాదిస్తారనేది నిజమైనప్పటికీ ప్రధానంగా మార్కెట్ విస్తృతితో పెట్టుబడులు పెట్టాలని పెట్టుబడిదారులు భావిస్తరు గనుక పన్నుల సంస్కరణలు వారిని ఏమాత్రం ప్రభావితం చేయలేవు. ఎక్కువ మొత్తంలో పెట్టుబడులను, వృద్ధిని ఏ మాత్రం ప్రోత్సహించకుండా ఈ సంస్కరణతో లభించిన ప్రయోజనాలను వారు కైవసం చేసుకుంటారు.

అనువాదం
నెల్లూరు నరసింహారావు

అంతేకాకుండా 'అభివృద్ధి' అనే భావన కేవలం స్థూల జాతీయోత్పత్తికి చెందిన అంశం కాదు. రాజ్యాంగ విలువలకు ఆవల దానిని నిర్వచించటాన్ని పూర్తిగా తిరస్కరించాలి. కార్మికుల సమ్మెలను, ప్రజల నిరసనలను నిరోధిస్తే పెట్టుబడులు, వృద్ధి పెరుగుతాయనే వాదన పూర్తిగా తిరస్కరించాలి. ఇదే విధంగా జిఎస్‌టిని అమలుచేస్తే వృద్ధి పెరుగుతుందనే వాదనను కూడా తిరస్కరించాలి. ఇవన్నీ చేస్తే వృద్ధిరేటు పెరుగుతుందనే పనికి మాలిన ఈ వాదనను అటుంచి, 'అభివృద్ధి' భావనలో తప్పకుండా ప్రజాస్వామ్యం అంతర్భాగం కావలసి ఉంటుంది. రాష్ట్రాల హక్కులను కుదించటం అప్రజాస్వామికం. దీనివల్ల పాలన కేంద్రీకృతమై నియంతృత్వం ఏర్పడుతుంది. పర్యవసానంగా కార్మికుల, పౌరుల హక్కులు కూడా కుదించబడతాయి.

### అమెరికా ఉదాహరణ

ఈ విషయంలో అమెరికా ఉదాహరణ ఆలోచింపజేసేదిగా వుంటుంది. జాతీయ మార్కెట్‌ను సృష్టించటానికి రాష్ట్రాలన్నింటిలోను ఒకే విధమైన జిఎస్‌టి ఉండాలనే వాదన ముందుకు తెస్తున్నారు. అమెరికాలో ఇటువంటి ఏకరూప పన్నుల విధానం లేకపోవటం ఆసక్తికరం. ఆ దేశంలోని 50 రాష్ట్రాలలో అనేక రకాల సరుకులపై

అనేక స్థాయిలలో వివిధ రకాల పన్నులున్నాయి. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పెట్టుబడిదారీ దేశంలో ఏకీకృత మార్కెట్ లేదనటం విచిత్రం. అమెరికాలో జిఎస్‌టి వంటి పన్నుల విధానం అమలులో లేకపోవటానికి కారణం ఆ దేశం సమాఖ్య వ్యవస్థకు ఎక్కువ విలువ ఇస్తుంది. అందుకే అమెరికాలోని రాష్ట్రాలు చిన్నవైనా, పెద్దవైనా పరిమాణంతో పనిలేకుండా ఇద్దరు సెనేటర్లనే ఎన్నుకుంటాయి. ఆ విధంగా న్యూయార్క్, కాలిఫోర్నియావంటి పెద్ద రాష్ట్రాలు ఇద్దరు సెనేటర్లను ఎన్నుకుంటే చాలా చిన్న రాష్ట్రాలయిన డెలావేర్, రోడ్ ఐలాండ్‌వంటి రాష్ట్రాలు కూడా ఇద్దరు సెనేటర్లనే ఎన్నుకుంటాయి. వేరే మాటల్లో చెప్పాలంటే ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పెట్టుబడిదారీ దేశం పెట్టుబడిదారుల ఇష్టాయిష్టాలకు అతీతంగా తాను ఏ సమాఖ్య విలువల ఆధారంగానైతే స్థాపించబడిందో ఆ విలువలకు ప్రాధాన్యత ఇస్తున్నది. భారతదేశం అలా వ్యవహరించలేకపోవటంలో అర్థంలేదు.

జిఎస్‌టిని ప్రవేశపెట్టటం రాజ్యాంగ మౌలిక స్వభావానికి వ్యతిరేకమైనదే కాకుండా అది దేశ ఐక్యతకు చాలా ప్రమాదకారి. అయినప్పటికీ ఈ పన్ను విధానంతో అమలయ్యే ఏకరూప విత్తపాలనతో దేశం సమైక్యంగా ఉంటుందని చెప్పటం విడ్డూరం. జిఎస్‌టి రాష్ట్రాల హక్కుల్ని కుదించి కేంద్రీకృత నియంతృత్వ పాలనకు బాట సుగమం చేస్తుంది. ఇది చాలా ప్రమాదకరం. రాష్ట్రాలకు తమ వనరులను పెంచుకునే అవకాశం లేనందున తమను గట్టెక్కించాలని కేంద్రాన్ని వేడుకునే పరిస్థితి వాటికి ఏర్పడుతుంది.

దీనితో కేంద్రం తనకు నచ్చిన రాష్ట్రానికి అనుకూలంగా నిర్ణయాలు చేస్తుంది. నచ్చని రాష్ట్రాలతో సహకరించరు. దానితో రాష్ట్రాలకు పరోక్షంగా చాలా సూచించే అవకాశం ఉంటుంది. 'మా ప్రెసిడెంట్ అభ్యర్థికి మద్ధతు ఇవ్వండి. మేము మీపట్ల అనుకూలంగా వ్యవహరిస్తాం' లేక 'మా హిందూత్వ రాజకీయాలకు మద్ధతు ఇవ్వండి. మేము మీపట్ల అనుకూలంగా వ్యవహరిస్తాం' క్లుప్తంగా చెప్పాలంటే లౌకికతత్వం కోసం. ప్రజాస్వామ్యం కోసం చేసే పోరాటాలు మన సమాఖ్య రాజకీయ వ్యవస్థను ఫైనాన్షియల్ సమాఖ్య వ్యవస్థను రక్షించుకునేందుకు చేసే పోరాటంగా అవిభాజ్యంగా ఉంటాయి. ఈ విధమైన కేంద్రీకరణకు వ్యతిరేకత ముఖ్యంగా జమ్ము- కాశ్మీర్‌లో ఇప్పటికే తీవ్రమైంది. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన 370వ అధికరణకు జిఎస్‌టి వ్యతిరేకంగా ఉన్నదనే వాదనను అక్కడి ప్రజలు ముందుకు తెస్తున్నారు. ఆ రాష్ట్రంలో ప్రజలు తీవ్రంగా వ్యతిరేకంగా ఉన్నప్పటికీ భారత పాలకవర్గాలు, కార్పొరేట్ నియంత్రిత మీడియా ఏ మాత్రం పట్టించుకోకుండా జిఎస్‌టిని ఎలాగైనా అమలు చేయాలనే సంకల్పంతో ఉన్నారు. నిజానికి జిఎస్‌టి వల్ల రాజ్యాంగంలోని 370వ అధికరణంపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే విషయం గురించి కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం చర్చించలేదు.

జిఎస్‌టి రేటును కనీస స్థాయిలో వుంచి రాష్ట్రాలు ఆపైన తమకు తోచిన రీతిలో పన్నులు వేసే అవకాశమున్న జిఎస్‌టిని ఏర్పాటు చేసినట్లయితే పరిస్థితి వేరుగా ఉండేదేమో. అలాంటి ఏర్పాటు రాష్ట్రాల హక్కులను హరించేది కాదు. అయితే పన్నుల రేట్లను నిర్ణయించటంలో జిఎస్‌టి కౌన్సిల్‌కు రాష్ట్రాలను అధీనం చేసి రాష్ట్రాల హక్కులపై కేంద్రం దాడి చేసింది. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు.

(నవతెలంగాణ సౌజన్యంతో)

# విశ్వంభర

(డా॥ సి.నారాయణరెడ్డి రచించిన పద్యకావ్యము విశ్వంభర నుండి ...)

**ఆరంభం**
**నేను పుట్టక ముందే**
**నెత్తి మీద నీలి తెర**
**కాళ్ళకింద ధూళిపొర**

**ఆ తెరకు అద్దిన అద్దాల బిళ్లల్లో**
**మిణుగురులు కనురెప్పలు మిటకరించాయి**
**చిచ్చుముద్దల్లోంచి**
**చిమ్ముకొచ్చిన పచ్చి వెలుగుతు**
**పాలమీగడల్లా పరుచుకున్నాయి...**

**ఇంకా**
**మనసుకు తొడుగు మనిషి**
**బురద నవ్వింది కమలాలుగా**
**పువ్వు నవ్వింది భ్రమరాలుగా**
**పుడమి కదిలింది చరణాలుగా**
**జడిమ కదలింది హరిణాలుగా**
**నీటికి రెక్కలు మొలిచి నింగనందుకుంది**
**నింగికి అడుగులు కదిలి నేలనందుకుంది**

**వేయి తోటలను నరికిన చేయి**
**పూయిస్తుందా ఒక్క పువ్వును**
**ఉర్వీతలాన్ని వణికించిన శక్తి**
**ఒక్క హృదయాన్ని జయిస్తుందా...**

**ముగింపు**
**మనసుకు తొడుగు మనిషి**
**మనిషికి ఉడుపు జగతి**
**ఇదే విశ్వంభరా తత్వం**
**అనంత జీవిత సత్యం...**

## ఐక్య ఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | | |
|---|---|---|---|
| విడి పత్రిక | - | ₹ | 15.00 |
| సంవత్సరం చందా | - | ₹ | 150.00 |
| అర్ధ దశాబ్ది (5 సం॥లు) | - | ₹ | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | - | ₹ | 1250.00 |

## ఐక్య ఉపాధ్యాయలో ప్రకటనల రేట్లు

| | | | |
|---|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - | ₹ | 30,000 |
| 2వ కవర్ పేజీ (కలర్) | - | ₹ | 20,000 |
| 3వ కవర్ పేజీ (కలర్) | - | ₹ | 20,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | - | ₹ | 10,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్)ఆప్షనల్ | - | ₹ | 11,000 |

### మున్సిపల్ అంతరజిల్లా బదిలీలు చేయాలి

మున్సిపాలిటీ / మున్సిపల్ కార్పొరేషన్లలో అంతర మున్సిపాలిటీ, అంతరజిల్లా మున్సిపాలిటీ/ కార్పొరేషన్లకు బదిలీలకు అనుమతించాలని జూన్ 14న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్యకార్యదర్శి కరికాలవలవన్‌ను యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి, ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు కలిసి విజ్ఞప్తి చేయడమైనది. షెడ్యూలు ఇచ్చి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని కోరడమైనది. ఆ మేరకు అనుమతిస్తామన్నారు. ఇదే విషయమై జూన్ 28న డైరెక్టర్ కన్నబాబును కలిసి విజ్ఞప్తి చేయగా ఈ బదిలీలకు త్వరలో అనుమతిస్తామన్నారు.

మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో సమాంతర మీడియం కొనసాగించాలని, ఎలిమెంటరీలో తెలుగు మీడియం మాత్రమే ఉండాలని, జూన్ 12,14 తేదీల్లో విజ్ఞప్తి చేశాము. సమాంతర మీడియంలు కొనసాగిస్తామని, ఆ మేరకు తెలుగు మీడియం పుస్తకాలు వెంటనే అందిస్తామని ముఖ్య కార్యదర్శి తెలిపారు. జులై నెలలో కొన్ని టైటిల్స్ పంపించారు.

### మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్ల షెడ్యూలు ఇవ్వాలి

మున్సిపల్ పాఠశాలలకు ఇటీవల మంజూరుచేసిన పండిట్స్, పిఇటి అప్‌గ్రేడ్ పోస్టులను మరియు ఖాళీ పోస్టులన్నింటికీ ప్రమోషన్లు ఇప్పించాలని అందుకు షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని జూన్ 28న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కన్నబాబును కలిసి విజ్ఞప్తి చేయడమైనది. ప్రమోషన్లకు షెడ్యూల్ ఇస్తామని డైరెక్టర్ తెలిపారు. మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు 40 జిఓ ప్రకారం అధికారాలు బదలాయింపు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరగా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామన్నారు. మున్సిపల్ ఎడ్యుకేషన్ ఆఫీసరు / కార్పొరేషన్లకు డివైఇఓ పోస్టులు మంజూరుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామన్నారు.

మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల ఫౌండేషన్ కొరకు యుఎల్‌బి కో–ఆర్డినేటర్లుగా పాఠశాలల్లో పనిచేస్తున్న వారిని నియమించారు. దీనిని కమీషనర్ పూల్‌లో ఉండేవారిని తీసుకోవాలని, లేదా విధివిధానాలు రూపొందించి తీసుకోవాలని విజ్ఞప్తి చేశాము. చాలా చోట్ల ఒక పద్ధతి లేకుండా పాఠశాలలో అవసరమున్నప్పటికీ ఉపాధ్యాయులు కొరుకుంటే వారిని తీసుకొన్నారని పాఠశాల అవసరాన్ని బట్టి వారికి వెనక్కు పంపాలని చెప్పాము. అట్లాంటివి రద్దు చేస్తామని డైరెక్టర్ తెలిపారు.

### సిపిఎస్ ఖాతాలో సొమ్మును జిపిఎఫ్ ఖాతాకు జమ చేయాలి

2002 డిఎస్‌సి ద్వారా స్పెషల్ విద్యావాలంటీర్లుగా నియామకమైన కొందరు ఉపాధ్యాయులు ఆనాడు అధికారుల ఒత్తిడి వలన ప్రాన్ నెంబర్‌కు దరఖాస్తు చేసుకొని జీతం, డిఏలో 10% మినహాయింపు చేశారు. అయితే ఈ ఉపాధ్యాయుల శిక్షణా కాలాన్ని పెన్షన్‌కి పరిగణించాలని ఉత్తర్వులు ఇవ్వడంతో వీరందరు పాతపెన్షన్ పరిధిలోకి వచ్చారు. పిఎఫ్ ఖాతాలు ప్రారంభించుకొన్నారు. కావున వీరందరికీ సిపిఎస్ ఖాతాకు జమచేసిన సొమ్మును తిరిగి పిఎఫ్ ఖాతాకు జమ చేయాలని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ కనకవల్లికి జులై 4న విజ్ఞప్తి చేయడమైనది. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ తెలిపారు.



ఐ.వెంకటేశ్వరరావు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

### సిఆర్‌టిలను రెన్యువల్ చేయాలి

ఐటిడిఏ ప్రాజెక్టు పరిధిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో గత విద్యా సంవత్సరం పనిచేసినవారిని రెన్యువల్ చేయాలని అదనంగా అవసరమైన పోస్టులు మంజూరు చేయాలని జూన్ 23న గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ కమీషనర్‌కు విజ్ఞప్తి చేయడమైనది.

### కస్తూరిబా ఉపాధ్యాయుల సామూహిక బదిలీలు రద్దు చేయాలి

కస్తూరిబా బాలికల పాఠశాలల్లో మహిళా టీచర్లను / స్పెషల్ ఆఫీసర్లను సామూహిక బదిలీలు చేయడాన్ని నిరసిస్తూ వెంటనే ఈ బదిలీలు అన్నింటిని రద్దు చేయాలని జూన్ 12న పిడిఎఫ్ మరియు యుటియఫ్ తరపున ఎస్ఎస్ఏ సంచాలకులు శ్రీనివాస్‌కు విజ్ఞప్తి చేయడమైనది. ఆ మేరకు ఈ బదిలీలు అన్నింటిని రద్దుచేసి అంగీకార బదిలీలు మాత్రమే చేస్తామని హామీ ఇచ్చి చేసిన బదిలీలు రద్దు చేశారు. టెర్మినేట్ చేసిన ఉపాధ్యాయులను 67మందిని తిరిగి విధులలోనికి తీసుకోవాలని డిమాండ్ చేశాము. 8మందిని మినహా మిగిలినవారిని రెన్యువల్ చేయడమైనది.

### ఏకీకృతానికి ముఖ్యమంత్రికి అభినందనలు

రెండు దశాబ్దాలుగా ఉద్యమాల ద్వారాను, గత 10 సం॥లుగా న్యాయపోరాటం ఫలితంగా చివరకు 30.09.2015న సుప్రీంకోర్టు ఆదేశాలకనుగుణంగా 22.06.2017న ఎట్టకేలకు ఏకీకృతానికి రాష్ట్రపతి రాజముద్ర పడింది. తెలుగు రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం, హోంశాఖ కృషిని అభినందించారు. ఫ్యాప్టో–జాక్టో సంఘాల తరపున జూన్ 27న ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. ఆ మేరకు ఉమ్మడి సర్వీస్‌రూల్స్‌పై ఉత్తర్వులు ఇప్పించాలని కోరడమైనది.

### మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల జీతాల బడ్జెట్ ఇవ్వాలి

మే నెల 31వ తేదీన ఏపిఎంఎస్‌టిఏఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.బోసుబాబు మరియు ప్రకాశం జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.నరసింహారావులు పాఠశాల విద్యాశాఖ కమీషనర్ కె.సంధ్యారాణిని కలిసి మే నెల నుండి జీతాలు చెల్లించాలని, ఆన్‌లైన్ ద్వారా బదిలీలను పారదర్శకంగా చేయాలని, మూడవ వార్షిక ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలని, ఫిజికల్ డైరెక్టర్ మరియు కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ల జీతాలు పెంచాలని ప్రాతినిధ్యాలు చేశాము. జూన్ 23న పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యంతో కలిసి పాఠశాల విద్యాకార్యదర్శి ఆదిత్యానాథ్‌దాస్‌ను జీతాల బడ్జెట్ విడుదల చేయాలని, అదేరోజు ఆర్థిక శాఖ కార్యదర్శి రవిచంద్రను కలువగా జీతాల ఫైలును మరలా సిఎం వద్దకు పంపుతామని హామీ ఇచ్చారు.

జూన్ 27న సచివాలయంలోని సిఎమ్ క్యాంపు కార్యాలయంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలతోపాటు ఏపిఎంఎస్‌టిఏఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్. బోసుబాబు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు

# సాహితీమూర్తి "సినారె"కు యుటియఫ్ సంతాపం

ప్రముఖ కవి, రచయిత, జ్ఞానపీఠ అవార్డుగ్రహీత డా॥ సింగిరెడ్డి నారాయణరెడ్డి (సి.నా.రె.) (85 సం॥లు). జూన్ 12న హైదరాబాద్‌లో మరణించారు. సినారె ఇక లేరనే వార్తతెలిసి తెలుగుజాతి దిగ్భ్రాంతి చెందింది.

కరీంనగర్ జిల్లా మారుమూల గ్రామం హనుమాజీపేటలో 1931, జులై 29న సినారె జన్మించారు. బాల్యంలోనే పల్లె జానపదాలకు ఆకర్షితులైన సినారె బుర్ర కథలు, జంగం కథలపై మక్కువ పెంచు కున్నారు. కరీంనగర్‌లో పదవ తరగతి వరకూ తర్వాత హైదరాబాద్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బిఏ చదివారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు సాహిత్యంలో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ, డాక్టరేట్ డిగ్రీ పొందారు. అక్కడే అనేక పరిశోధనలు చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయాలలో ఆచార్యునిగా పనిచేస్తూ అనేక ఉన్నత పదవులు, పురస్కారాలు పొందారు.

తెలుగు సాహిత్యంలో సేవలకు గుర్తింపుగా సినారెను భారత ప్రభుత్వం 1977లో పద్మశ్రీ, 1992లో పద్మవిభూషణతో సత్కరించింది. 1988లో ఆయన రచించిన 'విశ్వంభర' ప్రతిష్టాత్మక కావ్యానికి జ్ఞానపీఠ అవార్డు లభించింది. ఆం.ప్ర. సాహిత్య అకాడమీ పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ఇంకా అనేక రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు, సాహిత్య సంస్థల అవార్డు లు సినారెను వరించాయి. 1977లో రాజ్యసభ సభ్యునిగా నామినేట్ అయ్యారు.

ఆంధ్రప్రదేశ్ అధికారభాషా సంఘం అధ్యక్షులుగా (1981), అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా (1985), పొట్టి శ్రీరాముల తెలుగు విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా (1989), ఆం.ప్ర. సాంస్కృతిక వ్యవహారాల సలహాదారులుగా (1982) సినారె సేవలందించారు.

తన సాహిత్యంతో తెలుగువారికి ఎనలేని సేవ చేసిన సినారె అనేక సందర్భాలలో లౌకిక, అభ్యుదయ శక్తుల పక్షాన నిలబడి ప్రజలకు స్ఫూర్తినిచ్చారు. సినారె స్ఫూర్తితో తెలుగు ప్రజలు ఒక గొప్ప సాహితీ మూర్తిని కోల్పోయారు. సినారె మృతికి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

ఇ.రమేష్‌బాబులు ముఖ్యమంత్రిని కలిసి జీతాలకు బడ్జెట్ విడుదల చేయాలని కోరగా కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నానని త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామనని హామీ ఇచ్చారన్నారు.

**బదిలీలు, రేషనలైజేషన్‌పై ప్రాతినిధ్యాలు**

బదిలీలు, రేషనలైజేషన్‌కు సంబంధించిన మార్పులు, చేర్పులపై సాఫ్ట్‌వేర్ సమస్యలపై విద్యాశాఖ కార్యదర్శి, కమీషనర్, జాయింట్ డైరెక్టర్‌లతో అనేక దఫాలుగా ప్రాతినిధ్యాలు చేసి సవరణ, వివరణలు ఇప్పించాము.

**కాలిపోయిన మెడికల్ బిల్లులపై మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలి**

మెడికల్ రీయింబర్స్‌మెంట్ కొరకు దరఖాస్తు చేసుకొన్న వారి ప్రతిపాదనలు సిఎస్‌సి నుండి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు పంపిన వాటిలో నేటికీ మంజూరు ఉత్తర్వులు రాలేదు. 2016 జులై-అక్టోబరు మధ్య పంపిన మెడికల్ బిల్లులు డిఎంఇలో అగ్ని ప్రమాదంలో కాలిపోయినవని తేలింది. ఉపాధ్యాయులకు సంబంధించి సుమారు 45మందివి ఉన్నాయి. వీరియొక్క డూప్లికేట్ బిల్లులు సిఎస్‌సి దగ్గర ఉన్నవి. ఎన్‌టిఆర్ వైద్య సేవకు పంపి మంజూరు ఉత్తర్వులు ఇప్పించాలని జులై 3న పాఠశాల విద్యా కమీషనర్‌కు విజ్ఞప్తి చేయడమైనది. ఆ మేరకు ఎన్‌టిఆర్ వైద్యసేవకు డూప్లికేట్ బిల్లులు పంపాలని ఆదేశాలు ఇచ్చారు.

**మంత్రి కామినేనితో హెల్త్‌కార్డులపై సమీక్ష**

ఉద్యోగుల, జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు అమలు తీరు తెన్నులపై జులై 1న ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయంలో ఆరోగ్యమంత్రి కామినేని శ్రీనివాస అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. మొదటగా మంత్రి మాట్లాడుతూ వైద్యానికి సంబంధించి ప్యాకేజీరేట్లు 21% పెంచామని ఇకపై ఏ ఆసుపత్రి అయినా ఉద్యో గులకు, జర్నలిస్టులకు వైద్యం నిరాకరిస్తే చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఆషా అధ్యక్షులు డా.రమణమూర్తి మాట్లాడుతూ ఇకపై తమ ఆసుపత్రులు వైద్య నిరాకరణ చేయమని చెప్పారు.

కొన్ని ఆసుపత్రుల హెల్త్‌కార్డులపై వైద్యం నిరాకరించడం వలన మెడికల్ రీయింబర్స్‌మెంట్ కేసులు తగ్గడం లేదని, కార్డులపైనే వైద్యం అందించాలని, పాఠశాల విద్యకు సంబంధించి సుమారు 2000 కేసులు స్క్రూటినీ నిమిత్తం ఎన్‌టిఆర్ వైద్య సేవలో పెండింగ్‌లో ఉన్నవాటిని వెంటనే క్లియర్ చేయాలని, డిఎంఇలో కాలిపోయిన కొందరు ఉద్యోగుల బిల్లులను డూప్లికేట్ బిల్లులతో మంజూరు చేయాలని, సరిహద్దు రాష్ట్రాలలో చెన్నై, బెంగుళూరు ఆసుపత్రులలో హెల్త్‌కార్డులపై వైద్యం అందించాలని, సెక్రటేరియేట్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు వారి కుటుంబాలకు తెలంగాణ ఆసుపత్రులలో హెల్త్‌కార్డులపై వైద్యం అందించాలని గత స్టీరింగ్ కమిటీ నిర్ణయాలను అమలు చేయాలని ఉద్యోగ సంఘ నేతలు పట్టుబట్టారు.

గత సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలు మేరకు ఒకటైమ్ హెల్త్ స్క్రీనింగ్ టెస్టులు చేయించాలని, 45 సం॥ల నిండిన ఎంప్లాయీస్‌కు మాస్టర్ హెల్త్ చెకప్ కొనసాగించాలని, క్రానిక్ డిసీజెస్‌కు నెట్‌వర్క్ ఆసుపత్రులలో ఉచిత ఓపి మరియు ఉచిత మందులు సరఫరా చేయాలని, ఎయిడెడ్, గురుకుల, మోడల్, ప్రభుత్వరంగ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని గట్టిగా చెప్పడం జరిగింది. వీటిపై తుది నిర్ణయం తీసుకొనుటకు ముఖ్యమంత్రి సమక్షంలో ఆర్థిక, వైద్య, జిఏడి అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఒన్‌టైమ్ హెల్త్ స్క్రీనింగ్ టెస్టులకు రేట్లు నిర్ణయించి నెట్‌వర్క్ ఆసుపత్రులలో చేయించు కొనుటకు నిర్ణయం తీసుకోవాలని ఉద్యోగ సంఘాల నేతలు చెప్పడం జరిగింది.

# ఫ్యాప్టో - జాక్టో నిరసనలు

## శ్రీకాకుళం జిల్లా

### ఫ్యాప్టో-జాక్టో నాయకుల అరెస్టులకు ఖండన



**రాజాం :** హేతుబద్ధీకరణ పేరుతో పాఠశాలల మూసివేత, ఫెర్మాఫామెన్స్ పాయింట్ల రద్దు, వెబ్‌కౌన్సిలింగ్ రద్దుపై రాష్ట్ర విద్యాశాఖామంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలియ చేస్తున్న ఫ్యాప్టో-జాక్టో నాయకులను విశాఖపట్నంలో అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ జూన్ 10న శ్రీకాకుళం జిల్లా ఫ్యాప్టో-జాక్టో నాయకత్వం ఖండించింది. ఈ మేరకు జూన్ 10న జరిగిన సమావేశంలో తదుపరి కార్యాచరణ నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, భానుమూర్తి, సిహెచ్.రవీంద్ర, ప్రభాకరరావు, కృష్ణారావు, బాలాజీ ప్రసాద్, రవిప్రసాద్, దుర్గారావు, చందన రావు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

**ఎచ్చెర్ల :**

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం అల్లినగరంలో జరిగిన ఉపాధ్యాయ శిక్షణా కేంద్రంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఫ్యాప్టో-జాక్టో పిలుపుమేరకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు నేతృత్వంలో జూన్ 11న ఉపాధ్యాయులు నల్లరిబ్బెన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఫెర్మామెన్స్ పాయింట్లు, వెబ్‌కౌన్సిలింగ్ హేతుబద్ధీకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా నాయకులు, ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### ఫ్యాప్టో-జాక్టో ఆధ్వర్యంలో బదిలీల జిఓలు దగ్ధం



**తణుకు :** ఫ్యాప్టో-జాక్టో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌నందు జూన్ 9న ఉపాధ్యాయుల బదిలీల జిఓ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తణుకు డివిజన్ బాధ్యులు, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎన్‌వి ప్రసాదరావు మాట్లాడుతూ వెబ్ కౌన్సిలింగ్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రతి ఆధారిత పాయింట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఎకెవి రామభద్రం, ఐ.రాంబాబు జిఓలో ఉన్న అసంబద్ధమైన అంశాలను తొల గించాలని డిమాండ్ చేశారు. రేషనలైజేషన్‌కు గురైన ఉపాధ్యాయులకు జూన్ 30వ తేదీన ఏర్పడే ఖాళీలన్నింటిని పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పువ్వుల ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సందేహాలు (బదిలీలు, రేషనలైజేషన్) నివృత్తి చేయటానికి రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ సభ్యులు టి.జె.జయకుమార్ మాట్లాడుతూ విద్యామంత్రి ఇచ్చిన హామీలకు భిన్నంగా జిఓలు జారీ చేయటం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కె.సుబ్బారావు, ఎన్.వెంకట్రాజు, ఎన్‌వి మరణ, కడమటి నాగేశ్వరరావు, మార్రెడ్డి, నండా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**భీమవరం :**



ఉపాధ్యాయ బదిలీల కౌన్సిలింగ్‌కు సంబంధించి ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులలోని అసంబద్ధతలను తొలగించాలని కోరుతూ ఫ్యాప్టో- జాక్టోల సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 10న ఉపాధ్యాయులు నోటికి నల్ల రిబ్బెన్లు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. వెబ్‌కౌన్సిలింగ్ రద్దు చేయాలని, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఫెర్మాఫామెన్స్ పాయింట్లను ఉప సంహరించాలని, రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని, వీటికోసం పోరాడుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించాలని ఉపాధ్యాయులు ప్లేకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రకాశంచౌక్ సెంటర్ ప్రభుత్వ ఉత్తర్వులను తగులబెట్టారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి, జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య, పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.దావీదు, యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, పి.శ్రీనివాస రాజు, ఎన్.భానుమహేష్, జి.సుధాకర్, కె.రవిచంద్రకుమార్, కె.వేమన మూర్తి, ఆర్ఆర్ శర్మ, ఐవిఆర్ మోహనరావు, సిహెచ్.ప్రసాదరావు, కె.చంద్రరావు, ఎం.వెంకటేశ్వర్, ఎస్.మధుసూదనరావు, ఏ.సురేష్‌కుమార్, జి.సూర్యసత్యనారాయణ, ఎ.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఆర్ఎంఎస్ఏ సెంటర్‌లో ఉపాధ్యాయుల నిరసన



# ఇన్-కం-టాక్స్ రిటర్న్ ఈ-ఫైలింగ్

పన్ను వర్తించే ఆదాయం రూ.2,50,000/-లు కన్నా ఎక్కువగా వున్నవారు జులై 31లోగా ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయవలసి వుంటుంది. ఫిబ్రవరి మాసంలో సమర్పించిన ఫారం 16 ఆధారంగా రిటర్న్ దాఖలు చేయాలి.

**దాఖలు చేయవలసిన విధానం :**

వేతనం లేదా పింఛను ద్వారా ఆదాయం పొందుచున్నవారు, పెట్టుబడులపై వడ్డీ ఆదాయం పొందేవారు, ఒకే గృహం ద్వారా ఆదాయం వున్నవారు ఐటిఆర్-1(సహజ్) ఫారం ద్వారా రిటర్న్ దాఖలు చేయాలి.

ఆన్‌లైన్ ద్వారా 'ఈ-రిటర్న్"ను సులభంగా దాఖలు చేయవచ్చు. దాఖలు చేసే విధానం.

**పేరు రిజిష్టర్ చేసుకొనుట :**

Incometaxindiaefiling.gov.in వెబ్‌సైట్‌లోకి ప్రవేశించి '**register your self**' అను ఆప్షన్ ఎంచుకొనవలెను. దానిలో పాస్‌వర్డ్ తదితర వివరములను పూర్తి చేసిన తదుపరి మెయిల్‌కు వచ్చిన లింక్ కాపీచేసి బ్రౌజర్‌లో పేస్ట్ చేసిన తర్వాత మొబైల్‌కి వచ్చిన పిన్ నెంబర్‌ని నమోదు చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అయినట్లే. మీ పాస్‌వర్డ్‌ని జాగ్రత్తగా ఉంచుకోవాలి.

**ఫారం 26 AS :**

ఇ-ఫైలింగ్ చేసేందుకు ఫారం 26 ASను పరిశీలించుకోవాలి. పైన తెలిపిన వెబ్‌సైట్‌లోకి ప్రవేశించిన తదుపరి '**view form 26 AS**' ని ఎంచుకోవాలి. దానిలో యూజర్ ఐడి అంటే పాన్ నెంబరు, రిజిస్ట్రేషన్‌లో మనం ఎంచుకున్న పాస్‌వర్డ్ తదితర అంశాలను నమోదు చేసిన తదుపరి ఫారం 26 ASను క్లిక్ చేసి ఎసెస్‌మెంట్ సంవత్సరం సెలక్ట్ చేసుకోవడం ద్వారా ఫారం 26 AS ఓపెన్ అవుతుంది. దానిలో ఆ సంవత్సరం మనం చెల్లించిన పన్ను సక్రమంగా నమోదు అయినదీ లేనిదీ పరిశీలించుకోవచ్చు. ఫారంలో పన్ను నమోదు సక్రమంగా ఉన్నప్పుడే ఇ-రిటర్న్ చేయాలి.

**ఫారం 26 ASలో నమోదుల పరిశీలన :**

ఫారం 26 ASలో మనం పరిశీలిన చేసినప్పుడు మనం చెల్లించిన పన్ను సక్రమంగా నమోదు కానట్లయితే డిడిఓకు తెలియజేయాలి. సక్రమంగా నమోదు కాకపోవడానికి కారణాలు 1) డిడిఓ త్రైమాసిక రిటర్న్ (Q1, Q2, Q3, Q4)లను సమర్పించకపోవడం లేదా సమర్పించిన వానిలో పొరపాటు జరగడం అయివుండవచ్చు. త్రైమాసిక రిటర్న్ దాఖలు చేయవలసిన బాధ్యత డిడిఓలదే కాబట్టి, వారే దాఖలు చేయడం లేదా తప్పులను సవరించడం చేయవలసి వుంటుంది.

**ఇ-ఫైలింగ్ చేయడం :**

ఫారం 26 ASలో పన్ను నమోదు సక్రమంగా ఉన్నట్లు సంతృప్తి చెందిన తర్వాత ఇ-ఫైలింగ్ చేయుడం ప్రారంభించాలి. **Incometax indiaefiling.gov.in** వెబ్‌సైట్‌లోకి ప్రవేశించిన తర్వాత '**Quick e file ITR-I & ITR-4S**' ఎంపిక చేసుకోవాలి.

పాన్ నెంబర్, పాస్‌వర్డ్, పుట్టిన తేది తదితర వివరాలను నమోదు చేసి లాగిన్ అవ్వాలి. లాగిన్ అయిన వెంటనే ఆధార్ నెంబర్ ఎంటర్ చేయాలి. ఇష్టం అయితే నమోదు చేయవచ్చు లేదా తదుపరి అని పేర్కొనవచ్చు.

అనంతరం పాన్ నెంబరు, **ITR** పేరు (**ITR-I**) అసెస్‌మెంట్ సంవత్సరం సెలక్ట్ చేసుకోవాలి. తరువాత ఇవ్వబడిన మూడు ఆప్షన్‌లు 1) పాన్ ఆధారంగా 2) గతంలో దాఖలు చేసిన రిటర్న్ ఆధారంగా 3) నూతన చిరునామాలతో ఒకటి ఎంపిక చేసుకొని లాగిన్ అవ్వాలి.

తదుపరి వచ్చే ఫారంలో వ్యక్తిగత వివరాలు, ఆదాయం వివరాలు, పన్ను వివరాలు, పన్ను చెల్లింపు వివరాలు, 80జి వివరాలు నమోదు చేయాలి. నమోదులను ఎప్పటికప్పుడు సేవ్ చేసుకొంటే మంచిది. అన్ని నమోదులు పూర్తి అయిన తర్వాత సబ్మిట్ చేయాలి. 26 ASలో నమోదైన పన్ను ఇ-ఫైలింగ్‌లో పన్ను ఒకే విధంగా వుండాలి. లేనట్లయితే నోటీసులు వచ్చే అవకాశం వుంటుంది.

**ఎకనాలెడ్జ్‌మెంట్ :**

**ITR-I** సబ్మిట్ చేసిన తరువాత ఎకనాలెడ్జ్‌మెంట్ ఆప్షన్స్ వస్తాయి. దానిలో '**No CVC**' అనే ఆప్షన్ ఎంపిక చేసుకొని తదుపరి వచ్చిన ఆప్షన్స్‌లో '**Mobile OTP**' ఆప్షన్ ఎంపిక చేసుకొంటే మన ఫోన్‌కి, మెయిల్‌కి **OTP** వస్తుంది. ఆ పాస్‌వర్డ్‌ని నమోదుచేస్తే ఎకనాలెడ్జ్‌మెంట్ మన మెయిల్‌కి వస్తుంది. దాని నుండి ఎకనాలెడ్జ్‌మెంట్ డౌన్‌లోడ్ చేసుకొని భద్ర పరుచుకోవాలి. ఎకనాలెడ్జ్‌మెంట్ సిపిసి బెంగుళూరుకు పంపవలసినదీ, అవసరం లేనిదీ ఎకనాలెడ్జ్‌మెంట్ క్రింది భాగంలో పేర్కొనబడుతుంది. పంపవలసి వస్తే సంతకం చేసి మూడు నెలలలోపు పంపుకోవాలి.

**- టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు**

(జూన్ 2016 ఐక్యఉపాధ్యాయ నుండి పునర్ముద్రణ)

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* **టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,**
**ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు**
**mail : ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయిని ప్రసూతి సెలవులో వున్నారు. ప్రస్తుతం జరుగనున్న బదిలీలలో ఆమె బదిలీ అయితే ఎప్పుడు రిలీవ్ కావాలి? నూతన పాఠశాలలో ఎప్పుడు చేరాలి?**
**- జి.కోటేశ్వరరావు, కడప**

**జవాబు :** ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాల నుండి అందరితోపాటు రిలీవ్ కావాలి. కాని నూతన పాఠశాలలో చేరకుండా ప్రసూతి సెలవు అనంతరము చేరగలనని నూతన పాఠశాల ప్రధానోపాధ్యాయులు / మండల విద్యాశాఖాధికారికి తెలియపరచవలసి వుంటుంది. ప్రసూతి సెలవు అనంతరము విధులలో చేరవచ్చు.

ప్రశ్న : **కారుణ్య నియామకాలకు గరిష్ఠ వయోపరిమితి ఎంత?**
**- రాంబాబు, చెరుకుపల్లి, గుంటూరు**

**జవాబు:** భార్య / భర్త కారుణ్య నియామకం పొందవలసి వచ్చినప్పుడు గరిష్ట వయసు 45 సం॥లు మిగిలిన వారి విషయంలో సాధారణ నియామక వయోపరిమితే వర్తిస్తుంది.

ప్రశ్న : **1) ఇన్-కం-టాక్స్ ఈఫైలింగ్ ఎప్పటిలోగా చేయాలి? అకనాలెడ్జమెంట్ డిపార్ట్‌మెంట్ వారికి తప్పనిసరిగా ఇవ్వాలా?**
**2) ఈఫైలింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? - పి.మదన్‌కుమార్, నెల్లూరు**

**జవాబు :** 1) జులై 31లోగా ఈఫైలింగ్ చేయవలసి వుంటుంది. అకనాలెడ్జమెంట్ క్రింది భాగంలో పంపమని నోట్ వున్నవారు వరకు మాత్రమే పంపితే సరిపోతుంది.
2) ముందుగా 26 ఏఎస్ ఫారం పరిశీలించుకోవాలి. దానిలో మనం చెల్లించిన ఆదాయపుపన్ను మొత్తం జమ అయినదీ లేనిది తెలుస్తుంది. అది సరిగా ఉన్నప్పుడే ఈఫైలింగ్ చేయాలి.

ప్రశ్న : **సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ జిఓ వచ్చింది కదా! పాత పెన్షన్ కూడా వచ్చే అవకాశం ఉందా?**
**- పి.చెన్నకేశవులు, విజయనగరం**

**జవాబు :** పిఎఫ్ఆర్‌డిఏ బిల్లు ప్రారంభం నుండి ఇప్పటివరకు అనేక దశలుగా నిరంతర పోరాట కార్యక్రమం ద్వారా సాధించిన ఫలితమే గ్రాట్యుటీ. యుటియఫ్ ఒంటరిగాను, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, ఇతర సంఘాలు, జెఏసితోను కలిసి ఐక్యపోరాటాలు ద్వారా ఇది సాధ్యమైంది. పాత పెన్షన్ సాధించుకోవాలంటే ఆ పోరాటం కొనసాగాలి, పోరాటాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కరించుకోగలం అనేది మరోసారి ఋజువైంది. ఈ పోరాటంలో యుటియఫ్ తన కృషిని కొనసాగిస్తుంది.

ప్రశ్న : **నా భార్య అంతరజిల్లా బదిలీపై ఈ జిల్లాకు వచ్చింది. హాజరు పట్టీలో ఆమె పేరు వ్రాసే సీనియార్టీ క్రమం ఏది? -ఎ.కృష్ణ, శంఖవరం, తూ॥గో॥**

**జవాబు:** ఆమె 610 జిఓ ద్వారా బదిలీపై వస్తే ఆమె సీనియార్టీకి రక్షణ ఉంటుంది. సాధారణ అంతరజిల్లా బదిలీపై వస్తే ఆమె ఈ జిల్లాలో చేరిన తేదీ నుండి మాత్రమే సీనియార్టీ లెక్కించబడుతుంది. హాజరు పట్టీలో కూడా అదే క్రమం పాటించాలి.

ప్రశ్న : **పాన్‌కార్డు, ఆధార్‌కార్డు ఏ విధంగా లింక్ చేయాలి? నా ఆధార్‌కార్డులో పేరు తప్పుగా ఉండటం వలన లింక్ కాలేదు? ఏమి చేయాలి? జులై 30లోపు చేయకపోతే పాన్‌కార్డు చెల్లుతుందా?**
**- రామాంజనేయులు, ఏలూరు**

**జవాబు:** Income Tax India E filling వెబ్‌సైట్‌లోకి వెళ్ళి ఆధార్, పాన్ లింక్ చేసుకోవచ్చు. ఆధార్‌కార్డులో తప్పు ఉంటే ఆధార్‌కార్డులో సరిచేయించుకోవాలి. జూన్ 30లోపు లింక్ చేయకపోయినా పాన్‌కార్డు చెల్లుబాటు అవుతుంది.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయిని జులై నుండి డిసెంబర్ వరకు ప్రసూతి సెలవులో వున్నారు. అక్టోబర్ నెలలో ఇంక్రిమెంట్ కలదు. ఇంక్రిమెంట్ ఇస్తారా?**
**- షేక్ సుబాని, కడప**

**జవాబు:** ఇంక్రిమెంట్ తేదీ నుండి సెలవులో ఉన్నప్పుడు సెలవు అనంతరము విధులలో చేరిన తేదీనుండి మాత్రమే ఆర్థిక లాభం వర్తించే విధంగా ఇంక్రిమెంట్ మంజూరు చేయబడుతుంది.

ప్రశ్న : **సర్వీస్‌రూల్స్ వలన ఏపి ఉపాధ్యాయులు ఉమ్మడి సర్వీస్ రూల్స్ పరిధిలోకి వస్తారు.**
**- పి.పావని, విశాఖపట్నం**

**జవాబు:** ప్రస్తుతము పంచాయితీరాజ్, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉమ్మడి సర్వీస్‌రూల్స్ పరిధిలోకి వస్తారు.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

**కాకినాడ :** ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరికి, విజయవాడలో ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులకు నిరసనగా ఎంఎంజి స్కూల్‌లో జరుగుతున్న ఆర్ఎంఎస్ఏ శిక్షణా తరగతులలో 'టీ' విరామ సమయంలో ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేయాలి, అక్రమ బదిలీలు రద్దుచేసి బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని, వెబ్‌కౌన్సిలింగ్ రద్దుపరచి మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని, పిఆర్‌సి అరియర్స్ చెల్లించాలని, హెల్త్‌కార్డులు అమలు చేయాలని, గురుకుల సిబ్బందికి పదవీ విరమణ వయస్సు 60 సం॥లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమానికి కె.నగేష్, సిహెచ్.వి.రమణ, వై. ప్రభాకరరావు (యుటియఫ్), బండి నూకరాజు (పిఆర్‌టియు), ఎన్ఎస్ఎస్ వెంకటేశ్వరరావు (ఎస్‌టియు), ఎ.రవిరాజా (పిఇటి అసోసియేషన్), కె.వి. రాఘవరావు (ఏపిటిఎఫ్), వై.టి.సామ్యూల్ రాజు (ఏపి ప్రభుత్వ గురుకుల పాఠశాలలు), ఎన్.శ్రీనివాస్ (సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల), ఉపాధ్యాయ సంఘాల నాయకులు నాయకత్వం వహించారు. ఎం.ఏడు కొండలు, జెవివి సుబ్బారావు, సిబిఎస్ ఇమ్మాన్యూల్ తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రాజోలు :**



మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం వద్ద ఫ్యాప్టో–జాక్టో ఆధ్వర్యంలో అసంబద్ధ బదిలీ ఉత్తర్వులకు నిరసనగా బదిలీ ప్రతులను దగ్ధం చేసి ఉపాధ్యాయులు నిరసన తెలియజేశారు. వెబ్‌కౌన్సిలింగ్ రద్దు చేయాలనీ, ఫెర్మాఫామెన్స్ ఇండికేటర్స్‌కు సంబంధించిన పాయింట్లు రద్దు చేయాలని, రేషనలైజేషన్ పేరుతో పాఠశాల మూసివేతను నిలుపుదల చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల గౌరవ అధ్యక్షులు చింతా దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కడలి రామ్‌కుమార్, అడబాల కాశీ విశ్వేశ్వరరావు, బిళ్ళ రాచయ్య, ఎస్‌టియు మండల అధ్యక్షులు కోరుకొండ శ్రీకాంత్ శర్మ, అల్లు శ్రీనివాస్, గెద్దాడ రాధాకృష్ణ, పిఆర్‌టియు అధ్యక్షులు కోరుకొండ సువర్ణరాజు, మండల ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### ప్రభుత్వ విడుదలచేసిన ఉపాధ్యాయుల బదిలీ జివో, రేషనలైజేషన్ జివోల దగ్ధం

పాఠశాలల మూసివేతకు నిరసనగా ఉపాధ్యాయుల బదిలీలలో అసంబద్ధత తొలగించాలని ఉపాధ్యాయ సంఘాలు ఎన్ని సార్లు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసినా స్పందించని ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ ఫ్యాప్టో మరియు జాక్టో పిలుపు మేరకు జూన్ 9న విజయవాడ లెనిన్ సెంటర్లో జివోలను దగ్ధం చేశారు. ఫ్యాప్టో ఛైర్మన్ పి.బాబురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉపాధ్యాయ బదిలీలు వేసవిలోనే జరపాలని, వెబ్‌కౌన్సిలింగ్ ను తీసివేయాలని, పాఠశాలల మూసివేతను ఆపివేయాలని ఎన్ని సార్లు ప్రాతినిధ్యం చేసినా స్పందించలేదని, ప్రభుత్వ విద్యారంగం పట్ల ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని ఉపాధ్యాయులు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు,ఎపిటిఫ్ నాయకులు, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, కృష్ణాజిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు ఎస్.పి.మనోహర్ కుమార్, కె.ఎ. ఉమామహేశ్వరరావు, జిల్లా యుటిఎఫ్ కోశాధికారి ఎ కృష్ణసుందరరావు, విజయవాడ సిటి కార్యదర్శి కె.మల్లిఖార్జునరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.లీల,జి.శాంతకుమారి పాల్గొన్నారు.

### ఫ్యాప్టో - జాక్టో నేతల అరెస్ట్‌పై నిరసన



విశాఖలోని విద్యాశాఖామంత్రిక్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు వెళ్లిన ఫ్యాప్టో జాక్టోనేతల అరెస్ట్‌కు నిరసనగా యుటిఎఫ్ ఆధ్వర్యాన విజయవాడలో జూన్ 11న నిరసన ప్రదర్శన నిర్వహించారు.బదిలీల జివోలను దగ్ధం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ బదిలీల్లో అవకతవకలను సరిచేయాలని , వెబ్ కౌన్సిలింగ్‌ను ఎత్తివేయాలని ప్రతిభా ఆధారిత పాయింట్లు తీసివేయాలని డిమాండ్ చేస్తూ నేతలు ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారని వారిని అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని, ప్రభుత్వ విధానాన్ని ఖండించాలని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి పిలుపునిచ్చారు.కృష్ణాజిల్లా ప్రధానకార్యదర్శి కె ఎ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలల రేషనలైజేషన్ ను నిలిపివేయాలని, వేసవిలో నిర్వహించవలసిన బదిలీలను నేటికీ నిర్వహించకపోవడం దారుణమని అన్నారు.కృష్ణాజిల్లా అధ్యక్షులు ఎస్.పి.మనోహర్ కుమార్ మాట్లాడుచూ వెబ్ కౌన్సిలింగ్ ను ఎత్తివేయాలని ఉపాధ్యాయ సంఘాలతో వెంటనే చర్చించి పాఠశాలల మూసివేతను ఆపివేయాలని ప్రభుత్వ విద్యను ప్రైవేటుపరం చేయాడానికి ప్రభుత్వ కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని,ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరించడాన్ని ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు బి.కనకారావు, జె.లెనిన్ బాబు, జనవిజ్ఞాన వేదిక కార్యకర్త సుమలతలతో పాటు 500 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నోటికి నల్లరిబ్బన్లు ధరించి నిరసన ప్రదర్శన



ఫ్యాప్టో జాక్టో పిలుపుమేరకు జూన్ 11న జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల పటమటలంకలోని కృష్ణాజిల్లా డిఇవో క్యాంపుకార్యాలయం ఎదుట నోటికి నల్లరిబ్బన్లు ధరించి ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఉపాధ్యాయులపట్ల, విద్యారంగం పట్ల ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ 500మందికిపైగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఈ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో, ఫ్యాప్టో ఛైర్మన్ పి.బాబురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉపాధ్యాయ బదిలీలు వేసవిలోనే జరపాలని, వెబ్‌కౌన్సిలింగ్ ను తీసివేయాలని, పాఠశాలల మూసివేతను ఆపివేయాలని ఎన్ని సార్లు ప్రాతినిధ్యం చేసినా స్పందించలేదని, ప్రభుత్వ విద్యారంగం పట్ల ప్రభుత్వాఇనికి చిత్త శుద్ది లేదని ఉపాధ్యాయులు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు,ఎపిటిఫ్ నాయకులు పాండురంగ వరప్రసాదరావు, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, కృష్ణాజిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు ఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు బి.కనకారావు, జె.లెనిన్ బాబు,జనవిజ్ఞానవేదిక కార్యకర్త సుమలత,తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

## ఉపాధ్యాయుల వేధిస్తున్న బదిలీల విధానం రద్దుచేయాలి



**మాచర్ల :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో-జాక్టో పిలుపు మేరకు మాచర్ల, వెల్దుర్తి, దుర్గి మండలాల సమావేశం జూన్ 19న మాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) జరిగినది. హేతుబద్ధీకరణ పేరుతో పాఠశాలలు మూసివేత, ఉపాధ్యాయ పోస్టుల రద్దు కారణంగా వేలాదిమంది విద్యార్థులు పాఠశాలకు దూరమౌతున్నారని, వెబ్‌కౌన్సిలింగ్, ఫెర్మామెన్స్ పాయింట్లు అనేవి అసంబద్ధంగా ఉన్నాయని వీటిని రద్దుచేసి మాన్యువల్‌గా పాతపద్ధతిలోనే కౌన్సిలింగ్ నిర్వహించాలని ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బసవలింగారావు డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి గాలిబ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని, 21వ తారీఖున జరిగే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ ముట్టడికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో మాచర్ల, వెల్దుర్తి, దుర్గి మండలాల యుటియఫ్, ఏపిటిఎఫ్, ఎస్‌టియు అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు ఎ.నాసరరెడ్డి, డి. ఏడుకొండలు, సిహెచ్.కుర్లయ్య, కె.కృష్ణారావు, టి.రాజశేఖర్, ఎస్.మధు సూదనరావు, వి.జె.ఫ్రాంక్లిన్, ఎస్.నాసరయ్య, బి.వి.శ్రీనివాసరావు, భాస్కర బాబు, షేక్‌సుభాని, మాణిక్యారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయుల సత్తా, ఆవేదన ప్రభుత్వానికి తెలిపేలా కదిలిరావాలని ఫ్యాప్టో విజ్ఞప్తి చేసింది.

## నల్లబ్యాడ్జీలతో నిరసన



**అచ్చెంపేట :** గుంటూరు జిల్లా జెడ్‌పిహెచ్, క్రోసూరునందు జూన్ 10న శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులందరు నిరసన కార్యక్రమం చేపట్టారు. అసంబద్ధంగా ఉన్న ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్‌ను రద్దు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలుగుతుందని, దీనికి నిరసనగా ఫ్యాప్టో-జాక్టో పిలుపుమేరకు యుటియఫ్ జిల్లా కార్యదర్శులు బి.నరసింహారెడ్డి, ఎ.నాగ కుసుమకుమారి ఆధ్వర్యంలో షెడ్యూల్ కాపీలను దగ్ధం చేశారు.

జూన్ 11న వెబ్‌కౌన్సిలింగ్‌కు, ప్రతిభ ఆధారిత పాయింట్లకు వ్యతిరేకంగా దశలవారీ కార్యక్రమంలో భాగంగా జెడ్‌పిహెచ్‌ఎస్ క్రోసూరు, శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులందరు నల్లబ్యాడ్జీలతో నోటికి నల్లరిబ్బెన్స్ కుట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్, ఎస్‌టియు తదితర సంఘాల నాయకులు, శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నెల్లూరు

## బదిలీల, రేషనలైజేషన్ జిఓలు దగ్ధం



రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలను విచక్షణారహితంగా మూసివేయ రాదని, వెబ్‌కౌన్సిలింగ్ పేరుతో ఉపాధ్యాయ బదిలీలను ప్రహసంగా మార్చ రాదని, ప్రామాణికత లేని ఫెరఫార్మెన్స్ పాయింట్లు బదిలీలతో ముడి పెట్ట రాదని ఫ్యాప్టో-జాక్టో పోరాటాలు, ప్రాతినిధ్యాలు చేయడంతో మంత్రి పిలిచి స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ మంత్రి హామీలకు సంబంధం లేకుండా బదిలీలు మరియు రేషనలైజేషన్ జిఓలు విడుదల చేయడంతో రాష్ట్ర ఫ్యాప్టో-జాక్టో పిలుపుమేరకు నెల్లూరు గాంధీబొమ్మ వద్ద జూన్ 9న జిఓలు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. "మంత్రి హామీలు అమలు చేయాలని, రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలు విచక్షణారహితంగా వేసేయరాదని, బదిలీలలో వెబ్‌కౌన్సిలింగ్ రద్దు చేయాలని, బదిలీలలో ఫురఫార్మెన్స్ పాయింట్స్ రద్దు చేయాలని" మంత్రి హామీలకు అనుగుణంగా మరల జిఓలు విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.తులసీరాంబాబు, ఎన్.నవకోటేశ్వరరావు, సహాధ్యక్షులు ఎస్.వి.సుబ్బా రావు, ఇతర ఫ్యాప్టో-జాక్టో నాయకులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో నిరసన




దశలవారీ పోరాటంలో భాగంగా జూన్ 11న నెల్లూరులో గాంధీబొమ్మవద్ద ఉపాధ్యా యులు నోటికి నల్లరిబ్బను ధరించి మౌన ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో 'ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించరాదని, అక్రమ అరెస్టులతో ఉద్య మాలను ఆపలేరని, మంత్రి హామీలు అమలు చేయాలని, రేషనలైజేషన్ ఆపాలని, వెబ్‌కౌన్సిలింగ్ రద్దు చేయాలని, ఫర్‌ఫార్మెన్స్ పాయింట్లు బదిలీలలో ఉండరాదని ప్లకార్డుల ద్వారా ప్రదర్శన చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.తులసీ రాంబాబు, ఎన్.నవకోటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు ఎన్.వి.సుబ్బా రావు, గౌరవాధ్యక్షులు ఎం.మస్తానయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు సిహెచ్.శ్రీహరి, డి.గోపాల్, ఫ్యాప్టో–జాక్టో నాయకులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## ప్రతిభా ఆధారిత పాయింట్లు రద్దు చేయాలి



ఉపాధ్యాయ బదిలీలలో వెబ్‌కౌన్సిలింగ్, ప్రతిభా ఆధారిత పాయింట్లు, రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేత, పాఠశాలల విలీనం, బదిలీలలో అసంబంధిత అంశాలను తొలగించాలని ఫ్యాప్టో–జాక్టో జూన్ 9వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బదిలీల షెడ్యూలు జిఓ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖమంత్రి, కమీషనర్ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయటానికి పూనుకోవటమే అన్నారు. విద్యాశాఖమంత్రి విశాఖపట్నంలో బదిలీలలో ఉన్న లోపాలపై ఉపాధ్యాయ సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఫ్యాప్టో– జాక్టో చెప్పిన సూచనలు అమలు చేస్తామనని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. విద్యాశాఖమంత్రి జిల్లాలో పర్యటిస్తే ఘెరావ్ చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యాప్టో–జాక్టో నాయకులు జివి నారాయణ రెడ్డి, బి.లక్ష్మిరాజ, యు.జయరామయ్య, ఎస్.రామమోహనరెడ్డి, ఏబి రామకృష్ణరాజు, ఎ.రఘునాథరెడ్డి, బి.సుబ్బారాయుడు, రామరాజు, సుదర్శన్, వేణుగోపాల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఇలియాస్‌భాషా, ఎం.హరినాథ్, బాలగంగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఇచ్చిన హామీలతో జిఓలు ఇవ్వాలి



ఫ్యాప్టో–జాక్టో ఉపాధ్యాయ సంఘాలతో జరిపిన చర్చలలో ఇచ్చిన హామీలతో బదిలీల షెడ్యూలు, జిఓలకు సవరణలు చేసి బదిలీల ఉత్తర్వులు ఇవ్వాలని అంబేద్కర్ సర్కిల్ ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నోటికి, చెవులకు నల్ల రిబ్బన్స్ ధరించి ఫ్యాప్టో–జాక్టో నాయకులు జూన్ 10న మౌన ప్రదర్శన నిర్వహించారు. ఫ్యాప్టో–జాక్టో ప్రదర్శనలకు విద్యాశాఖామంత్రి మరియు కమీషనర్ స్పందించకపోవటం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఉపా ధ్యాయుల బదిలీలకు సంబంధించి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని బదిలీలలో ఉన్న అసంబద్ధ నిర్ణయాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బదిలీలలో వెబ్‌కౌన్సిలింగ్ విధానాన్ని రద్దు, ప్రతిభా ఆధారిత పాయింట్లు, రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేత ఆపేవరకు ఫ్యాప్టో–జాక్టో ఐక్యఉద్యమాలు నిర్వహి స్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జివి నారాయణ రెడ్డి, బి.లక్ష్మిరాజ, యు.జయ రామయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, ఏబి రామకృష్ణంరాజు, ఎస్.రామమోహన్ రెడ్డి, జి.శ్రీనివాసులు, ప్రసాద్‌రెడ్డి, ఎం.శివార్జున, పి.చంద్రశేఖర్, పివి రామిరెడ్డి, వై.రవికుమార్, బాలగంగిరెడ్డి, ఖాదర్‌భాషా, వెంకటసుబ్బయ్య, సిహెచ్.శ్రీనివాసులు, బాలయ్యరెడ్డి, కె.చెంచిరెడ్డి, బి.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా ...."ఐక్యఉపాధ్యాయ"**, యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారివీధి, గవర్నరుపేట, విజయవాడ– 520002.

**E-Mail** : **ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

# డిఇఓ కార్యాలయాల ముట్టడి

## శ్రీకాకుళం జిల్లా

### ప్రభుత్వ నిరంకుశత్వానికి నిరసనగా డిఇఓ కార్యాలయం ముట్టడి



రాష్ట్ర ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రంలో ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలను మూసివేయడాన్ని, అసంబద్ధంగా ఉన్న బదిలీల్లో ఫెరఫార్మెన్స్ పాయింట్స్ కొనసాగించ డాన్ని, ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనలకు గురిచేస్తున్న వెబ్‌కౌన్సిలింగ్ అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా జూన్ 21న ఫ్యాప్టో–జాక్టో ఆధ్వర్యంలో 3000మంది ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ) కార్యాలయాన్ని ముట్టడించారు.

ఈ సందర్భంగా ఫ్యాప్టో–జాక్టో నాయకత్వం పికెటింగ్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసివేయరాదని, ఉపాధ్యాయుల బదిలీల్లో వున్న అసంబద్ధమైన ఫెరఫార్మెన్స్ పాయింట్స్ రద్దు చేయాలని, వెబ్‌కౌన్సిలింగ్‌ను రద్దు చేసి మాన్యువల్ కౌన్సిలింగ్‌ను అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యల పరిష్కారంలో మొండి వైఖరిని, నిరంకుశ వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు.

స్పందించకుంటే జూన్ 23న 'ఛలో అమరావతి' కార్యక్రమంతో విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద జరిగిన ముట్టడి కార్యక్రమానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ అధ్యక్షత వహించారు. పికెటింగ్‌లో ఫ్యాప్టో రాష్ట్ర కార్యదర్శి సామల సింహాచలం, పిఆర్‌టియు రాష్ట్ర సహాధ్యక్షులు బైరి అప్పారావు, ఏపిటిఎఫ్ 1938 రాష్ట్ర సహాధ్యక్షులు సన్నశెట్టి రాజశేఖర్, ఏపిటిఎఫ్ 257 రాష్ట్ర కార్యదర్శి డి.సరస్వతి, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోత ధర్మారావు, ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి పేడాడ ప్రభాకర్, హెడ్‌మాస్టర్ సంఘం జిల్లా అధ్యక్షులు పేడాడ దాలినాయుడు, ఆపస్ జిల్లా ప్రధానకార్యదర్శి పి. రవిప్రసాద్, ఎల్‌ఎఫ్ఎల్ హెచ్‌ఎం రాష్ట్ర అధ్యక్షులు బలివాడ ధనుంజయ రావు, ఎస్ఎల్‌టిలు జిల్లా అధ్యక్షులు పి.వసంతరావు, ఆర్‌యుపిపి జిల్లా అధ్యక్షులు జి.మల్లేశ్వరరావు, ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతల దుర్గారావు, పిఇటి పిడి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి.రమణ, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ సిబ్బందిని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.ప్రభాకరరావుని ఉద్యమకారులు అడ్డుకొని కార్యాలయంలోకి పోకుండా నిలువరించారు.

కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పి.రాజశేఖర్, కె.భాను మూర్తి, బలరాం, ఎస్‌వి రమణ, పేడాడ కృష్ణారావు, రెడ్డి మోహనరావు, టెంక చలపతిరావు, టి.ఆనందరావు, అచ్చుతరావు, కె.పద్మావతి, కె.డేనియల్, అప్పలరాజు, మజ్జి మురళీ, జానకీరాం, ప్రసాదరావు, నాగరాజు, రాంగోపాల్, కె.కామేశ్వరరావు, సూర్యనారాయణ, శివరామ ప్రసాద్, వాగ్దేవీ, బి.శ్రీరామమూర్తి, ఎస్.కిశోర్‌కుమార్, బి.రవికుమార్, వి.హరిశ్చంద్రుడు, హరి ప్రసన్న, బాలకృష్ణ, గౌరినాయుడు, కవిటి పాపారావు తదితరులు నాయకత్వం వహించారు.

## విజయనగరం జిల్లా

### ఫ్యాప్టో-జాక్టో ఆధ్వర్యంలో జయప్రదంగా జరిగిన డిఇఓ కార్యాలయం ముట్టడి



విజయనగరం జిల్లాలో జూన్ 21న ఫ్యాప్టో–జాక్టో ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయం ముట్టడి జరిగింది. జిల్లా నలుమూలల నుండి 2500మంది ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముట్టడిలో పాల్గొన్నారు. యుటియఫ్ సంఘం నుండి వచ్చిన వారిలో పెద్ద సంఖ్యలో మహిళా టీచర్లు పాల్గొనడం విశేషం. ప్రొటెస్ట్ చేయడంలో మహిళా టీచర్లు మంచి పాత్ర పోషించారు. వెబ్‌కౌన్సిలింగ్ రద్దు చేయాలని, ఫెరఫార్మెన్స్ పాయింట్లు రద్దు చేయాలని, రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేత ఆపాలని అన్ని సంఘాల నాయకులు పోరాట కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కలెక్టరు కార్యాలయం లోపల భాగంలో డిఇఓ కార్యాలయం ఉన్న కారణంగా వెళ్లనీయకుండా కలెక్టరేట్ బయట గేట్‌ల వద్దనే 2 గంటల సమయం నిరసన చేశారు. ఉపాధ్యాయులు ఒక్కటవ గేటును తోయడంతో గేట్లు విరిగి పోయాయి. డిఇఓను కార్యాలయం లోపలకు పోనివ్వకుండా అడ్డుకున్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు కె. విజయగౌరి, ఎ.శివవర్మ, కె.శ్రీనివాస్, కె.శేషగిరి, ఎస్.మురళీమోహన్, పి.మధు, వై.స్వామినాయుడు, ఎం.కృష్ణారావు, ఎం.అప్పలనాయుడు, వి.ప్రసన్నకుమార్, పి.లక్ష్మణ, జి.పార్వతి – ఏపిటిఎఫ్ నుండి ఎ.సదాశివ రావు, డి.ఈశ్వరరావు, జెసి రాజు, పిఆర్‌టియు నుండి ఎ.సూర్యనారాయణ, గోపాలపట్నాయక్, హెచ్‌ఎం అసోసియేషన్ నుండి బి.జోగినాయుడు, బుకారి బాబు, ఎస్‌టియు నుండి పి.జోగారావు, గోవిందరావు, ఆపస్ నుండి రామమోహనరావు, ఎస్‌సి, ఎస్‌టి నుండి పైడిరాజు, అమర్‌నాథ్, ఆప్టా నుండి గణపతిరావు, బి.రాములు పాల్గొన్నారు. నాయకత్వంపై కేసులు బనాయించారు. మొత్తం పోరాటం ఉపాధ్యాయ ఉద్యమాన్ని ప్రభావితం చేసింది.

పశ్చిమగోదావరి జిల్లా

## పశ్చిమలో వెబ్ కౌన్సిలింగ్ & ఫెర్ఫార్మెన్స్ రద్దుకై కదం తొక్కిన ఉపాధ్యాయులు



ఉపాధ్యాయుల బదిలీలలో వెబ్ కౌన్సిలింగ్ విధానం వద్దని ఫెర్ఫార్మెన్స్ పాయింట్లు విధానాన్ని విరమించాలని, పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఫ్యాప్టో, జాక్టో పిలుపు మేరకు జూన్ 21న పశ్చిమ గోదావరి జిల్లాలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు డిఈవో కార్యాలయాన్ని ముట్టడించారు. విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఉపాధ్యాయ సంఘాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు మాన్యువల్ పద్ధతిలో చేయాలని, ఫెర్ఫార్మెన్స్ పాయింట్లు ఎత్తివేయాలని, పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డిఈవో కార్యాలయ రెండు గేట్లను మూసివేసి సిబ్బందిని ఎవరిని లోపలికి అనుమతించలేదు.

ధర్నాను ఉద్దేశించి ఫ్యాప్టో కో చైర్మన్ పి.పాండురంగ వరప్రసాద్, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తి లు మాట్లాడారు.

సుమారు 4 గంటలు పాటు జరిగిన ధర్నా కార్యక్రమాన్ని అణచివేసేందుకు పోలీసులు ఫ్యాప్టో కో చైర్మన్ పి.పాండురంగ వరప్రసాద్, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీలను అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు. వెంటనే ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ప్రతిఘటించారు. తొపులాట మధ్య వారిని అరెస్టు చేయగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తిలు ముట్టడికి నాయకత్వం వహించి డిఈవో కార్యాలయం తెరుచుకోకుండా కార్యక్రమాన్ని కొనసాగించారు. అనంతరం మిగిలిన కొందరిని అరెస్టు చేయగా ఉపాధ్యాయ నాయకులను, ఉపాధ్యాయులను అరెస్టులను ఉపాధ్యాయులు ఖండిస్తూ డిఈవో కార్యాలయం నుండి 3వ పట్టణ స్టేషన్ వరకు వేలాది మంది ఉపాధ్యాయులు ర్యాలీగా భారీ ప్రదర్శన నిర్వహించారు. అరెస్టు అయిన నాయకులను విడుదల చేయాలని లేకుంటే తమను కూడా అరెస్టు చేయాలని ఉపాధ్యాయులు స్టేషన్ ఎదుట పెద్ద పెద్దగా నినాదాలు చేశారు. అనంతరం సొంతపూచికత్తుపై విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సుమారు 2100 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయులు ఎక్కువ మంది హాజరయినారు.

తూర్పుగోదావరి జిల్లా

## వైఖరి మార్చుకోకపోతే కౌన్సిలింగ్‌ను బహిష్కరిస్తాం డి.ఇ.ఓ కార్యాలయం ముట్టడిలో ఐ.వి.

ఫ్యాప్టో మరియు జాక్టోల సంయుక్త ఆధ్వర్యములో పిలుపు మేరకు తూర్పుగోదావరి జిల్లా కాకినాడ డి.ఇ.ఓ కార్యాలయం ముట్టడి జూన్ 21వ తేదీన జరిగింది. యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు శిబిరానికి అధ్యక్షత వహించారు. యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు జె.ఏ.సి సెక్రటరీ జనరల్ ఐ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన దొడ్డిదారి బదిలీలను ఏ ప్రతిభ ఆధారంగా చేశారని ప్రశ్నించారు. సమన్యాయంలేని ప్రతిభ ఆధారిత పాయింట్లను తొలగించవలసిందేనని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాలన్నీ ముక్త కంఠంతో వెబ్ కౌన్సిలింగ్ వద్దని చెబుతున్నా అదే చేస్తామని చెప్పడం ప్రజాస్వామికం కాదన్నారు.




రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేతను రద్దు చేయాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకై మలివిడత చలో అమరావతి కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తామన్నారు. అప్పటికీ ప్రభుత్వం సానుకూలంగా లేని పక్షంలో మొత్తం బదిలీల కౌన్సిలింగ్‌నే బహిష్కరిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మధ్యాహ్నం 1గంట వరకు డి.ఇ.ఓ, ఆర్.జె.డి, యస్.యస్.ఏ కార్యాలయాలు తెరుచుకోలేదు. తదుపరి డి.ఇ.ఓ కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్, జిల్లా బాధ్యులు జి.ప్రభాకరవర్మ, టి.కామేశ్వరరావు, ఫ్యాప్టో మరియు జాక్టో భాగస్వామ్య సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

కృష్ణా జిల్లా

## విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించిన ఫ్యాప్టో



మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి నాయకత్వంలో జూన్ 21న ఉపాధ్యాయులు ముట్ట డించారు. అంతకముందే ఉపాధ్యాయులు కార్యాలయంలోకి రాకుండా పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసినారు. అయినను ఉపాధ్యా యులు లెక్కచేయకుండా కార్యాలయానికి వచ్చే మూడు రోడ్డు మార్గాలను దిగ్బంధంచేశారు. ఒకదశలో ఉపాధ్యాయులు కార్యాలయంలోనికి ప్రవేశించడానికి ప్రయత్నించగా పోలీసులు లాఠీచార్జ్ నిర్వహించి ఫ్యాప్టో నాయకత్వాన్ని ఉపాధ్యాయులను అరెస్టు చేయడం జరిగింది. అనేకమంది ఉపాధ్యాయుల ను అరెస్టు చేసి మచిలీపట్నంలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లకు తరలించినారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

పి.బాబురెడ్డి, రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, ఏపిటిఎఫ్, డిటిఎఫ్, ఎస్‌టియు, పిఇటి, పిఆర్‌టియు తదితర సంఘాల నాయకులను పోలీస్ స్టేషన్లలో ఉపాధ్యాయులనుద్దేశించి ప్రసంగించారు. యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.పి.మనోహర్‌కుమార్, కె.ఏ.ఉమామహేశ్వరరావు, కోశాధికారి ఎ.కష్ణసుందరరావు, సహాధ్యక్షులు ఎంఎస్‌సి రాజు, జె.లెనిన్ బాబు తదితర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### వెబ్‌కౌన్సిలింగ్, పెర్‌ఫార్మెన్స్ పాయింట్లు రద్దు కోరుతూ అట్టుడికిన డిఇఓ కార్యాలయం



ఉపాధ్యాయ బదిలీల్లో పెర్‌ఫార్మెన్స్ పాయింట్లు, వెబ్‌కౌన్సిలింగ్ రద్దు చేయాలనే డిమాండ్‌తో ఫ్యాప్టో–జాక్టో ఇచ్చిన పిలుపు మేరకు జూన్ 21న గుంటూరు జిల్లాలో డిఇఓ కార్యాలయం ముట్టడి దిగ్విజయంగా జరిగింది. డిఇఓ కార్యాలయ ప్రాంగణాన్ని ఉపాధ్యాయులు ముంచెత్తారు. దాదాపు 5వేలమంది వరకు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఇందులో మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్ర ఫ్యాప్టో కోశాధికారి శౌరిరాయలు మాట్లాడుతూ ప్రభుత్వం మొండిగా వ్యవహరించిన పర్యవసానంగా ఈ రోజు ఉపాధ్యాయులు రోడ్డునపడే పరిస్థితి వచ్చిందన్నారు. ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యాశాఖామంత్రి కనీసం రెండు గంటలు సమయం కేటాయించినా ఉపాధ్యాయుల అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలు ఏ మాత్రం పట్టించుకోని మంత్రి అవసరం లేదని, ఆయనను విద్యాశాఖ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ఫ్యాప్టో కో–చైర్మన్ జోసెఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ ఇప్పటికి అనేక పర్యాయాలు విద్యాశాఖ డైరెక్టర్, కార్యదర్శి, మంత్రులతో మాట్లాడినా ఏమీ ఫలితం లేదని, ఇప్పటికైనా ఈ సమస్యలు పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని అన్నారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం కావాలనే విద్యారంగాన్ని గందరగోళానికి గురిచేసి మొత్తం ప్రభుత్వ విద్యావ్యవస్థను సర్వనాశనం చేసే ఆలోచనతోనే చేస్తున్నారన్నారు. అర్థంపర్థంలేని ఉత్తర్వులు విడుదల చేస్తూ ఉపాధ్యాయులను అలజడికి గురిచేశారన్నారు. ప్రధానంగా వెబ్‌కౌన్సిలింగ్, పెర్‌ఫార్మెన్స్ పాయింట్లు రద్దు చేసేవరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఏపిటిఎఫ్ (257) రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాశాఖ డైరెక్టర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించడం, దానిని చూస్తూ ఊరుకోవడం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే ఆలోచనలో భాగం తప్ప మరోటి కాదన్నారు.

హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఐ.రవీంద్రబాబు మాట్లాడుతూ ఇలాంటి ఉద్యమం జరగడానికి కమీషనర్ ఒంటెద్దు పోకడే కారణమన్నారు. విద్యాశాఖామంత్రికి ఏమీ పట్టడం లేదన్నారు.

ఉపాధ్యాయులు, ఫ్యాప్టో–జాక్టో నాయకులంతా ముక్తకంఠంతో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సంధ్యారాణిని, విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాస రావును తొలగించాలని నినదించారు. విద్యాశాఖలో గందరగోళానికి దారితీసే విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వానికి ఏ రకమైన పెర్‌ఫార్మెన్స్ పాయింట్లు ఇవ్వాలని నిలదీశారు.

ఈ ముట్టడి కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, ఎస్‌టియు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.వి.శ్రీనివాసరావు, ఎస్.రామచంద్రయ్య, ఏపిటిఎఫ్ (257) అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.బసవలింగారావు, ఎస్‌డి చాంద్‌బాషా, ఏపిటిఎఫ్ (1938) జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.వి. ప్రసాద్, జె.విజయానంద్, డిటిఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.ప్రసాద్, ఎస్‌కె ఫైజుల్లా, హెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు జె.రవీంద్రబాబు, ఆర్‌యుపిపి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.సాంబయ్య, ఖాదర్, పిఇటి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సివిఎస్ మణి, శ్రీనివాసరెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం ప్రధానకార్యదర్శి బాబురావు, ఏపిపిటిఏ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఏసివి గుర్వరెడ్డి, ఎం.సుబ్బారావు, జిల్లాలోని వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరయ్యారు.

**నెల్లూరు**

### డిఇఓ కార్యాలయం దిగ్బంధనం విజయవంతం



రాష్ట్ర ఫ్యాప్టో–జాక్టో పిలుపుమేరకు నెల్లూరు జిల్లాలో జూన్ 21న డిఇఓ కార్యాలయాన్ని దిగ్బంధనం చేయడం జరిగింది. జిల్లా సంచాలకుల నుండి ప్రత్యేక వాహనాలు, బస్సులు, రైళ్ళలో వేలాదిమంది ఉపాధ్యాయులు డిఇఓ కార్యాలయం రద్దుకు చేరుకుని ఆ రోడ్డునంతటిని బ్లాక్ చేసి డిఇఓ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. వేలాదిగా తరలివచ్చిన ఉపా ధ్యాయులను చూసి డిఇఓ కార్యాలయం తాళాలు తీసుకునేందుకు కూడా ప్రయత్నం జరగలేదు. రేషనలైజేషన్, వెబ్‌కౌన్సిలింగ్ మరియు ఫెరఫార్మెన్స్ పాయింట్స్‌కు వ్యతిరేకంగా ఉపాధ్యాయులతో ఆ ప్రాంతమంతా మార్మోగి పోయింది. తదనంతరం డిఇఓ కార్యాలయం నుండి ఉపాధ్యాయులంతా కెవిఆర్ పెట్రోల్ బంక్ వరకు ర్యాలీచేసి అక్కడే రాస్తారోకో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా పంతానికి పోకుండా ఉపాధ్యాయ

సంఘాలతో చర్చించి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ సంఘాల పోరాటాలకు అండగా వుంటానని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి మాట్లాడుతూ విద్యా శాఖమంత్రి నిర్లక్ష్య, డైరెక్టర్ ఏకపక్ష ధోరణి వల్ల ఉపాధ్యాయులు వీధిన పడ్డారని, ఇప్పటికైన మంత్రి హామీలు నిలబెట్టుకోవాలని, ఎన్నికల్లో చెప్పినట్లుగా విద్యావ్యవస్థని కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.తులసీరాంబాబు, ఎన్.నవకోటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు, సీనియర్ నాయకులు కె.పరంధామయ్య, సిహెచ్.శ్రీహరి, సి.చంద్రశేఖర్, ఫ్యాప్టో–జాక్టో నాయకులు సుమారు 3000మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

**బదిలీల్లో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై యుద్ధం**



ఉపాధ్యాయ బదిలీల్లో ప్రతిభా ఆధారిత పాయింట్లు రద్దు, వెబ్‌కౌన్సిలింగ్ విధానం రద్దు, రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేత ఆపాలని ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయి తగ్గింపు నిలపాలని ఫ్యాప్టో–జాక్టో సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున హాజరయి జూన్ 21న విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని 'దిగ్బంధనం' చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరకుంశ పాలనపై యుద్ధం ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఫ్యాప్టో–జాక్టో నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలలో అసంబద్ధమైన, అశాస్త్రీయమైన అక్రమాలకు తావిచ్చే ప్రతిభా ఆధారిత పాయింట్లు రద్దు చేయాలని ఉపాధ్యాయ లోకమంతా నిరసిస్తూ ఉంటే విద్యాశాఖ కమీషనర్, విద్యాశాఖమంత్రి, బదిలీలు ఏకపక్షంగా నిర్వహించాలనుకోవడం నిరంకుశ పాలనకు నిదర్శనమే అన్నారు.

2005–06 విద్యా సంవత్సరం ప్రారంభించిన రేషనలైజేషన్ ప్రక్రియతో వేలాది పాఠశాలలు, ఉపాధ్యాయ పోస్టులు రద్దు కాబడ్డాయని. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయటానికి ఈ రేషనలైజేషన్ ప్రక్రియ పాలకులు, విద్యాశాఖాధికారులు ముందుకు తెచ్చారని ఆరోపించారు. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఉన్న విద్యార్థులకు విద్యనందించటం ప్రభుత్వ బాధ్యతనన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలను రేషనలైజేషన్ పేరుతో ప్రాథమిక పాఠశాలలుగా తగ్గించటాన్ని ఆపాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయుల బదిలీల్లో అసంబద్ధమైన ప్రతిభా అధారిత పాయింట్లు వద్దు, వెబ్‌కౌన్సిలింగ్ రద్దు, రేషనలైజేషన్ ఆపే వరకు పోరాటం చేస్తామన్నారు. జూన్ 3న జరిగే 'చలో అమరావతి'కి వేలాదిమంది ఉపాధ్యాయులు తరలి రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖామంత్రి, విద్యాశాఖ మొండి వైఖరి విడనాడి ఫ్యాప్టో–జాక్టో భాగస్వామ్య సంఘాలు మరియు ఎమ్మెల్సీలతో చర్చించి బదిలీల జిఓలలో లోపాలు సవరించాలన్నారు. ఈ దిగ్బంధనం కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యాప్టో–జాక్టో నాయకులు జి.వి.నారాయణరెడ్డి, బి.లక్ష్మిరాజ, ఎస్.వి.సుబ్బరాజు, యు. జయరామయ్య, ఎం.క్రిష్ణయ్య, ఎం.విజయ్‌కుమార్, పి.వెంకట్రామిరెడ్డి, ఎస్.రామమోహన్‌రెడ్డి, రామసుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

**జూన్ 21న డిఇఓ కార్యాలయం ముట్టడి**



రాష్ట్ర ఫ్యాప్టో–జాక్టో పిలుపుమేరకు జూన్ 21న అనంతపురం జిల్లాలో 2500 ఉపాధ్యాయులు పట్టణములోని అర్బ్ కళాశాలను బంద్ చేయించి, ఆ తర్వాత డిఇఓ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. డిఇఓని ఘెరావ్ చేసి దాదాపు 2 గం॥ల వరకు కదలకుండా చేశారు.

ఈ ముట్టడి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ డా॥ ఎం.గేయానంద్ హాజరై సంఘీభావం తెల్పారు. ఈ సందర్భంగా గేయానంద్ మాట్లాడుతూ 2 నెలలుగా ఉపాధ్యాయుల బదిలీలపై మానసికంగా నలిగిపోతున్నారన్నారు. ఆ ఆక్రోశం బాధతోనే ఈ రోజు వేలాదిగా డిఇఓ కార్యాలయాన్ని ముట్టడించారన్నారు. అధికారులు నియంతల్లా వ్యవహరిస్తూ ఇష్టమొచ్చినట్లు మార్గదర్శకాలను మారుస్తున్నారని రాబోవు రోజుల్లో ఉపాధ్యాయులు తగిన విధంగా బుద్ధి చెప్పాలని పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ఫెరఫార్మన్స్ పాయింట్లతోనే బదిలీలు అంటున్న ఈ ప్రభుత్వానికి, '0' ఫెరఫార్మన్స్ పాయింట్లు వస్తాయన్నారు. మార్గదర్శకాలు అసంబద్ధంగా వున్నాయని, వాటిని వెంటనే మార్చాలని ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుధాకర్, రమణయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం బదిలీల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని, పాఠశాలల ప్రారంభ సమయంలో ఉపాధ్యాయులు చదువుపై దృష్టి పెట్టకుండా చేసి, బదిలీలు చేపట్టి విద్యావ్యవస్థను నాశనం చేస్తోందని మండిపడ్డారు.

జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు, కోశాధికారి జయచంద్ర, కార్యదర్శులు కోటి, ఈశ్వరయ్య, మారుతీ శ్రీనివాస్, మారుతి, రామప్ప చౌదరి, రూత్, సూర్యనారాయణ, రవీంద్రనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సరళ తదితరుల ఆధ్వర్యంలో దాదాపుగా 600మంది యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫ్యాప్టో–జాక్టో సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లాల కార్యవర్గ సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### మంత్రి మాట నిలబెట్టుకోవాలి




వెబ్‌కౌన్సిలింగ్ రద్దు చేస్తామని, ఫెర్మాఫామెన్స్ పాయింట్స్ తీసివేస్తామని విద్యామంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. జూన్ 11న శ్రీకాకుళం ఎన్జీఓ హోంలో యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఐ.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ప్రతిష్టకు పోయి బదిలీలను ప్రహసనంగా మార్చిందని ఎద్దేవా చేశారు. రేషనలైజేషన్ పేరిట ప్రభుత్వ బడులను మూసివేయడం తగదని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ప్రభుత్వ బడుల రక్షణకోసం ప్రజలతో కలసి ఉద్యమిస్తామని ఐ.వి. హెచ్చరించారు. 10వ పిఆర్‌సి, 10 నెలల బకాయిలు, 2 విడతల డిఏను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర జెఏసి తరపున డిమాండ్ చేస్తున్నట్లు జెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు తెలిపారు. సిపిఎస్ రద్దు కోసం యుటియఫ్‌గా స్వతంత్రంగాను, ఐక్య ఉద్యమాల ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ ఈ సంవత్సరం యుటియఫ్ మహాసభ అన్ని మండల, పట్టణ, రాష్ట్ర స్థాయిల్లో మహాసభల నిర్వహణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలలో ప్రభుత్వ విద్యారంగ రక్షణ కోసం, ఉపాధ్యాయ సంక్షేమం కోసం తీర్మానాలు చేసి భవిష్యత్ ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తుందని, మహాసభలలో ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర కార్యదర్శి నివేదికను ప్రవేశ పెడుతూ టీచర్ల జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్ (జెడ్‌పిపిఎఫ్) నిధులు ఏమయ్యాయో తెలియని ఆందోళనకర పరిస్థితులు వున్నాయని, పిఎఫ్ ఆన్‌లైన్ సత్వరం పూర్తి చేయాలని, పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూన్ 26న జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని నిర్ణయాన్ని ప్రకటించారు. సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిశోర్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.కామేశ్వరరావు, జి.రామలక్ష్మి, జిల్లా కోశాధికారి పి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు ఎస్.జగదీశ్వరరావు, డి.ప్రకాశరావు, కె.వి.శ్రీరామమూర్తి, బి.విజయకుమారి, కె.చంద్రరావు, ఎపి మోడల్ స్కూల్స్ ఫెడరేషన్ నాయకులు బి.సురేష్, రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు చర్చలలో పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### పాఠశాలల మూసివేతను ఆపండి

### సిపిఎస్ విధానం రద్దు అయ్యేంతవరకు పోరాటం


స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జులై 4న జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షత జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ బదిలీలు, రేషనలైజేషన్ జిఓలపై ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యాశాఖామంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయనందుకే పోరాటాలు అనివార్యమయ్యాయని అన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దుకోసం జూన్ నెల నుండి సెప్టెంబర్ వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ రేషనలైజేషన్ ఈ యేడాది చేపట్టమని ముఖ్యమంత్రి, మంత్రులు మాట తప్పారని అన్నారు. 2500 పాఠశాలలు మూతపడితే 40,000పై చిలుకు పిల్లలు విద్యకు దూరం అవుతారని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ కోసం, పాఠశాలల మూసివేత ఆపడం కోసం సంఘం చేసిన పోరాటాలను గుర్తు చేశారు. విద్యారంగాన్ని కాపాడుకోవడానికి భవిష్యత్ ప్రణాళికలను ప్రకటించారు. జిల్లాలో పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. సంఘ కర్తవ్యాలపై నివేదికను ప్రవేశపెట్టారు.

ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, సహాధ్యక్షులు ఎస్.మురళీమోహన్, జి.నిర్మల, కోశాధికారి రమేష్‌పట్నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిరియాల కృష్ణారావు, జిల్లాకార్యదర్శులు ఎ.సత్యశ్రీనివాస్, ఎన్.శ్రీరాములు, టి.రమేష్, జి.పార్వతి, పి.లక్ష్మణరావు, జి.వెంకటరావు, జి.వెంకట నాయుడు, వై.స్వామినాయుడు, పి.శ్రీనివాసరావు, పి.మధుసూదనరావు, వి.ప్రసన్నకుమార్, ఎం.అప్పలనాయుడు, 34 మండలాలు, 4 పట్టణాల నుండి ప్రధాన నాయకత్వం పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సమావేశం



జూన్ 10వ తేదీన కాకినాడ యు.టి.ఎఫ్ హోమ్ నందు జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బదిలీలలో పెర్ పార్మెన్స్ పాయింట్లను వ్యతిరేకిస్తున్నామని, వెబ్ కౌన్సిలింగ్ రద్దు చేసేవరకు పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రేషనలైజేషన్‌లో భాగంగా పాఠశాలల మూసివేతపై ప్రజలలో చైతన్యం కలిగించాలన్నారు.

సంఘానికి నిర్మాణం ముఖ్యమన్నారు. సభ్యత్వ క్యాంపెయిన్ నిబంధనావళిని అనుసరించి సకాలంలో పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. జనరల్ ఫండ్ వసూలులో జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నదని, దానిని మరింత పెంచేందుకు కృషిచేయాలని అన్నారు. పత్రిక క్యాంపెయిన్‌లో కూడా జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. బదిలీలు, రేషనలైజేషన్‌కి సంబందించిన నియమ నిబంధనలను రాష్ట్ర కార్యదర్శి కె.యస్.యస్. ప్రసాద్ అవగాహన కల్పించారు. సంఘ కార్యకలాపముల నివేదికను జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, ఆర్థిక నివేదికను కోశాధికారి కె.వి.ప్రసాద్‌బాబు, కుటుంబ సంక్షేమ పథకం నివేదికను పథకం కార్యదర్శి సిహెచ్.వి.రమణ, పత్రిక నివేదికను కన్వీనర్ ఐ.ప్రసాదరావులు ప్రవేశపెట్టారు. నివేదికలపై మండల/ పట్టణ/ నగర శాఖల బాధ్యులు చర్చించి ఆమోదించారు. జిల్లా బాధ్యులు జోగా అప్పారావు, ఎన్. అరుణకుమారి, యస్.జ్యోతిబసు, యం. విజయగౌరి, జె.సత్యనారాయణ, జి.అప్పలనాయుడు, ఎ.షరీఫ్, చలపతి, సోనీ, పెంకే వెంకటేశ్వరరావు, ఆర్.వి.రమణమూర్తి, వి.చంద్రశేఖరరావులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### బదిలీలను వెంటనే చేపట్టాలి




యుటియఫ్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్ కుమార్ అధ్యక్షతన విజయవాడ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో జూన్ 25న జరిగింది. ప్రభుత్వం ఫ్యాప్టో-జాక్టోలతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని వెంటనే అమలుపర్చి బదిలీలు జరపడానికి తక్షణమే కార్యాచరణ ప్రకటిం చాలని జిల్లా కార్యవర్గ సమావేశం కోరింది. జిల్లా ప్రధానకార్యదర్శి కెఏ ఉమామహేశ్వరరావు ప్రవేశ పెట్టిన నివేదికను కార్యవర్గం ఆమోదించింది. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కోశాధికారి సంజీవ రెడ్డి, ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావులు ఈ సమావేశంలో పాల్గొని జిల్లా ఉ ద్యమాన్ని, నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి అనేక సూచనలు చేశారు. జిల్లాలో రేషనలైజేషన్ త్వరగా పూర్తిచేయాలని, ఫెర్మాఫామెన్స్ నమోదు చేయని మండలాలు పాఠశాలల్లో నమోదు అయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని. సరైన ఖాళీల వెకేన్సీలు, 8 సం॥ల వెకేన్సీలు, రేషనలైజేషన్ వెకేన్సీలు, కేటగిరీ-4 ప్రాంతాలను వెంటనే ప్రకటించాలని కోరారు. బదిలీలు, రేషనలైజేషన్ పారదర్శకంగా నిర్వహించటానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ సమావేశం జిల్లా సహాధ్యక్షులు ఎంఎస్‌సి రాజ్, కె.భగీరధీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పలు మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### పాఠశాలల మూసివేత తగదు




రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం తగదని ప్రభుత్వానికి యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా యుటియఫ్ కార్యవర్గ సమావేశం జూన్ 25న యుటియఫ్ కార్యాయలంలో కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రేషనలైజేషన్ అంటేనే పాఠశాల మూసివేత అనే భావన ఏర్పడుతుందని విమర్శించారు. ప్రాథమిక విద్య కూడా ప్రైవేట్‌మయం అవుతుందని దీనికి కారణం ఎవరనే దానిమీద చర్చకంటే పాఠశాలలను బ్రతికించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభమయినా ఇంతవరకు 100% పాఠ్య పుస్తకాలు ఇవ్వలేని ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల పేరుతో విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్నదని విమర్శించారు. పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు చేసిన పోరాటం ఫలితంగా వెబ్‌కౌన్సిలింగ్ రద్దు చేయించుకొన్నామని ఈ పోరాటస్ఫూర్తిని భవిష్యత్‌లో కొనసాగిం చాలని కోరారు. 22 రాత్రి విద్యాశాఖామంత్రితో జరిగిన చర్చల సారాంశాన్ని జిఓ రూపంలో ఇచ్చి బదిలీలను వెంటనే చేయాలని కోరారు.

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి పోరాట ఫలితంగా ఉమ్మడి సర్వీస్‌రూల్స్ సాధించుకున్నామని, ఈ సర్వీస్ రూల్స్ అమలు కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలని కోరారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో సమాంతర మీడియం నిర్వహిస్తామని చెప్పిన మున్సిపల్‌మంత్రి దానికి భిన్నంగా భిన్నంగా ఇంగ్లీషు మీడియం మాత్రమే నిర్వహించడం తగదని విమర్శించారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు కార్యదర్శి రిపోర్టుని ప్రవేశ పెడుతూ ప్రభుత్వరంగంలోనే విద్య వుండేటట్లుగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, జి.విజయసారధి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎండి గౌస్, కె. సాయిప్రసాద్, కె.శ్రీనివాసరెడ్డి, ఎం.కళాధర్, కె.కుసుమ కుమారి, సిహెచ్. పద్మావతి, ఏ.నాగేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, యు.రాజశేఖర్, జి.శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులు, సమావేశాలు

## విజయనగరం జిల్లా

### జిఎస్‌టి బిల్లు - సమాజంపై ప్రభావం




గురజాడ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బొబ్బిలిలో స్థానిక టిపి మున్సిపల్ పాఠశాలలో 'జిఎస్‌టి బిల్లు –సమాజంపై ప్రభావం' అనే అంశంపై జులై 1న సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వేదిక కన్వీనర్ వి.ప్రసన్న కుమార్ ప్రసంగిస్తూ పన్ను పరిధి పెంచే పేరిట సంస్కరించిన జిఎస్‌టి బిల్లు సామాన్యులకు మరింత భారం కానుందని అన్నారు. దీనివలన పరోక్ష పన్నులు మరింత పెరగనున్నాయని, అతి ప్రధానమైన అమ్మకం పన్ను ఈ బిల్లు వలన కేంద్రం చేతుల్లోకి పోతాయని, రాష్ట్రాలకు అధికారాలు ఉండవని తెలిపారు.

జిఎస్‌టి ప్రభావం 1211 రకాల వస్తువులపై పడి సామాన్యునికి పెను భారంగా మారనుందని, దేశానికి నష్టదాయకమైన బిల్లు అని సదస్సులో పాల్గొన్న ఉపాధ్యాయులు, మేధావులు అభిప్రాయపడ్డారు. ఈ సదస్సులో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, రామకృష్ణ, సత్యన్నారాయణ, స్వామినాయుడు, రాధాకృష్ణ, ఆనంద్, గంగులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### వేసవి విద్యావికాస కేంద్రం ముగింపు సమావేశం



విద్యావికాస కేంద్రం పటమట మరియు కృష్ణాజిల్లా యుటిఎఫ్ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో విజయవాడ పటమటలంకలంకలో నిర్వహించిన వేసవి విద్యావికాసకేంద్రం జూన్ 9న ముగింపు సమావేశం ' పిల్లల ఆట పాట– పెద్దల మాట' పేరుతో జరిగింది. ఈ కార్యక్రమంలో వేసవి సెలవుల్లో విద్యార్థులు నేర్చుకొన్న అంశాలను వేదికపై ప్రదర్శించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులకు ప్రతిరోజూ నిర్వహించబడిన వేసవి విద్యావికాస కేంద్రం మంచి ఫలితాలనిచ్చిందని దీనిని కొనసాగించాలని,విద్యార్థులు వేసవి సెలవులను ఈ విధంగా సద్వినియోగం చేసుకొనటం మంచి పరిణామమని నిర్వాహకులను ప్రశంసించారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రం కార్యదర్శి పిన్నమనేని మురళి మాట్లాడుచూ వేసవిలో 65 మందికిపైగా విద్యార్థులకు లెక్కలు, సాంఘికశాస్త్రము, విజ్ఞానశాస్త్రంలను బోధించడం జరిగిందని విద్యార్థులు ఎంతో ఆసక్తితో హాజరయ్యారని దీనిని కొనసాగించేందుకు యుటిఎఫ్ సహాయసహకారాలు అందించాలని కోరారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశానికి యుటిఎఫ్ సహాధ్యక్షురాలు కె.భగీరధి అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షులు మనోహర్ కుమార్, ఆంధ్రామోటార్స్ అసోసియేషన్ అధ్యక్షులు యార్లగడ్డ సుబ్బారావు,అసిస్టెంట్ ప్రొఫెసర్ లెనిన్, వేసవి విద్యావికాసకేంద్రంను బోధించిన ఉపాధ్యాయులు బొల్లా వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు బదిలీల అవగాహన సదస్సు




జూన్ 11న విజయవాడ యుటిఎఫ్ రాష్ట్రకార్యాలయంలో ఉపాధ్యాయులు బదిలీలలై అవగాహన సదస్సు యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగింది.సభకు జిల్లా అధ్యక్షులు ఎస్.పి.మనోహర్‌కుమార్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిధిగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి హాజరై ప్రభుత్వ చేపట్టుచున్న బదిలీల విధానం మరియు విద్యారంగం పట్ల ప్రభుత్వ విధానాన్ని విశదీకరించారు.అనంతరం యుటిఎఫ్ రాష్ట్రకోశాధికారి కె.సంజీవరెడ్డి బదిలీల జివో 32 మరియు రేషనలైజేషన్ జీవో 29లను వివరించి హాజరైన ఉపాధ్యాయులు సందేహాలకు సమాధానాలిచ్చారు. 80మంది ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు ఎంఎస్‌సిరాజ్, జిల్లా కోశాధికారి ఎ కృష్ణసుందరరావు, రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు పి.లీల, జిల్లా కార్యదర్శులు జి.శాంతకుమారి, జిల్లా కార్యవర్గసభ్యులు శ్రీరామచంద్రమూర్తి తదితరులు హాజరైనారు.

## గుంటూరు జిల్లా

### ప్రభుత్వ విద్యను కాపాడుకోవడం ఉపాధ్యాయుని బాధ్యత




బదిలీ నిబంధనలు 2017పేరుతో ప్రభుత్వం విడుదల చేసిన మార్గ దర్శకాలలో స్పష్టతనివ్వాల్సిన అంశాలు చాలా ఉన్నాయని, అలాగే ఇచ్చిన షెడ్యూల్ అమలు అయ్యే పరిస్థితి లేదని యుటియఫ్ నాయకులు అన్నారు. యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జూన్ 13న జరిగిన నిబంధనల

అవగాహన కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖమంత్రి కనీసం సమయం కూడా కేటాయించడకుండా తన స్వంత వ్యాపకాలకే పరిమితం కావడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను చిత్తశుద్ధితో బలోపేతం చేయడం అనేది ఉపాధ్యాయుని ప్రాథమిక కర్తవ్యమనీ, పాలకులు అనుసరించే విద్యావ్యతిరేక విధానాలను అర్థం చేసుకొని, ఒక పక్క వాటికి వ్యతిరేకంగా పోరాడుతూ మరోపక్క పాఠశాలలను కాపాడుకోవలసిన చైతన్యాన్ని ఉపాధ్యాయుడు పెంచుకోవడం అవసరం అని అన్నారు.

బదిలీ నిబంధనలపై ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు అవగాహన కల్పించారు. వీటిని సంక్షిప్తంగా బదిలీలకు అర్హులు, తప్పనిసరిగా బదిలీ కావలసినవారు, ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్, స్పెషల్ పాయింట్స్, పాఠశాల ప్రతిభాపాయింట్స్, వ్యక్తిగత ప్రతిభాపాయింట్స్, ప్రాధాన్యతా కేటగిరీలుగా మొత్తం 100 పాయింట్లకు పెట్టారని, వచ్చిన పాయింట్లను బట్టి సీనియార్టీ లిస్టు తయారవుతుందని, దాని ప్రకారం వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవలసి వుంటుందని, ఆప్షన్స్ ఇచ్చుకునే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నాం. జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎండి గౌస్, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, జి.విజయసారథి, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలలో అవసరమైన చోట్ల నూతన పాఠశాలలు ప్రారంభించాలి

జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలు, గుంటూరు కార్పొరేషన్‌లో అవసరమైన చోట్ల నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలని యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ డిమాండ్ చేసింది. యుటియఫ్ మున్సిపల్ శాఖల ప్రధాన బాధ్యుల సమావేశం జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి యుటియఫ్ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, రేషనలైజేషన్ జూనియర్ ఎవరూ అని నిర్ధారించే సమయంలో పాఠశాలలో చేరిన తేదీ ఆధారంగా కాకుండా, సర్వీస్ ఆధారంగా మాత్రమే లెక్కించాలని చెప్పి ఆ మేరకు ఉత్తర్వుల్లో మార్పులు రావడంలో గానీ, ఇతర సమస్యల పరిష్కారంలో యుటియఫ్ కృషి చేసిందని చెప్పారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ పట్టణాలు, గుంటూరు కార్పొరేషన్ విస్తరించే క్రమంలో అనేక కాలనీలు కొత్తగా ఏర్పడుతున్నాయని, అక్కడ పాఠశాలలు లేకపోవడం వల్ల పిల్లలు చదువుకు నోచుకోవడం లేదని అందువల్ల ఆ కాలనీల్లో వెంటనే మున్సిపల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.సాయిప్రసాద్ మాట్లాడుతూ రేషనలైజేషన్‌లో కమీషనర్ పూల్‌లో పెట్టిన ఉపాధ్యాయులను పాఠశాలల్లోనే ఉపయోగించాలని, బోధనేతర పనులకు ఉపయోగించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ రవిచంద్రశేఖర్, వివిధ మున్సిపాలిటీల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

### ఏకీకృత సర్వీస్‌రూల్స్ ఆమోదం పట్ల యుటియఫ్ హర్షం



గత 18 సం॥లుగా పెండింగ్‌లో వున్న ఏకీకృత సర్వీస్‌రూల్స్ ఫైలు రాష్ట్రపతి ఆమోదం పొందడం పట్ల యుటియఫ్ జిల్లా కార్యాలయంలో విజయోత్సవ కార్యక్రమం జూన్ 23న జరిగింది. యుటియఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల సర్వీస్‌కు సంబంధించిన ఫైలు రాష్ట్రపతి ఆమోదం ద్వారా పరిష్కారం కావడం పట్ల హర్షం ప్రకటించారు. గత 10 సం॥లు న్యాయ పోరాటం, ఉద్యమాల ద్వారా సమస్య పరిష్కారం అయినట్లు తెలిపారు. పాలనా అధికారులు ఖాళీగా వుండడంవల్ల విద్యా వ్యవస్థకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని తెలిపారు.

జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గెజిట్ విడుదలచేసి, ఉమ్మడి సర్వీస్‌రూల్స్ రూపొందించి డివైఇఓ, ఎంఇఓ, డైట్ లెక్చరర్స్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పోరాట స్ఫూర్తితో బదిలీలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం అయినాయని తెలిపారు. వివిధ రూపాల్లో ఫ్యాప్టో–జాక్టో పక్షాన పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా విద్యాశాఖమంత్రి ఉపాధ్యాయులతో జరిపిన చర్చలు సఫలం అయినాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు ఎం.కళాధర్, జి.శివపూర్ణయ్య, సిహెచ్.ఆదినారాయణ, వివిధ మండల శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

### సర్వీస్‌రూల్స్ రాష్ట్రపతి ఆమోదం - యుటియఫ్ హర్షం

**మాచర్ల :** మండల శాఖ సమావేశం మాచర్లశాఖ అధ్యక్షులు ఎ.నాసర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ గత 18 సం॥లుగా ప్రభుత్వ, పంచాయితీరాజ్ టీచర్ల పదోన్నతులపై ఏర్పడిన వివాదానికి రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ విడుదల ద్వారా సమస్య తొలగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమిత కాలంలో పదోన్నతులు చేపట్టడానికి బదిలీల కౌన్సిలింగ్ షెడ్యూలు వెంటనే ప్రకటించాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి గాలిబ్ డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.పట్టాభి రామరావు సంఘాలు సమైఖ్య ఉద్యమాలు, ఉపాధ్యాయ పోరాట స్ఫూర్తితో సిపిఎస్ రద్దు, పిఆర్‌సి బకాయిలు వంటి వాటిని సాధించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి డి.ఏడుకొండలు, గౌర వాధ్యక్షులు జెవికెఎస్ ప్రసాదు, కోశాధికారి పల్లా రామరావు, బి.రమేష్ నాయుడు, టి.గోవిందరెడ్డి, పి.మల్లిఖార్జునరావు, ఎస్‌కె ఆలీముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

**తుళ్ళూరు :**




జులై 17న తుళ్ళూరు మండలశాఖ ఆధ్వర్యంలో బదిలీలపై అవగాహన తరగతులు స్థానిక బాపూజీ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. మండల శాఖ అధ్యక్షులు అడవి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.రవిచంద్రశేఖర్ మాట్లాడుతూ బదిలీలు, హేతుబద్ధీకరణలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుల సందేహాలను నివృత్తి చేశారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ ఫైలు రాష్ట్రపతి అనుమతి, గెజిట్ నోటిఫికేషన్స్‌పై సమావేశంలో హర్షం ప్రకటించారు. రెండు దశాబ్దాల ఉద్యమంతోపాటు న్యాయ పోరాటంలో కూడా యుటియఫ్ అగ్రభాగంలో ఉందని ఇది ఉపాధ్యాయుల ఉమ్మడి విజయంగా అభివర్ణించారు.

యుటియఫ్ కార్యకర్తలయిన ఉపాధ్యాయుల బదిలీలలో ఏ ప్రాంతానికి వెళ్ళినా అక్కడి యుటియఫ్ మండల శాఖతో కలసి పనిచేయాలని తెలిపారు. మండల ప్రధానకార్యదర్శి ఎం.సతీష్ మాట్లాడుతూ బదిలీలు, రేషనలైజేషన్‌పై నిరంతరం ప్రభుత్వంతో చర్చలు జరిపి ఉపాధ్యాయులకు అనుకూలంగా నిబంధనలు మార్పించిన రాష్ట్ర సంఘానికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎ.రఘునాథ్, సహాధ్యక్షులు పి.అరుణ్ కుమార్, జె.రత్నజ్యోత్స్న, కోశాధికారి శ్రీనివాసరావు, సీనియర్ కార్యకర్తలు సుబ్బారావు, మెహర్‌బాబా, కరుణకుమారి, ఓంకార్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు**

## యుపి పాఠశాలలను కొనసాగించాలి




యుటియఫ్ నెల్లూరు జిల్లా శాఖ కార్యకర్తల సమావేశం జూన్ 26న జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐక్యఉద్యమాల ద్వారా మంచి ఫలితాలు సాధించామని, ఐక్య ఉద్యమాలయినప్పటికీ స్వంత ఉద్యమాలలగా సమీకరించి విజయవంతం చేసినందుకు జిల్లా శాఖకు, అధికారులకు తెలియజేశారు. ఎవరికివారు లెక్కలేసుకుని మొత్తం బదిలీలపై కేంద్రీకరించి మాట్లాడటం సరియైనదికాదని, వ్యవస్థను కాపాడుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ జిఓలను వక్రభాష్యం చెప్పే అధికార్లు ఉన్నారని జిల్లాశాఖ అప్రమత్తంగా ఉండి అమలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లాల్లో నిబంధనకు విరుద్ధంగా యుపి పాఠశాలలు మూసివేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని డైరెక్టర్‌ని కలసి వీటన్నింటిమీద ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. యుపి పాఠశాలలను నిలుపుకునే ప్రయత్నం చేస్తున్న జిల్లాశాఖకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, అధ్యక్షులు కె.తులసీ రాంబాబు, ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, కోశాధికారి కె.నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**చిత్తూరు**

## బదిలీల్లో పాయింట్ల కేటాయింపు పారదర్శకంగా జరగాలి



**పలమనేరు :** ఉపాధ్యాయ బదిలీల కౌన్సిలింగ్‌లో ఫెర్మాఫామెన్స్ పాయింట్లు మరియు ఇతర పాయింట్లను పారదర్శకంగా కేటాయించి, అన్ని కేడర్ల వారికి న్యాయం జరిగేలా చూడాలని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సోమచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో "ఉపాధ్యాయుల బదిలీలు – రేషనలైజేషన్ గురించి అవగాహన సదస్సు" జరిగింది. ఈ కార్యక్రమంలో సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ "ఉన్నత పాఠశాలల్లో లాంగ్వేజ్ పోస్టుల కేటాయింపుకు సక్సెస్ పాఠశాలల్లో రెండు మీడియంల రోల్‌ను (ఇంగ్లీషు, తెలుగు) ప్రాతిపదికగా కేటాయిం చాలని విద్యాశాఖ సంచాలకులు వివరణ ఇచ్చినట్లు తెలిపారు. అదే విధంగా ఇటీవల అప్‌గ్రేడ్ అయిన భాషా పండితులు, పిఇటిలు ప్రమోషన్ల ద్వారా భర్తీ అయిన, కాకున్నా వాటిని స్కూల్ అసిస్టెంట్లుగా ఖాళీలు చూపించాలని తెలిపారు. ఆ పోస్టుల్లో పనిచేస్తున్న భాషా పండితులు, పిఇటిలు రేషనలైజేషన్ ద్వారా బదిలీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇటీవల ప్రమోషన్లు పొందిన ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టరు (పిడిలు) బదిలీల కౌన్సిలింగ్‌కు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. బదిలీల ప్రక్రియ ముగిసిన తర్వాత వారు మళ్ళీ ప్రమోషన్ కౌన్సిలింగ్‌కు హాజరుకావలసి ఉంటుందన్నారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సిపి ప్రకాష్, పి.సుధాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ "గత కౌన్సిలింగ్‌లో పాయింట్ల కేటాయింపులో కొన్ని అవకతవకలు జరిగాయని, అటువంటి వాటికి ఆస్కారం ఇవ్వకుండా జిల్లా అంతటా ఒకే విధంగా ఉండేట్లు ఎంఇఓలను, హెచ్‌ఎంలకు జిల్లా విద్యా శాఖాధికారి ఉత్తర్వులివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గురుమూర్తి, విజయ్, పిసి బాబు, నటరాజ, దయానంద, పాపయ్య, మురళీ, డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు

### ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్‌కు మోక్షం




**ఎమ్మిగనూరు :** ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్‌కు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించడంపట్ల యుటియఫ్ నాయకులు జె.యల్లప్ప, ఎం. నాగరాజు, ఎం.సుధాకర్, జి.నారాయణ, భీమేష్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జె.యల్లప్ప మాట్లాడుతూ యుటియఫ్, ఐక్య ఉద్యమాల ద్వారా సుదీర్ఘకాలంగా చేసిన పోరాటం నేటికి ఫలించిందన్నారు. గత 10 సంవత్సరాలుగా నిలిచిపోయిన పర్యవేక్షణాధికారుల పోస్టుల భర్తీకి దారి ఏర్పడిందన్నారు.

జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగరాజు మాట్లాడుతూ ఏకీకృత సర్వీస్ రూల్స్‌పై రాష్ట్రపతి ఉత్తర్వులు లభించడానికి సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశం సంఘాల నాయకులు దావీదు, వీరుపాషా, లవ, వేణుగోపాల్, విజయ్‌కుమార్, వెంకటేష్, శంకర్‌నాయర్, వీరభద్రయ్య, రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

### బదిలీల షెడ్యూల్‌తో ఉపాధ్యాయులలో తీవ్ర గందరగోళం




**ఎమ్మిగనూరు :** పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన బదిలీల షెడ్యూల్ ఆచరణ సాధ్యంకాదని, తగినంత సమయం ఉండేలా షెడ్యూల్ మార్పు చేయాలని యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.రాఘ వేంద్ర, పాపయ్యలు పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో జూన్ 7న సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా కార్యదర్శి జె.యల్లప్ప మాట్లాడుతూ బదిలీలను వేసవిలోనే పూర్తిచేయాలని ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలు అనేకసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం, విద్యాశాఖ నిర్లక్ష్యం వల్ల పాఠశాలలు ప్రారంభమయ్యే దశలో షెడ్యూల్ విడుదల చేసి ఉపాధ్యాయులను గందరగోళానికి గురిచేసిందని విమర్శించారు.

ఈ సమావేశంలో యుటియఫ్ నాయకులు దావీదు, నాగమణి, జ్ఞాన ప్రకాష్, దేవపాలు, రవికుమార్, రాజు, కౌలన్న, లక్ష్మన్న, శంకర్‌నాయక్, ఎం.నాగరాజు, వేణుగోపాల్, విజయ్‌కుమార్, హానీఫ్, రామదాసు, రాజశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్స్ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

జూన్ 25న ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశమై జీతాల చెల్లింపు, ఇతర సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా జులై 7వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, జులై 17వ తేదీ నుండి 21 వరకు విజయవాడలోని ధర్నాచౌక్ వద్ద ఐదు రోజులపాటు సామూహిక నిరాహారదీక్షలు చేయాలని, జులై 24న పాఠశాల విద్యా డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చింది.

### యుటియఫ్ క్యాంపెయిన్‌కి అపూర్వ స్పందన



జూన్ 30, జులై 1 తేదీలలో కృష్ణా జిల్లా ఎ.కొండూరు మండలంలో యుటియఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించడమైనది. మండలంలో 6 ఉన్నత పాఠశాలలు, 48 మండల పరిషత్ పాఠశాలలు, 1 గిరిజన సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వం నమోదు చేయడమైనది. 150కిగాను 130 సభ్యత్వం, 1 లక్షకుపైగా జనరల్ ఫండ్ వాగ్దానం పొందడమైనది.

ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎం.సుందరయ్య పలు పాఠశాలలో ఉపా ధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించడమైనది. ఈ సందర్భంగా సిపిఎస్ ఉద్యోగులకు రిటైర్మెంట్ గ్రాట్యూటీ, కామన్ సర్వీస్ రూల్స్ సాధన ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యాయుల సమిష్టి ఉద్యమ విజయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం పలు పాఠశాలలో స్వీట్స్ పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేయడమైనది. ఇంకా ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంటి, సిహెచ్.సుబ్బారావులు, యుటియఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పి.శోభన్‌బాబు, యుటియఫ్ నాయకులు ఇవి భరతకుమారి, పి.లీల, కెపి మంగమ్మ, సిహెచ్.చంటిబాబు, పి.గోపి, కె.నాగరాజు, బి.నాగేంద్ర రావు, జి.శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, సిహెచ్.వి.కృష్ణారావు, వి.ప్రతాప్, నారాయణ, కె.అనిత, బి.రాము, జి.ఇసాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమవార్తలు పంపండి

**యుటియఫ్ జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లా / మండలంలో నిర్వహించిన సమావేశాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాల వార్తలను, ఫోటోలను ఎప్పటి కప్పుడు 'ఐక్య ఉపాధ్యాయ'కు మెయిల్ / పోస్టు ద్వారా పంపండి. మీ పోరాటాలు, విజయాలు అన్ని జిల్లా / మండల శాఖలకు స్ఫూర్తిని కల్గిస్తాయి. ప్రతినెల 30వ తేదీలోగా వచ్చిన వార్తలు, ఫోటోలు మరుసటి నెల పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.** – సంపాదకవర్గం

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

## శ్రీకాకుళం జిల్లా

### పిఎఫ్ సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌ను కోరిన యుటియఫ్



జిల్లాలోని ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ నమోదులు, ఆన్‌లైన్ స్లిప్పుల మంజూరులో తీవ్ర జాప్యం ఉన్నందున జిల్లా కలెక్టర్ ధనుంజయ రెడ్డికి యుటియఫ్ జిల్లా కమిటీ జూన్ 13న వినతిపత్రం ఇచ్చింది.

యుటియఫ్ శ్రీకాకుళం జిల్లాశాఖ రెండుసార్లు ధర్నా నోటీసు ఇచ్చినా సందర్భంలో జిల్లా పరిషత్‌వారు వ్రాతపూర్వక హామీఇచ్చినా కూడా నేటికి అమలు చేయలేదని, సమస్య పరిష్కారం కాలేదని, 2014-15, 2015-16, 2016-17 ఆర్థిక సంవత్సరంలో పిఎఫ్ స్లిప్పులు జారీచేయలేదని 2012-13, 2013-14 సంవత్సరంలో స్లిప్పులు కూడా అనేక తప్పుదాలతో అసంపూర్తిగా ఉన్నాయని, లెక్చర్లను పూర్తిగా నమోదు చేయలేదని అంత్య నిల్వల చెల్లింపులో జాప్యం జరుగుతుందని, సమస్యలపై జిల్లా కలెక్టరుకు తెలిపారు. సమస్యల పరిష్కారానికై జూన్ 26వ తేదీన జెడ్‌పి కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని నోటీసు ఇవ్వడమైనది.

యుటియఫ్ నాయకత్వంతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రావిడెంట్ ఫండ్ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో యుటియఫ్ రాష్ట్రకార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డి మోహనరావు, చౌదరి రవీంద్ర, రాజాం మండల శాఖ అధ్యక్షులు వేగిరెడ్డి శివరాం నాయుడు ఉన్నారు.

### మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 3,4వ వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి



మోడల్ స్కూల్స్‌లో రెగ్యులర్ సిబ్బంది అయిన ప్రిన్సిపాల్స్, పిజిటి, టిజిటిలకు ఏంటిషిడెంట్ వెర్ఫికేషన్ పూర్తయింది అని తెలియజేస్తూ 2016 జూన్ నుండి మోడల్ స్కూల్ సిబ్బందికి అమలు చేయవల్సిన 3వ వార్షిక ఇంక్రిమెంట్ మరియు 1 సంవత్సరం బాయిలపై మరియు జూన్ 2017 నుండి అమలు కావల్సిన 4వ వార్షిక ఇంక్రిమెంట్‌పై తగు ఉత్తర్వులు ఇప్పించవలసిందిగా శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారి ఎ.ప్రభాకరరావుని, శ్రీకాకుళం జిల్లా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్, యుటియఫ్ ట్రెజరర్ పి.అప్పారావులు కోరగా డిఇఓ స్పందించి తక్షణ చర్యలు కోసం ఆర్ఎంఎస్ఏ విభాగానికి తెలియజేశారు. అంతేకాకుండా ప్రొబేషన్ డిక్లేరేషన్, సర్వీస్ క్రమబద్ధీకరణ మరియు ఇతర సర్వీసు అంశాల్లో తగు ఉత్తర్వులు జారీచేసి మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్‌కు అందుకు సంబంధించి ఆదేశాలు త్వరలో విడుదల చేస్తామని డిఇఓ హామీనిచ్చారు. డిఇఓని కలిసిన వారిలో శ్రీకాకుళం ఏపిఎంఎస్‌టిఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గుంట లక్ష్మీనారాయణ, బి.సురేష్‌కుమార్ మరియు ట్రెజరర్ పి.రాజు ఉన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### బదిలీల సమస్యలను పరిష్కరించాలి



ఉపాధ్యాయుల బదిలీలు, రేషనలైజేషన్‌కు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి చేయవలసి ఉండగా జిల్లాలో రేషనలైజేషన్‌కు సంబంధించి అనేక లోపాలు జరిగాయని వాటిని సత్వరమే సరిచేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరుచూ జూన్ 15న యుటియఫ్ పశ్చిమగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపిమూర్తి జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.గంగాభవానికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ప్రాతినిధ్యం చేసినటువంటి అంశాలు : జిల్లాలో రేషనలైజేషన్ ఎఫెక్ట్ అయిన పాఠశాలల వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని, రేషనలైజేషన్ వివరాలు సేకరించుటలో జారీ చేసిన ప్రోఫార్మాలో జూనియర్ టీచర్ వివరాలు మాత్రమే అడుగుచున్నారని 8 సం॥లు పూర్తి అయినవారి వివరాలు, క్లియర్ వెకేన్సీ వివరాలు ప్రోఫార్మాలో పొందుపరచాలని, 2016 డిసెంబర్ 31నాటి 'యు-డైస్'లో నమోదు అయిన రోలుకంటే ఎక్కువ రోలు కలిగిన పాఠశాలలో ఆ రోలును అనుసరించి పోస్టులు నిలుపుదల చేయాలని, ఏ పాఠశాలలో ఏ పాఠశాల విలీనము అయ్యింది వివరాలు వెబ్‌సైట్‌లో ఉంచాలని, వాటిలో ఎవరు రేషనలైజేషన్‌లో భాగంగా కదలాలి వివరాలు ఇవ్వాలని, రేషనలైజేషన్ సర్‌ప్లస్, డెఫిసిట్ వివరాలు, అడ్జస్ట్ చేసిన పోస్టుల వివరాలు సైట్‌లో వుంచాలని తదితర అంశాలపై ప్రాతినిధ్యం చేయగా డిఇఓ ఆయా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### మున్సిపాలిటీలో అసంబద్ధ నియామకాలపై యుటియఫ్ వినతి

మున్సిపాలిటీలోని ఉపాధ్యాయులను యుఎల్‌బి కో-ఆర్డినేటర్‌గా అసంబద్ధంగా నియమించబడిన ఉత్తర్వులుపై యుటియఫ్ మున్సిపల్ కమీషనర్ గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా

జరిగిన నియామకాలను సరిచేయాలని కోరారు. దీనిపై కమీషనర్ సానుకూలంగా స్పందించారు. పట్టణంలో 200 మంది ఉపాధ్యాయులుండగా యుటియఫ్ సంఘానికి 185 మంది సభ్యులుండగా, కేవలం 15 మంది సభ్యుల ఉన్న మిగిలిన సంఘాలనుండి ముగ్గురిని నియమించి యుటియఫ్ సంఘం నుండి ఒక్కరిని ఎన్నుకోకపోవడం పట్ల యుటియఫ్ నాయకులు నిరసన తెలిపారు.



మున్సిపాలిటీలలో తెలుగు మీడియం ను కొనసాగించాలని, తెలుగును రద్దు చేసిన జీవో నెం:14ను రుద్ద చేయాలని, తెలుగు పాఠ్యపుస్తకాలు అందించాలని స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప.గో జిల్లాలో భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, ఏలూరు నగర పాలక కమీషనర్లకు వినతీ పత్రాలు ఇవ్వడం జరిగింది.

**తూర్పుగోదావరి జిల్లా**

**పి.ఎఫ్ సమస్యలపై ధర్నానోటీసు**



జిల్లా పరిషత్ భవిష్యనిధి నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అప్పు, పాక్షిక ఉపసంహరణ, పదవీ విరమణ అనంతరం వచ్చే మొత్తాల పరిష్కారంలో జాప్యాన్ని నివారించాలని భవిష్యనిధి సమస్యలపై సిటిజన్ చార్టర్ తయారు చేసి అమలు చేయాలి. 2015-16 ఆర్థిక సం. తాలూకు పి.ఎఫ్ స్లిప్పులను వెంటనే వెబ్ సైట్‌నందుంచాలని, ఎపిజిఎల్ఐ తరహాలో గత నాలుగు/ ఐదు సంవత్సరాల స్లిప్పులను వెబ్ సైట్ నందుంచవలెను. వైద్య ధృవపత్రముపై పాక్షిక ఉపసంహరణ మొత్తాన్ని ఒక లక్ష నుండి రెండు లక్షలకు పెంచాలి. పి.ఎఫ్ ఫైనల్ పేమెంట్ మొత్తాన్ని పదవీ విరమణ తేదీన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, పి.ఎఫ్ బూస్టర్ స్కీమ్‌కి సంబందించి రావలసిన సొమ్మును రాష్ట్రం నుండి విడుదల చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని తదితర డిమాండ్ల సాధన కొరకు యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ జెడ్ సిఇసికు ధర్నా నోటీసు ఇచ్చింది. దీనికి స్పందనగా సి.ఇ.ఓ ప్రతినిధి బృందాన్ని చర్చలకు ఆహ్వానించారు. అయితే ధర్నా జూలై 3న చేస్తామని నోటీసు ఇస్తే చర్చలకు జూలై 7న ఆహ్వానించడాన్ని వ్యతిరేకించిన జిల్లా శాఖ, పోరాటాన్నికొనసాగిస్తామని జిల్లా పరిషత్ అధికారులకు తెలియజేశారు. దీనితో ఛైర్మన్ శ్రీ నామన రాంబాబు స్వయంగా రంగంలోకి దిగి జూలై 3వ తేదీ ఉదయాన్నే చర్చలకు ఆహ్వానం పంపారు. దీనిపై జరిగిన చర్చలలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఖచ్చితమైన హామీనిచ్చారు. అదే రోజు అధికారులతో సమావేశమై వెంటనే సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. సిటిజన్ చార్టర్ అమలు చేస్తామని హామీనిచ్చారు. దీనితో జిల్లా శాఖ తాత్కాలికంగా ధర్నాను వాయిదా వేసింది. చర్చలకు వెళ్లిన ప్రతినిధి బృందంలో రాష్ట్ర కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా బాధ్యులు జి.ప్రభాకరవర్మ, డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, జోగా అప్పారావు, వి.వి.రమణ, కె.వి.వి.నాగేశ్వరరావులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘనాయకులు రమేష్ కూడా పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

**వైద్యధృవపత్రముల కొరకు మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలికు**



ది.9.6.2017 న ప్రభుత్వబదిలీలలో అవసరమైన ఉపాధ్యాయులకు వైద్య ధృవపత్రములు జారీ చేయుటకు మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని జూన్ 9న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు గారితో కలిసి యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్‌కు ప్రాతినిధ్యం చేసింది. వెంటనే స్పందించిన సూపరెంటెంట్ చక్రధరరావుగారు మెడికల్ బోర్డు ఏర్పాటుచేసి అవసరమైన ఉపాధ్యాయులకు వైద్య ధృవపత్రములు మంజూరుచేయడం జరిగిఅంది.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, కృష్ణాజిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు ఎస్.పి.మనోహర్ కుమార్, కె.ఎ. ఉమామహేశ్వరరావు, సీనియర్ కార్యకర్తలు పులి వెంకటేశ్వరరావు, సత్యనారాయణలు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన**

విజయనగరం జిల్లా బొబ్బిలిలో యుటియఫ్ ఆధ్వర్యంలో జూన్ 30న స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగించాలని, వెంటనే తెలుగు మీడియం పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు సరఫరా చేయాలని, జిఓ 14ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ప్రసంగిస్తూ ఇప్పటికైన విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని మున్సిపల్ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషా బోధన, ఉన్నత పాఠశాలల్లో రెండు మీడియంలు బోధించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వి.ప్రసన్నకుమార్, ఎస్.అచ్యుతరావు, పి.సత్యన్నారాయణ, ఎం.రాధాకృష్ణ, లక్ష్మనాయుడు, ఉషశ్రీ, శారద తదితరులు పాల్గొని మాట్లాడారు.

# జెఏసి పిలుపు - నిరసనలు - ధర్నాలు

## శ్రీకాకుళం జిల్లా

### కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చెయ్యాలి పాఠశాలలను మూయవద్దు



ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (ఏపిజెఏసి) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా జెఏసి ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జూన్ 6న ఉద్యోగులు, ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు.

ధర్నా కార్యక్రమాన్ని జెఏసి జిల్లా ఛైర్మన్ హనుమంతు సాయిరాం అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఏపిఎన్జీవో రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు ప్రారంభించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చెయ్యాలని, పిఆర్‌సి 10 నెలల అరియర్లు చెల్లించాలని, 2 విడతల డిఏను విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర జెఏసి వైస్ ఛైర్మన్ షేక్ రియాజ్ అహమ్మద్, జుడీషియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.ఆనందరావులు ప్రసంగిస్తూ ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

హనుమంతు సాయిరాం ప్రసంగిస్తూ ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించపోతే ఉద్యమాన్ని తీవ్రతరంచేసి ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలు మూసివేసి ప్రజలకు విద్యను దూరంచేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని, ప్రభుత్వం స్పందించి ఉద్యోఉగల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా నుద్దేశించి పలు సభ్య సంఘ నాయకులు ప్రసంగించారు.

### సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి - పిఆర్‌సి అరియర్లు, డిఏ బకాయిలు చెల్లించాలి




**రాజాం :** ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ (ఏపిజెఏసి) కమిటీ పిలుపు మేరకు రాజాం పాత తాలూకా కేంద్రంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు జూన్ 6న అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది. ధర్నాను సీనియర్ ఉపాధ్యాయులు యు.వాసుదేవరావు ప్రారంభించి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని, ఉద్యోగుల హక్కు అయి పెన్షన్‌ను రద్దుచేసి నూతన పెన్షన్ విధానం (ఎన్‌పిఎస్) ద్వారా 'నో పెన్షన్' విధానం నేటి ప్రభుత్వాలు తీసుకు వచ్చాయన్నారు.

రెడ్డి మోహనరావు మాట్లాడుతూ 3 సం॥ల క్రితం 43% ఫిట్‌మెంట్‌లో పిఆర్‌సి ఇచ్చి, 10 నెలల అరియర్లు నేటివరకు చెల్లించలేదని 01.07.2016, 01.01.2017 నాటి రెండు విడతల డిఏ బకాయిలు చెల్లించలేదని, ఉద్యోగుల హెల్త్‌కార్డులు పూర్తిస్థాయిలో అమలుపరచాలి, కాంట్రాక్టు ఉద్యో గులను రెగ్యులర్ చేయాలి. అవుట్‌సోర్సింగ్ విధానం రద్దుచేయాలి. 4వ తరగతి ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 60 నుండి 62 సం॥లకు పెంచాలి. తదితర డిమాండ్లు పరిష్కరించాలని ధర్నా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎన్‌జిఓ రాజాం తాలూకా వైస్ ప్రెసిడెంట్ ఎన్. మహేశ్వరరావు, ట్రెజరర్ కె.ఈశ్వరరావు, ఎం.పాపినాయుడు, ఉపాధ్యాయ సంఘ నాయకులు పేకేటి రామారావు, పల్ల మురళి, ఎం.రామగోవింద, బి.రామనాయుడు, ఎస్.సత్యనారాయణ, ఎ.భాస్కరరావు, వై.అప్పలరాజు, తగూరు గౌరునాయుడు, ఎం.శ్రీనివాసరావు, ఎ.పోతయ్య, డోల కృష్ణా రావు, ఎ.వెకంటప్పలనాయుడు (సంతకవిటి), వి.మురళి, వి.ఈశ్వరర ఆవు (రేగిడి), జి.రమేష్, పి.వేణు, వై.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా



ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తూర్పుగోదావరి జిల్లాలో జూన్ 6న జె.ఏ.సి ఆధ్వర్యములో 21 కేంద్రాలలో ధర్నాలు జరిగాయి.

తూర్పుగోదావరి జిల్లా జె.ఎ.సి కో ఛైర్మన్ యం.కమలాకర్ పరిశీలకులుగా హాజరైనారు. కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ వరకు ర్యాలీ నిర్వహించారు. జె.ఎ.సి జిల్లా కన్వీనర్ టి.కామేశ్వరరావుతో పాటు భాగస్వామ్య సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. రాజోలు కేంద్రంలో జరిగిన ధర్నాకు యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శులు బేతినీడి శ్రీనివాసరావు, నల్లి విశ్వనాథ్, కొత్తపేట కేంద్రంలో జిల్లా కార్యదర్శి యస్.జ్యోతిబసు, అమలాపురం కేంద్రంలో జిల్లా కార్యదర్శి యం.వెంకటేశ్వరరావు, ముమ్మిడివరం కేంద్రంలో జిల్లా కార్యదర్శి జె. సత్యనారాయణ, ఆలమూరు కేంద్రంలో కుటుంబసంక్షేమ పథకం సహకార్యదర్శి పి.సురేంద్రకుమార్, రామచంద్రాపురం కేంద్రంలో జిల్లా కార్యదర్శి పెంకే వెంకటేశ్వరరావు, రాయవరం కేంద్రంలో జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు, సామర్లకోట కేంద్రంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ, పెద్దాపురం కేంద్రంలో జిల్లా కార్యదర్శి వి.చంద్రశేఖరరావు, పిఠాపురం కేంద్రంలో జిల్లా కార్యదర్శి

టి.వి.జి.జి.ఆర్. చక్రవర్తి, ఏలేశ్వరం కేంద్రంలో జిల్లా కార్యదర్శి పి.నాగేశ్వరరావు, ప్రత్తిపాడు కేంద్రంలో జిల్లా కార్యదర్శి ఆర్.వి.రమణ మూర్తి, ఐక్యోపాధ్యాయ కన్వీనర్ ఐ.ప్రసాదరావులు, తుని కేంద్రంలో జిల్లా కార్యదర్శి జి.అప్పలనాయుడు, జగ్గంపేట కేంద్రంలో జిల్లా కార్యదర్శి యం. విజయగౌరి, అడ్డతీగల కేంద్రంలో జిల్లా కోశాధికారి కె.వి.ప్రసాద్ బాబు, రంపచోడవరం కేంద్రంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణ కుమారి, కోరుకొండ కేంద్రంలో జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, చింతూరు కేంద్రంలో జిల్లా కార్యదర్శి పి.కిష్టయ్యలు నాయకత్వం వహించారు. జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ పెద్దాపురం, జగ్గంపేట ధర్నా శిబిరాలను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు రాయవరం, ఆలమూరు ధర్నా శిబిరాలనుద్దేశించి మాట్లాడారు.

**సిపిఎస్ రద్దు చేయాలి-డిఏ బకాయిలు చెల్లించాలి**



**ప్రత్తిపాడు :** రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు తూర్పుగోదావరి జిల్లా ప్రతిపాడు తహసీల్దార్ కార్యాలయం ముందు జూన్ 7న తూర్పుగోదావరి జిల్లా ఐక్య ఉపాధ్యాయ పత్రికా జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావు అధ్యక్షతన జెఏసి ధర్నా కార్యక్రమం చేపట్టడమైనది. ప్రసాదరావు మాట్లాడుతూ 'సిపిఎస్‌ను రద్దుచేయాలని, పిఆర్‌సి బకాయిలు, డిఏ బకాయిలు విడుదల చేయాలని' కోరారు. తాలూకా జెఏసి అధ్యక్షులు ఆర్.రాంబాబు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. 4వ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచాలని కోరినారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి రమణమూర్తి, ప్రతిపాడు యుటియఫ్ ప్రధానకార్యదర్శి రామలింగేశ్వరరావు, ఏపిటిఎఫ్ నాయకులు సుబ్రహ్మణ్యం, శంకరరావు, చంద్రరావు, అప్పారావు తదితర జెఏసి నాయకులు పాల్గొన్నారు. సుమారు 164మంది పాల్గొన్నారు. ప్రతిపాడు, కిర్లంపూడి, రౌతులపూడి, శంఖవరం, 4 మండలాల ఉద్యోగ, ఉపాధ్యాయులు కార్మికులు పాల్గొన్నారు.

**రాజోలు :**



జెఏసి ధర్నాలో భాగంగా జూన్ 6న రాజోలు తహసీల్దార్ కార్యాలయం వద్ద 800మంది కార్యకర్తలతో తాలూకా స్థాయిలో భారీ ధర్నా మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెఏసి చైర్మన్ కె. గోపాలరావు, సెక్రటరీ సిహెచ్.హరిప్రసాద్, నల్లి విశ్వనాథ్, బేతినీడి శ్రీనివాస్, పెన్షనర్ అసోసియేషన్ సి.హనుమంతరావు, రాజోలు మండల గౌరవాధ్యక్షులు సిహెచ్.దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు గటిగంటి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కె.రామ్‌కుమార్, కుడిపూడి సత్యనారాయణ, అడబాల కాశీ విశ్వేశ్వరరావు, మట్టపర్తి నరసింహారావు, మోటూరి సుబ్బారావు, జిఎస్‌విఎస్ మూర్తి, బిళ్ళ రాచయ్య, అప్పారి దుర్గాప్రసాద్, కెబిఆర్ గోపాలకృష్ణ, కెవిఎస్ఎన్ బాబు, కె.రామదుర్గారావు, పి.మూర్తిరాజు, కడలి శ్రీనివాస్, యెరుబండి నాగేశ్వరరావు, గుబ్బల శ్రీనివాస్, రాజోలు, మల్కిపురం, మామిడికుదురు, సఖినేటిపల్లి మండలాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నెల్లూరు**

**డిఏ, పిఆర్‌సి అరియర్స్ వెంటనే చెల్లించాలి**

రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు జూన్ 6న మొదటి విడత తాలూకా స్థాయి ధర్నాలలో భాగంగా నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులను రకరకాల పేర్లతో విడగొట్టి పోరాటాలను విచ్ఛినం చేస్తుందని, జెఏసి అందరు ఉద్యోగులకు ప్రాతినిధ్యం ఉంటూ రాష్ట్రంలో పెద్ద ఫోరం అని, ఈ ధర్నా తొలిమెట్టు అని ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల డిఏలు, పిఆర్‌సిల అరియర్స్, సిపిఎస్ లాంటి సమస్యలు పరిష్కరించి అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని కోరారు. ఎమ్మెల్యే అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యను, వైద్యాన్ని ప్రైవేటీకరించరాదని, సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

300మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొనగా 150కిపైగా యుటియఫ్ నుండి పాల్గొనడం జరిగింది.

ఈ ధర్నాకు జెఏసి జిల్లా అధ్యక్షులు శేఖర్‌బాబు అధ్యక్షత వహించారు. యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.తులసీరాంబాబు, ఎన్. నవకోటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, ఇతర సంఘాల నాయకులు పాల్గొని సందేశాన్నిచ్చారు.

**చిత్తూరు**

**కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి**



**పలమనేరు :** సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పలమనేరు తాలూకా జెఏసి అధ్యక్షులు కె.ఆనందబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 6న రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు పలమనేరు తహసీల్దారు కార్యాలయం ముందు జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలని, రెండు విడతల కరువు భత్యాన్ని విడుదల చేయాలన్నారు. ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, పలమనేరు పురపాలక పరిధిలో ఇంటి అద్దె అలవెన్సును 14.5%కి పెంచాలన్నారు. పబ్లిక్ సెక్టార్, గురుకులాల సిబ్బంది పదవీ విరమణ వయస్సును 60 సం॥లకు పెంచాలన్నారు. పి.తులసినాథంనాయుడు

మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు హెల్త్‌కార్డుల ద్వారా పూర్తి ఉచిత వైద్యాన్ని అందించాలన్నారు. తమ జీతాల నుంచి ప్రీమియం మినహాయిస్తున్న వైద్యసేవలు అందకపోవడం శోచనీయమన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి దొడ్డిదారి బదిలీలను నిలుపుదలచేసి వెంటనే బదిలీల షెడ్యూలు ప్రకటించాలన్నారు. సికె బాలాజీ మాట్లాడుతూ 10వ పిఆర్‌సి సిఫారసుల మేరకు అదనపు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. చివరగా తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జ్ఞానాళ్వార్, నారాయణ, హరి, రమాదేవి, సుదర్శన చారి, సుధాకరరెడ్డి, గురుమూర్తి, ప్రకాష్, హరిబాబు, బాలాజీ, ఎస్ఎస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రెడ్డెమ్మ, ప్రసన్నకుమార్, భాస్కర్, శశికుమార్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

**సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి**




జెఎసి జిల్లా అధ్యక్షులు వెంకట నర్సయ్య అధ్యక్షతన జెఎసి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జూన్ 6న ధర్నా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘ నాయకులు 300మంది వరకు హాజరైనారు.

ఈ ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ ప్రభుత్వము అంటూ ఉద్యోగ వ్యవస్థను నిర్వీర్యం చేసే పని ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సిపిఎస్) రద్దు చేయాలని అనేక ఉద్యమాలు సంఘటితంగా చేస్తున్నా ప్రభుత్వం రద్దు చేయడము లేదని, సిపిఎస్ రద్దు కొరకై పోరాట మార్గం ద్వారా ఎన్నుకొని ప్రభుత్వ మెడలు వంచైనా రద్దు చేయించాలన్నారు. ఓపిఎస్ వారు కూడా సిపిఎస్ విధానంలోకి వెళ్ళే ప్రమాదం పిఎఫ్ఆర్‌డిఏ చట్టము ద్వారా వచ్చిందని అన్నారు. 'సమాన పనికి సమాన వేతనం' ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వారితో సమాన వేతనము ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్నారని అన్నారు. న్యాయమైన అన్ని డిమాండ్లను తీర్చాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు, జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య, జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, ఖాన్, రామకృష్ణ, అనిల్, శేషప్ప, గోపాల్, బాలమురళీ, ఓబులేసు, వెంకట్రాముడు, దస్తగిరి, కొండప్ప, రామకృష్ణ (ఏటిపి), మురళీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షులు సుధాకర్, రామప్పచౌదరి ఆధ్వర్యంలో ఉరవ కొండలో, గోవిందరాజులు, వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో రాయదుర్గంలో, రవీంద్ర, సుధాకర్‌ల ఆధ్వర్యంలో పెనుగొండలో, మారుతీ ఆధ్వర్యంలో మడకశిరలో, చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో పుట్టపర్తిలో జెఎసి ఆధ్వర్యంలో ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

**ఉరవకొండ :**

రాష్ట్ర జెఎసి పిలుపుమేరకు ఉరవకొండ నందు జెఎసి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఇందులో యుటియఫ్ ఉరవ కొండ జోన్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో జెఎసి నాయకులు భాస్కర్‌బాబు, శ్రీరాములు మరియు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్పచౌదరి, ఉరవకొండ అధ్యక్షులు సంజీవ, ప్రధానకార్యదర్శి గోపాల్, వజ్రకరూరు ప్రధాన కార్యదర్శి శేఖర్, అధ్యక్షులు మహేష్‌బాబు, విడపనకల్ ప్రధానకార్యదర్శి జయ రాములు, అధ్యక్షులు రఘు, కోశాధికారులు వేణుగోపాల్, లక్ష్మినారాయణ, శ్రీధర్, ఉరవకొండ జోన్ యుటియఫ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఓలకు, సిఆర్‌టిలకు మరల రీయంగేజ్‌మెంట్ ఉత్తర్వులు**

10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తీర్ణత శాతం తగ్గిందనే కారణంతో రాష్ట్ర వ్యాప్తంగా కేజిబివి 19మంది ఎస్ఓలను, 47మంది సిఆర్‌టిలను ఉద్యోగాల నుండి తొలగించారు. మే 15వ తేదీన కెజిబివి టీచర్స్ ఫెడరేషన్ (యుటియఫ్ అనుబంధం) ఆధ్వర్యంలో ఎస్ఎస్ఏ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసనలు తెలిపి, ఎస్‌పిడిను కలిసి సామూహిక వినతులను అందజేశారు. తరువాత అనేకమార్లు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటియఫ్ నాయకత్వం ప్రాతినిధ్యాలు చేసిన ఫలితంగా జూన్ 23న రీయంగేజ్‌మెంట్ ఉత్తర్వులను ఎస్‌పిడి విడుదల చేశారు. ఫెడరేషన్ నాయకులు కె.విజయగౌరి, శాంతిప్రియ దర్శినిలు ఎస్‌పిడిని కలిసిన వారిలో ఉన్నారు.

కెజిబివి ఎస్ఓలు, సిఆర్‌టిలు ఎదుర్కొంటున్న 18 సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పాఠశాలల సమయం ఉ॥ 9 గంటల నుండి సా॥ 4.30 ని॥ల వరకు చేయాలనేది పరిశీలిస్తున్నామని చెప్పారు. 45 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవును మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. డైట్ బిల్లుల బకాయిలు, ప్రస్తుత డైట్ బిల్లులు, జీతాల బకాయిలు నెలాఖరుకు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంగ్లీషు మీడియం నుండి ఈ యేడాది 10వ తరగతికి మినహాయింపు ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. జీతాల పెంపుకు సంబంధించిన ఫైలు పదిరోజుల్లో స్పష్టమవుతుందని తప్పకుండా జీతాలు పెంపును అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మరో 10 సమస్యల గురించి చర్చించడం జరిగింది.

## గుర్రం ధర్మోజీరావు సంతాప సభ

రాజోలు : ప్రముఖ కవి, విశ్రాంత అధ్యాపకులు గుర్రం ధర్మోజీరావు అకాల మరణానికి చింతిస్తూ రాజోలు యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల వనరుల కేంద్రంనందు జూన్ 22న సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ధర్మోజీరావు అనేకమంది పేద విద్యార్థులను చదివించడానికి కృషి చేసేవారని, జనవిజ్ఞాన వేదిక ద్వారా ప్రజలందరినీ చైతన్యపరచడానికి అనేక కార్యక్రమాలు నిరంతరం చేపట్టేవారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు చింతా దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు గటిగంటి శ్రీనివాస్, మండల ప్రధానకార్యదర్శి కడలి రామ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు కె.శకుంతల, అడబాల కాశీ విశ్వేశ్వరరావు, మట్టపర్తి నరసింహారావు, బిళ్ళ రాచయ్య, జిఎస్‌విఎస్ మూర్తి, మోటూరి సుబ్బారావు, అమలదాసు సత్తిబాబు, ఎన్.ఉమామహేశ్వర రావు, జివి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వులకు కొన్ని సూచనల ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.190/**Esst.III/ **2017; తేది.06.06.2017**

2. ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వుకు మరికొన్ని సూచనల ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.190/**Esst.III/ **2017; తేది.07.06.2017**

3. 2017-18 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఫిజికల్ లిటరసి అమలుకు మార్గదర్శకాల ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.35 పాఠశాల విద్యాశాఖ, తేది.09.06.2017**

4. ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వులకు మరికొన్ని సూచనల ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.190/**Esst.III/ **2017; తేది.10.06.2017**

5. ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల రెమ్యునరేషన్ పెంపుదల ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.95 ఆర్థికశాఖ; తేది.12.06.2017**

6. ఉపాధ్యాయ బదిలీలు-బదిలీల షెడ్యూలు మార్పు ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.190/**Esst.III/ **2017; తేది.14.06.2017**

7. ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వుకు మరికొన్ని సూచనల ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.190/**Esst.III/ **2017; తేది.16.06.2017**

8. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలు, పోస్టులు, సిబ్బంది రేషనలైజేషన్ ఉత్తర్వుకు కొన్ని సూచనల ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.190/**Esst.III/ **2017; తేది.18.06.2017**

9. ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వుకు సవరణ ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.38 పాఠశాల విద్యాశాఖ; తేది.21.06.2017**

10. ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వుకు పాఠశాల విద్యా కమీషనర్ సూచనల ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.190/**Esst.III/ **2017; తేది.21.06.2017**

11. మున్సిపల్ పాఠశాలలకు తెలుగు మీడియం పాఠ్యపుస్తకాలు సరఫరా చేయవలసిందిగా ప్రభుత్వ పాఠ్యపుస్తక ప్రింటింగ్‌ప్రెస్ డైరెక్టర్‌కి లేఖ
**పాఠశాల విద్యాశాఖ కమీషనర్ లేఖ ఆర్‌సి నం.09/ పాఠ్యపుస్తకాలు/2017; తేది.27.06.2017**

12. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకంలోని ఉద్యోగులకు రిటైర్మెంట్ గ్రాట్యుటీ మరియు డెత్ గ్రాట్యుటీ మంజూరు ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.107 ఆర్థికశాఖ, తేది.29.06.2017**

13. సంపాదిత సెలవు నగదు మార్పిడి మరియు లీవ్‌ట్రావెల్ కన్సెషన్ పద్దుపై ట్రెజరీ కంట్రోలు తొలగింపు ఉత్తర్వు
**ఆర్థికశాఖ మెమో నం.19022/5/బడ్జెట్.1/ఎ1/2017; తేది.28.06.2017**

14. ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులు, భర్తీపై నిషేధం ఉపసంహరణ ఉత్తర్వు;
**జిఓ ఎంఎస్ నం.40 పాఠశాల విద్యాశాఖ,తేది.30.6.17**

15. ఎయిడెడ్ పాఠశాలల్లో అనుమతిపొందిన అన్‌ఎయిడెడ్ అభ్యర్థులను ఎయిడెడ్ పోస్టులలోకి అబ్జార్బ్ చేయుటకు సూచనల ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.41 పాఠశాల విద్యాశాఖ; తేది.30.6.2017**

16. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలు, పోస్టులు, సిబ్బంది రేషనలైజేషన్ ఉత్తర్వుకు సవరణ ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.42 పాఠశాల విద్యాశాఖ; తేది.30.6.2017**

17. ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వుకు సవరణ ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.43 పాఠశాల విద్యాశాఖ; తేది.30.6.2017**

18. ఎయిడెడ్ పాఠశాలల్లో ఎయిడెడ్ సిబ్బంది రేషనలైజేషన్ ఉత్తర్వు
**పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి మెమో నం.18836/ పిఎస్/ఎ2/2010-32; తేది.30.06.2017**

19. ఎయిడెడ్ పాఠశాలల్లో ఎయిడెడ్ సిబ్బందికి పదోన్నతుల ఉత్తర్వు
**పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి మెమో నం.18836/ పిఎస్/ఎ2/2010-31; తేది.30.06.2017**

20. పాఠశాలల రేషనలైజేషన్ ఉత్తర్వుకు పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.4102/**Esst.III/ **2015; తేది.03.07.2017**

21. ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వుకు పాఠశాల విద్యా కమీషనర్ ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.190/**Esst.III/ **2017; తేది.03.07.2017**

22. మధ్యాహ్న భోజన పథకానికి 2017-18కి గ్రాంట్ మంజూరు ఉత్తర్వు
**జిఓ ఆర్‌టి నం.114 పాఠశాల విద్యాశాఖ; తేది.14.7.2017**

22. ఆం.ప్ర.పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్-1975కు సవరణ ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.81; తేది.04.06.2017**
**జిఓ ఎంఎస్ నం.82; తేది.04.06.2017**

23. ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వులకు కొన్ని సూచనల ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.190/**Esst.III/ **2017; తేది.06.07.2017**

## పాఠకులకు గమనిక

తెలుగు మాస పత్రికలలో ఇంగ్లీషులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఇంగ్లీషులో వ్యాసాలు వంటివి ప్రచురించరాదని పోస్టల్ శాఖ వారు అభ్యంతరం తెలిపారు. అందువలన ప్రభుత్వ ఉత్తర్వుల నంబరు, వివరాలు మాత్రమే ప్రచురించడం జరుగుతున్నది. ప్రభుత్వ ఉత్త ర్వులు యధావిధిగా ప్రచురించడా నికి పోస్టల్ డిపార్టు మెంట్ వారికి, రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వారికి ప్రతి పాదనలు పంపడం జరిగింది. పోస్టల్ పర్మిషన్ కొరకు కృషి చేయడం జరుగుతున్నది. అసౌకర్యానికి చింతిస్తున్నాం.

**- సంపాదకవర్గం**